తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 75 పేజీలు : 10+4 వెల : 8.00





శనివారం కోల్‌కతా కాళీమందిర్ వద్ద భక్తుల కోలాహలం దృశ్యం

# ఆసుపత్రిలో అరాచకం!

>> మీడియా సమావేశం ఏర్పాటుచేసి వీడియో వైరల్ కావడాన్ని ఖండించారు. ఉద్దేశ్యపూర్వకంగా ఈ వీడియోను వైరల్ చేశా రని అన్నారు. ఈ ఘటనపై పరస్పర విరుద్ధమైన కథనాలు ప్రచారంలో ఉన్నాయి. పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిగితేనే గాని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేదు. సోషల్ మీడియాలో మాత్రం ఆసుపత్రిలో సిబ్బంది పనితీరు, రోగుల ఇబ్బందులపై పోస్టింగ్‌ల జోరు కొనసాగు తోంది. మార్చి 31వ తేదీన ఒకవ్యక్తి విపరీతమైన కడుపు నొప్పితో ఆసుపత్రికి వచ్చాడు.ఆ సమయంలో రోగి మద్యం కూడా సేవించి ఉన్నాడని ఆసుపత్రి సిబ్బంది చెబుతున్నారు. కడపు నొప్పి విపరీతంగా ఉండటంతో నడవలేని స్థితిలో అక్కడికి వచ్చాడు. వెంటనే ఆసుపత్రి సిబ్బంది అతనిని వీల్‌చైర్‌లో ఆసుపత్రిలోకి తీసుకువచ్చారు. అతనికి ప్రాథమిక చికిత్స చేసి మరుసటి రోజు రావాలని వైద్యులు సూచించారు. అయితే అతను అక్కడే ఉంటానని చెప్పడంతో రోగుల బంధువులు ఉండే విశ్రాంతి గదిలో కుర్చీలో కూర్చొబెట్టి వెళ్లిపోయారు. మరుసటి రోజు ఏప్రిల్ 1వ తేదీన ఓపీలో సంప్రదించగా రెండవ అంతస్తుకు వెళ్లాలని సూచించారు. ఆ సమయంలో వీల్‌చైర్, స్ట్రెచర్ అందుబాటులో లేకపోవడంతో అతని తల్లిదండ్రులు నేలపై పడుకోబెట్టి ఈడ్చుకుంటూ వెళ్లారు. ఈ దృశ్యాన్ని ఎవరో వీడియో తీసారు. చికిత్స అనంతరం సదరు రోగిని వీల్‌చైర్‌లో బయటకు తీసుకువస్తున్న దృశ్యాలు సిసి టీవీల్లో నమోదు అయ్యాయి. ఈ ఘటన జరిగిన 15 రోజుల తరువాత వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనితో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది. విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ రాజీవ్‌గాంధీ ఆసుపత్రి అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌ను ఆదేశించారు.

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖా మంత్రి హరీష్‌రావు ఈ ఘటనపై ఆరా తీసారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ శనివారం ఆసుపత్రిలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి వివరణ ఇచ్చారు. ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండగా ఈడ్చుకు వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆ వీడియో తీసిన వ్యక్తి రోగాఇకి సహకరిచకపోగా సంఘటన జరిగిన 15 రోజులకు సోషల్ మీడియాలో వైరల్ చేశాడని ఆమె అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో 57 స్ట్రెచ్చర్లు, 51 వీల్ చైర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మరో 41 వీల్‌చైర్లు కూడా ఉన్నాయని ఆమె వివరించారు. ఆసుపత్రిలో సుమారు 200 సిసి కెమెరాలు ఉన్నాయని, ఎటువంటి నిర్లక్ష్యం జరిగినా ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. కాగా ఈ ఘటనపై వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ట్విట్టర్ వేదిక విమర్శలు కురిపించారు. దొరగారు ... ఇదేనా ఆరోగ్య తెలంగాణ అని ప్రశ్నించారు. రోగులను నేలపై లాక్కొని వెళ్లడం కార్పొరేట్ వైద్యమా అని ఎద్దేవా చేశారు. ఏటా 11 వేల కోట్ల బడ్జెట్ అంటూనే రోగికి వీల్‌చైర్ కూడా అందించలేని దరిద్రపు పాలన ఇదని విమర్శించారు. ఇది మీరు చెబుతున్న ఆరోగ్య తెలంగాణ కాదు ప్రజలు చూస్తున్న అనారోగ్య తెలంగాణ అని వ్యాఖ్యానించారు.

# దద్దరిల్లిన 'పోరు'గల్లు

>> చీఫ్ బండి సంజయ్, ఎమ్మెల్యేలు రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్, బిజెపి అగ్రనేతలు నిరుద్యోగులతో కలిసి ర్యాలీలో కదం తొక్కారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్లు, లేవు. నిధులు, ఉద్యోగాలు లేక ఓవైపు తెలంగాణ ప్రజలు అలమటిస్తూంటే కేసీఆర్ కుటుంబానికి మాత్రం కొలువులు వచ్చాయని బండి సంజయ్ కేసీఆర్ కుటుంబ పాలనపై నిప్పులు చెరిగారు. సుమారు 1200ల మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతో గద్దెనెక్కిన కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కమీషన్ల పేరుతో లక్షల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించడమే కాకుండా తెలంగాణలోని ఆర్థిక వనరులను నిలువు దోపిడి చేస్తున్నారని ప్రశ్నించే గొంతుకలను ప్రతిపక్షాలను అణిచివేయడమే లక్ష్యంగా కేసిఆర్ రజాకార్లను తలపించే విధంగా పరిపాలనను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా నిరుద్యోగులను సీఎం కేసిఆర్ దగా చేశారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజి వ్యహారంపై మొట్టమొదటిగా బిఆర్ఎస్ పార్టీ తండ్రి కొడుకుల లీకేజి వ్యవహారాన్ని బయటకి తీసి నిరుద్యోగుల పక్షాన పోరాటం కొనసాగిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని తమపై తప్పుడు కేసులు పెట్టి జైలులో పెడుతున్నారని పోలీసు యంత్రాంగాన్ని పావుగా వాడుకొని తమను బయపెడితే బయపడేది లేదని ఎన్ని కేసులైనా భరిస్తామని రాభోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాశాయ జెండా ఎగురడం ఖాయమని బండి సంజయ్ అన్నారు. ప్రధాన మంత్రి మోడి పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతుంటే అట్టి పథకాలను తమ ఖాతాలో వెసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని కొత్త రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయకుండా రేపు మాపు అంటూ ఏళ్ల తరబడి కాలయాపన చేసినా తెలంగాణ యువత ఓపిక పట్టారని బండి అన్నారు. డీఎస్సీ కోసం ఏళ్లకు ఏళ్లు ఎదురు చూసిన కేసిఆర్ ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాతనైనా ఉద్యోగాలు భర్తీ చేస్తారని ఆశతో ఎదురు చూసిన నిరుద్యోగ యువతను కేసిఆర్ ప్రభుత్వం నిండా ముంచిందని ఇటీవల జరిగిన పోటీ పరీక్షల్లో లీకేజిల వ్యవహారం 30ల మంది నిరుద్యోగుల పాలిట శాపమైందని ప్రశ్నపత్రాల లీకేజి వలన నిరుద్యోగ యువత ఆశలను నిలువునా కూల్చివేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తీరు నిరుద్యోగులను ఎగతాలి చేసిందని బండి సంజయ్ మండిపడ్డారు. కనీస ప్రమాణాలు విస్మరించి లీకేజి పర్వానికి తెరతీసిన కేసిఆర్ కుటుంబం జరిగిన తప్పులను సరిదిద్దుకోకుండా ఇదంతా సర్వ సాదారణం అంటుంటే నిరద్యోగ యువత ఊరుకోదని ప్రతి నిరుద్యోగ యువకుడు ప్రభుత్వంపై సమర శంకరం మోగించడానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా బండి పిలుపునిచ్చారు. లీకేజికి కారణమైన ఐటి శాఖ మంత్రినివెంటనే బర్తరాఫ్ చేయాలని టీఎస్పీఎస్సీని రద్దు చేయాలన్నారు. నిరుద్యోగులకు భరోసానివ్వకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేసి యూపీఎస్సీతో సహా అనేక పోటీ పరీక్షలను పకడ్బందీ నిర్వహిస్తూ ఉద్యోగాలను భర్తీ చేస్తుందని బండి వివరించారు. ప్రతి నెల సగటును 75వేల ఉద్యోగాలను భర్తీ చేస్తూ మూడు నెలలల్లో 2లక్షల 16వేల మందికి పైగా నియమకాలను కేంద్రం అందజేస్తే అందులో పదిశాతం కూడా ఉద్యోగాలను కేసిఆర్ ప్రభుత్వం భర్తీ చేయడం లేదని బండి ఎద్దేవ చేశారు. ప్రశ్నిస్తే బెదిరింపులు.. కేసులు.. జైల్లు అంటూ ప్రజా ఉద్యమాలను అనిచివేయాలని చూస్తే తెలంగాణ నిరుద్యోగ యువత కేసిఆర్ కుటుంబం భరతం పట్టే రోజులు వచ్చాయని తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు, ఉద్యమకారులని కేసిఆర్ గుర్తుంచుకోవాలని కేసిఆర్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ హెచ్చరించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజిలో ప్రభుత్వ పెద్దల పాత్ర లేకపోతే వారు సుద్దపూసలైతే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను రద్దు చేయకుండా దొంగ చేతికే తాలం చేయి ఇచ్చినట్లుగా లీకేజి కారకులతోనే తిరిగి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్దడపతుందని అధికారం తమ చేతిలో ఉందని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే నిరుద్యోగ యువత భరించబోదని బండి సంజయ్ హెచ్చరించారు.

**భారీ పోలీస్ ప్రహరా మధ్య నిరుద్యోగ మార్చి ర్యాలీ.....**

శనివారం హనుమకొండ నగరంలో బిజెపి ఆధ్వర్యంలో కదం తొక్కుతున్న బిజెపి మార్చ్‌లో వేలాదిగా పాల్గొన్న బిజెపి శ్రేణులు అవాంచనీయన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా నగరసీపీ రంగనాథ్ ఆధ్వర్యంలో హనుమకొండ నగరమంతా ర్యాలీ, జరిగే ప్రాంతమంతా పోలీస్ భారీ ప్రహారాతో నిండిపోయింది. గతంలో ఎన్నడు లేని విధంగా వేలాది మంది పోలీసుల ప్రహారాలో హనుమకొండ భారీ బహిరంగ సభలో పోలీసులు భారీ ఎత్తున మొహరించారు. ఇటీవల పదో తరగతి పేపర్ లీకేజిలో బండి సంజయ్ అరెస్టు విడుదల అనంతరం జరిగిన నిరుద్యోగ మార్చి ర్యాలీ, భారీ బహిరం సభ సీపీ కార్యాలయం ఆనుకొని ఉన్న హనుమకొండ అంబేద్కర్ చౌరస్తాను బిజెపి ఎంచుకోవడం యూనివర్సిటీ చౌరస్తా నుండి సీపీ కార్యాలయం మీదుగా ర్యాలీ చేపట్టడం, వరంగల్ సీపీ బండి సంజయ్ మధ్య మాటల యుద్ధం జరగడంతో వరంగల్ పోలీస్ కమీషన్ కార్యాలయం వైపు ర్యాలీ దూసుకొస్తుందేమోనని..? అవాంచనీయ సంఘటనలు జరుగుతున్నాయని పోలీసులు భారీ ఎత్తున మొహరించడం సభ ప్రాంగణమంతా వేలాదిగా పోలీసులు నిండిపోవడాన్ని నగర ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది.

# ఎంసెట్‌కు అదనంగా 20 కేంద్రాలు

>> మంది అదనంగా దరఖాస్తు చేసుకున్నారు. అపరాధ రుసుం రూ. 5000తో మే 2 వరు దరఖాస్తుకు అవకాశం ఉన్నందున.. ఇంకా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు అంచనావేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అదనంగా మరో 20 కేంద్రాలను హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి శనివారం సాయంత్రం వరకు 3,16,848 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఎంసెట్-2023 కో-కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందులో ఇంజనీరింగ్‌కి 2,02,815 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 1,13,671 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు రెండింటికి కలిపి 362 మంది దరఖాస్తు చేశారు. ఈ నెల 12 నుంచి 14 వరకు దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవడానికి అవకాశం కల్పించారు. అందులో సుమారు 3500 మందికిపైగా విద్యార్థులు తమ దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరిచేసుకున్నట్టు ఎంసెట్ అధికారులు తెలిపారు. ఏప్రిల్ 30 నుంచి విద్యార్థులు తమ హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు రెండు సెషన్‌లలో నిర్వహంచనున్నారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/04/23

**DAY - SINGAM SERIES Dr No:182**
1st Prize Rs.100000/- 284236
2nd Prize Rs.7000/- 43196
3rd Prize Rs.3500/-
09979 22083 28343 47577 49643
52776 70999 85321 96320 99215
4th Prize Rs.200/-
0036 3368 4292 4376 4612 5135 8334
9143 9441 9535
5th Prize Rs.100/-
0627 2608 4076 4299 5037 5695 8139
8706 9151 9518
6th Prize Rs.50/-
0156 1837 3347 4802 6145 8145 9141
0278 1979 3354 5006 6341 8201 9164
0358 2047 3417 5070 6497 8265 9228
0559 2069 3423 5186 6712 8363 9350
0565 2156 3455 5374 6834 8434 9529
0648 2344 3537 5407 7504 8482 9533
0706 2401 3684 5562 7539 8615 9553
0928 2576 3781 5581 7575 8648 9614
1165 2578 3802 5584 7596 8697 9803
1353 2649 3845 5698 7605 8727 9868
1542 2898 3847 5703 7926 8901
1562 3013 4022 5790 7928 8914
1660 3092 4476 6032 8000 9080
1806 3228 4560 6049 8022 9113
1811 3241 4708 6109 8031 9120

**DAY - KUIL SERIES Dr No:182**
1st Prize Rs.100000/- 128648
2nd Prize Rs.7000/- 46057
3rd Prize Rs.3500/-
05405 05847 12004 13842 30503
32227 32414 54142 67308 87338
4th Prize Rs.200/-
0960 1628 1861 2887 2940 3869 7085
8363 8677 9812
5th Prize Rs.100/-
1229 2573 3299 3478 3958 5020 6525
8546 9212 9298
6th Prize Rs.50/-
0224 2111 3317 5475 6567 8049 9232
0310 2174 3350 5484 6596 8105 9236
0752 2274 3601 5486 6614 8239 9328
0772 2334 3762 5602 6701 8334 9337
0983 2473 4088 5784 6823 8385 9395
1081 2581 4129 5901 7166 8399 9508
1194 2596 4179 5948 7227 8443 9526
1292 2635 4587 6141 7249 8516 9635
1380 2706 4620 6174 7365 8767 9893
1406 2782 4632 6219 7416 8790 9955
1496 2800 4709 6298 7440 8854
1504 2841 4744 6329 7502 8967
1571 2909 5041 6403 7581 8981
1783 2982 5181 6457 7607 9014
2100 3129 5189 6516 7617 9120

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:15/04/23

**DAY - ROSA SERIES Dr No:182**
1st Prize Rs.100000/- 314795
2nd Prize Rs.7000/- 20227
3rd Prize Rs.3500/-
14032 16730 27586 28385 57819
58224 60307 65826 83786 93931
4th Prize Rs.200/-
1253 3474 3950 4804 6462 6467 7987
8324 9016 9412
5th Prize Rs.100/-
0478 0951 2406 2876 3250 5458 5985
6342 7034 7387
6th Prize Rs.50/-
0012 1207 2018 3811 5126 7424 8762
0271 1278 2037 3840 5177 7530 8993
0327 1301 2133 3851 5263 7581 8995
0379 1316 2183 3874 5349 7607 9049
0422 1362 2300 3903 5635 7728 9072
0429 1363 2449 4023 5793 7944 9155
0454 1588 2453 4098 5921 7997 9272
0625 1597 2505 4124 6128 8104 9695
0655 1624 2590 4265 6172 8226 9809
0752 1639 2638 4288 6186 8274 9966
0810 1654 2713 4811 6279 8280
0831 1745 2854 4854 6331 8334
0890 1866 3344 4960 6337 8338
0938 1921 3525 5084 6831 8353
1097 1986 3710 5100 6918 8535

**DAY - DEAR SERIES Dr No:182**
1st Prize Rs.100000/- 573587
2nd Prize Rs.7000/- 78361
3rd Prize Rs.3500/-
04215 23877 35193 35479 44005
58381 59353 65490 69976 95111
4th Prize Rs.200/-
0038 0089 0816 1863 5969 6850 8418
8939 9078 9334
5th Prize Rs.100/-
0278 0559 2415 2486 3110 5272 6527
6948 7550 8093
6th Prize Rs.50/-
0033 2124 3913 5126 5966 7455 9159
0035 2125 4033 5241 6272 7888 9347
0252 2387 4223 5291 6285 8022 9437
0462 2431 4266 5312 6414 8181 9463
0499 2446 4454 5361 6490 8189 9569
0728 2641 4532 5414 6565 8343 9596
1025 2648 4560 5429 6899 8359 9653
1079 2669 4591 5486 7057 8395 9674
1184 2825 4606 5528 7075 8762 9808
1222 2968 4648 5538 7149 8844 9943
1600 3029 4659 5552 7163 8884
1662 3364 4866 5617 7193 8979
1677 3641 5038 5683 7278 8982
1897 3788 5061 5685 7371 9077
1940 3814 5117 5783 7447 9094

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/04/23

**DAY - THANGAM SERIES Dr No:182**
1st Prize Rs.100000/- 452639
2nd Prize Rs.7000/- 42503
3rd Prize Rs.3500/-
08394 34930 59450 66614 69906
72262 73097 78604 79202 94819
4th Prize Rs.200/-
0388 1447 3201 4701 6317 6645 6859
7252 7735 9313
5th Prize Rs.100/-
1631 1804 2939 4055 5399 5814 6402
6628 6896 8879
6th Prize Rs.50/-
0032 1140 2574 4438 6558 7634 8453
0064 1232 2805 4461 6562 7643 8531
0110 1285 2847 4480 6564 7676 8692
0329 1437 3136 4672 6617 7717 8761
0449 1784 3643 4700 6664 7789 9271
0494 1794 3651 4808 6832 7847 9395
0554 1855 3668 4813 6854 7852 9423
0570 1936 3705 4847 6934 7853 9620
0638 2014 3719 4975 7308 7880 9649
0652 2015 3818 5089 7407 7948 9995
0733 2125 3908 5119 7546 7952
0747 2185 4107 5149 7553 8183
0832 2214 4138 5312 7555 8187
0879 2368 4396 5603 7570 8368
1085 2490 4404 5896 7614 8382

**DAY - VAIRAM SERIES Dr No:41**
1st Prize Rs.50000/- 827452
2nd Prize Rs.7000/- 46715
3rd Prize Rs.3500/-
01315 12109 13912 30530 39253
46251 59689 80210 90244 95156
4th Prize Rs.200/-
0475 0776 1303 2699 5391 5625 6687
7441 8604 9902
5th Prize Rs.100/-
0401 1515 2307 4153 7321 8260 8523
8634 9089 9622
6th Prize Rs.50/-
0138 1928 3018 4784 6169 7391 8253
0166 2000 3085 4847 6184 7410 8450
0221 2034 3117 4969 6254 7467 8589
0335 2072 3186 5061 6277 7482 8639
0511 2134 3352 5063 6365 7526 8830
0575 2191 3368 5222 6373 7678 9017
0647 2237 3605 5229 6505 7682 9235
0674 2396 3818 5407 6837 7768 9609
0750 2491 4122 5469 6842 7804 9859
0899 2564 4355 5518 6871 7818 9914
1418 2642 4403 5525 6905 7906
1477 2644 4518 5667 6960 7965
1634 2696 4536 6008 7043 8073
1677 2773 4634 6135 7155 8117
1766 3010 4732 6138 7192 8161

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/04/23

**DAY - NALLANERAM SERIES Dr No:182**
1st Prize Rs.50000/- 985175
2nd Prize Rs.7000/- 88304
3rd Prize Rs.3500/-
03157 36916 39360 64964 69087
72191 77324 78849 89883 94659
4th Prize Rs.200/-
0780 0830 1839 2179 3208 3714 4501
7079 7085 9922
5th Prize Rs.100/-
1022 1203 1822 3389 3816 3941 4235
4653 8242 8806
6th Prize Rs.50/-
0026 1255 2848 4296 5819 7883 9201
0108 1353 3134 4339 5853 8016 9233
0274 1385 3172 4489 5869 8051 9256
0275 1631 3262 4601 6620 8153 9392
0308 1709 3267 4691 7041 8160 9444
0369 1730 3299 4711 7083 8364 9482
0439 1752 3374 4830 7119 8435 9623
0717 2065 3394 4891 7155 8711 9631
0720 2076 3674 5027 7361 8794 9701
0824 2099 3696 5051 7406 8846 9815
0919 2538 3819 5117 7532 8866
0959 2611 3942 5192 7657 8994
0987 2612 4046 5200 7765 9112
1071 2661 4081 5236 7815 9178
1121 2843 4176 5465 7860 9184

**DAY - MANI SERIES Dr No:41**
1st Prize Rs.50000/- 551760
2nd Prize Rs.7000/- 81885
3rd Prize Rs.3500/-
00537 04022 16605 31008 39346
39459 55939 69023 85406 97483
4th Prize Rs.200/-
0206 2331 3656 4381 4724 6317 6416
6708 7050 8674
5th Prize Rs.100/-
0525 1489 4632 4877 5612 5778 8004
8722 9084 9365
6th Prize Rs.50/-
0376 1555 2919 3909 5169 7585 9136
0500 1560 3185 4203 5362 7640 9168
0514 1608 3213 4332 5450 7691 9292
0587 1920 3248 4343 5657 7727 9298
0672 2361 3397 4449 5686 7765 9379
0817 2362 3471 4506 5713 7775 9394
0850 2435 3513 4575 5826 7800 9457
0887 2500 3520 4642 5899 7874 9709
1002 2645 3526 4666 5991 8329 9981
1011 2754 3570 4829 6105 8822 9984
1064 2774 3576 4845 6581 8844
1074 2794 3595 4952 6632 8857
1126 2800 3642 4958 6900 8871
1349 2812 3764 5097 7006 8885
1453 2857 3797 5129 7154 9114

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/04/23

**DAY - KUMARAN SERIES Dr No:182**
1st Prize Rs.50000/- 858544
2nd Prize Rs.7000/- 77965
3rd Prize Rs.3500/-
09376 29119 34360 61641 76447
87429 87793 89410 92121 98339
4th Prize Rs.200/-
0257 4083 4454 5525 6496 6527 7971
8040 9341 9525
5th Prize Rs.100/-
0518 2702 3502 3562 3817 4189 6735
7575 7997 8787
6th Prize Rs.50/-
0027 2152 3077 5216 6082 7377 9031
0118 2271 3139 5228 6123 7531 9092
0211 2495 3207 5424 6137 7973 9108
0230 2501 3305 5465 6429 8026 9134
0260 2528 3439 5470 6467 8080 9136
0349 2554 3653 5552 6534 8166 9385
0672 2610 3803 5571 6721 8171 9396
0865 2619 4064 5611 6738 8211 9507
0937 2669 4115 5639 6787 8308 9929
1203 2706 4574 5715 6857 8399 9954
1240 2906 4644 5781 7024 8468
1795 2952 4704 5907 7028 8566
1910 2997 4733 5934 7097 8577
2073 3005 4852 5980 7152 8630
2122 3058 5141 6046 7187 8676

**DAY - VISHNU SERIES Dr No:182**
1st Prize Rs.50000/- 734204
2nd Prize Rs.7000/- 46668
3rd Prize Rs.3500/-
06998 08168 09985 28402 29278
37186 39279 49941 56078 65008
4th Prize Rs.200/-
1314 1735 2094 2239 3987 6661 6688
7440 8176 8618
5th Prize Rs.100/-
0352 1969 2127 4177 4396 4699 7421
7874 8232 9026
6th Prize Rs.50/-
0029 1586 3114 4250 5588 6921 8735
0038 1685 3118 4335 5686 7005 8862
0146 1881 3122 4439 5721 7042 8872
0276 2132 3155 4549 5778 7355 8906
0319 2143 3258 4740 5790 7373 8908
0431 2191 3317 4758 6184 7523 9081
0566 2300 3363 4796 6270 7891 9354
0819 2401 3497 4799 6400 7897 9730
0870 2516 3596 4916 6422 7973 9890
0913 2552 3662 5054 6495 7975 9983
1283 2606 3712 5108 6581 8018
1467 2754 3725 5118 6585 8085
1484 2773 3772 5124 6655 8334
1486 2944 3927 5283 6818 8355
1517 2997 4037 5291 6891 8651

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/04/23

**SWARNALAXMI SERIES Dr No:182**
1st Prize Rs.50000/- 735809
2nd Prize Rs.7000/- 81719
3rd Prize Rs.3500/-
13665 24619 35348 46707 57513
68206 79519 79919 81428 92135
4th Prize Rs.200/-
2362 2429 3018 3800 4383 5848 5913
5987 6803 7050
5th Prize Rs.100/-
0485 1101 1650 2454 2716 3039 3717
4086 8564 9219
6th Prize Rs.50/-
0002 1114 2223 4023 6031 7696 8882
0005 1239 2236 4031 6140 7748 8920
0212 1468 2329 4188 6172 8058 8943
0428 1486 2334 4223 6689 8068 8984
0433 1488 2440 4224 6784 8074 9114
0651 1539 2534 4357 6796 8211 9277
0661 1636 2755 4663 6832 8281 9305
0668 1711 2978 4721 6961 8373 9729
0688 1764 3456 4986 7065 8379 9940
0689 1770 3489 5045 7257 8470 9944
0776 1829 3597 5395 7327 8496
0795 1899 3720 5738 7348 8508
0866 2109 3757 5866 7427 8574
0872 2147 3758 5916 7562 8694
0891 2210 3780 6018 7591 8751

**DAY - LION SERIES Dr No:41**
1st Prize Rs.50000/- 434826
2nd Prize Rs.7000/- 67607
3rd Prize Rs.3500/-
12670 23275 23601 34569 45121
56522 56877 78322 89631 91332
4th Prize Rs.200/-
1256 1966 2972 3240 3548 4872 6856
7735 8226 9838
5th Prize Rs.100/-
0415 1101 1489 2907 3798 5709 5986
6167 6861 9255
6th Prize Rs.50/-
0229 1632 2865 4342 6357 7723 8864
0327 1730 2947 4398 6560 7728 8869
0403 1751 3017 4746 6770 7803 8995
0446 1777 3128 4787 6880 8052 9077
0465 1795 3132 5236 6889 8135 9387
0662 1846 3136 5265 6977 8194 9571
0856 1938 3201 5284 6993 8218 9638
0921 2354 3284 5399 7017 8295 9816
0967 2361 3421 5447 7032 8390 9849
1012 2445 3441 5570 7365 8397 9951
1064 2512 3461 5573 7394 8466
1089 2564 3937 5611 7415 8474
1440 2596 3965 5644 7460 8624
1511 2659 4301 5933 7467 8703
1619 2792 4321 5975 7623 8760



శనివారం వాషింగ్టన్‌లో జరిగిన సెమినార్‌లో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ఇసి నజర్

>> జరిగాయి.ఏడాది చివరలో మిజోరం,చత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్, రాజస్తాన్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిజోరం అసెంబ్లీ పదవీకాలం డిసెంబర్ 17న, చత్తీస్‌గఢ్-2024 జనవరి 3, మధ్యప్రదేశ్-2024 జనవరి 6, రాజస్తాన్ -2024 జనవరి 14, తెలంగాణ అసెంబ్లీకి 2024 జనవరి 16న పదవీకాలం ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు 2018 డిసెంబర్ 7న జరిగాయి. తన పదవీ కాలం పూర్తయ్యే 9 నెలల ముందు(2018, సెప్టెంబర్ 6న) సిఎం కెసిఆర్ రాజీనామా చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. దీంతో సాదారణ ఎన్నికలకంటే ముందే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ మేరకు షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

**ఎన్నికలకు రంగంలోకి దిగిన బిఆర్ఎస్**

ఈ ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో రాష్ట్రంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాయి. ఇప్పటి నుంచి ప్రచారం ప్రారంభించాయి. ఇదే చివరి ఎన్నిక అన్నట్లు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తమనే విజయం వరిస్తుందనే ఆశతో రాజకీయ పార్టీలు రాష్ట్రంలో పావులు కదుపుతున్నాయి. ఇప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తన అధికారాన్ని నిలుపుకొని... ఈసారి హ్యాట్రిక్ కొట్టాలనే ఉద్దేశంతో ఉంది. ముఖ్యమంత్రి మొదలు పార్టీలోని మంత్రులు అందరూ నిత్యం ప్రజల్లోనే ఉంటూ... బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు.సమావేశాలు,అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈసారి కూడా తమదే విజయం అన్నట్టు ప్రచారం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం డిసెంబర్‌లోనే జరుగుతాయని,సెప్టెంబర్,అక్టోబర్‌లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంటుందని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడంతో ఆ పార్టీ అందుకు తగినట్లుగా సమాయత్తమవుతోంది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సరే... మనం సిద్దంగా ఉండాలి. సమయం లేదు. జనంలోనే ఉండండి'అంటూ ఇటీవే బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ నేతలను కెసిఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా క్షేత్ర స్థాయిలో సిద్దంగా ఉండాలన్న దిశగా ఆ పార్టీ ఎన్నికల కార్యాచరణ మొదలు పెట్టింది. ఇందులో ప్రజలకు చేరువయ్యేలా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయంచింది. దీంతో పాటు నియోజకవర్గాల వారీగా పార్టీ శ్రేణులకు ఏకం చేయడం ద్వారా పార్టీ ప్రయోజనాలపై దృష్టి పెట్టేలా కార్యాచరణ చేపట్టనుంది. ఈ మేరకు విస్తృతంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కసరత్తు మొదలు పెట్టారు.

**బిజెపి,కాంగ్రెస్ పార్టీల సన్నద్ధం**

రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీ...ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని తీవ్రంగా శ్రమిస్తోంది. అందులో భాగంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి,భట్టి విక్రమార్క పాదయాత్రలతో మంచి జోరు మీద ఉంటూ. అధికార పక్షంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే... కేంద్రంలో అధికారంలో ఉన్న... ఈసారి దక్షిణాదిలోని రెండో రాష్ట్రంలో ఎలాగైనా విజయం సాధించాలని ఆ దిశగా తన వ్యూహాలను మార్చుకుంటుంది. బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేక గళం వినిపించే వారిని తమ పార్టీలో చేర్చుకుని... తమ బలాన్ని ప్రదర్శించాలని చూస్తోంది. సాధారణ ఎన్నికల ఏడాది కావడంతో కమలం పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగాబిజెపిముందుకు సాగుతోంది. ఇప్పటికే కాషాయ పార్టీ కసరత్తు కూడా ప్రారంభించింది. తెలంగాణలో అధికారం దక్కించుకోవాలనే పట్టుదలతో బిజెపి ప్రత్యేక వ్యూహాలు రచిస్తోంది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రూపొందించిన త్రిముఖ వ్యూహం విజయవంతం కావడంతో ఇక్కడ కూడా అమలు చేయాలని కాషాయ నేతలు భావిస్తున్నారు. అలాగే మిగిలిన పార్టీలు కూడా తమ తమ ఆలోచనలతో ముందుకు సాగుతున్నాయి. ఈసారి ఎవరు అధికారంలోకి వస్తారో ఈ ఏడాది చివరి వరకు ఎదురు చూడక తప్పదు.

**ఎన్నికలు సమీపిస్తున్నాయ్... అప్రమత్తంగా ఉండండీ: డిజిపి**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని డిజిపి అంజనీకుమార్ సూచించారు. రాజకీయ పక్షాలు,సంస్థలు పాదయాత్రలు,బహిరంగ సభలు నిర్వహించినప్పుడు బందోబస్తు ఓ పరీక్షలాంటిందని,ఈ సందర్భంగా ఎదురయ్యే సవాళ్లను సరికొత్త వ్యూహంతో పరిష్కరించాలన్నారు. ఇందులో స్పెషల్ బ్రాంచ్‌ల పనితీరు అత్యంత కీలకమని చెప్పారు.

## వారం - వర్జ్యం

**16-4-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని
ఏకాదశి సా.05-01; శతభిషం తె.03-11
వర్జ్యం ఉ.11-30 ల 12-59
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సమస్యలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృషభం:** వృధా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**మిథునం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

సింహం: విద్యార్థులకు విజయం. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యం.

**ధనుస్సు:** విద్యార్థులకు విజయం. క్రయ-విక్రయాలు యథాతథం.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృథా ఖర్చులుంటాయి.

**కుంభం:** పని వత్తిడి ఉంటుంది. శుభ వార్తలు వింటారు.

**మీనం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# నన్ను పిలవలేదు

>> భావితరాలకు తెలియజేయడానికి మరన్ని రచనలు రావల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరాజన్ పేర్కొన్నారు.ఐసీఎంఆర్...ఎన్ఐఎన్, విజ్ఞాన భారతి తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని ఎన్ఐఎన్‌లో స్వాతంత్ర్య సమరంలో విజ్ఞాన శాస్త్రం పుస్తకాన్ని గవర్నర్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలన కారణంగా దాగి ఉన్న చరిత్రను పుస్తక రూపంలో బయటకు తీసుకురావడం చాలా సంతోషం అన్నారు. ఇలాంటి రచనలు మరిన్ని తీసుకురావాలని విజ్ఞాన భారతి చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు. విజ్ఞాన భారతి తెలంగాణ ప్రెసిడెంట్ భాను ప్రకాష్ రెడ్డి స్వాగతోపన్యాసం చేయగా విజ్ఞాన భారతి నేషనల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ఎ. ఎస్. శాస్త్రీ పుస్తకంలో రాసిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత, డా. సుబ్బారావు, డా. ప్రదీప్ అగర్వాల్‌తో పాటు పలువురు విధ్యార్థులు సైంటిస్టులు పాల్గొన్నారు.

## సిఆర్‌పిఎఫ్ పరీక్షలు

>> విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ అంశంపై ఇటీవల తమిళనాడు సిఎం స్టాలిన్ కూడా అమిత్ షాకు లేఖ రాశారు. 100 మార్కుల్లో 25 మార్కులు హిందీకి కేటాయించడం ద్వారా హిందీ తెలిసిన వారికి మాత్రమే ఈ పరీక్షలు అనుకూలంగా ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. ఇది పౌరుల సమాన హక్కులను తిరస్కరించేలా ఉందన్నారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని,హిందీ భాష తెలియన యువత కూడా సిఆర్‌పిఎఫ్‌లో పనిచేసేందుకు ప్రాంతీయ భాషల్లో పరీక్షను నిర్వహించేలా అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న కేంద్రం... సిఆర్‌పిఎఫ్ నియామక పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించడానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో అమిత్‌షాకి కెటిఆర్ ట్వీట్టర్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

## వివేకా హత్య కేసులో దూకుడు పెంచిన సిబిఐ..

**కడప క్రైం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త బ్యూరో :** మాజీ మంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య కేసు క్లైమాక్స్‌కు చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో సిబిఐ మరింత దూకుడు పెంచింది. ఇందులో భాగంగానే కడప ఎం.పి. వై.ఎస్. అవినాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు ఉదయ్ భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. ఏప్రిల్ నెలాఖరు లోపు వివేకా హత్యకేసును పూర్తి చేస్తామని గత నెలలో సిబిఐ అధికారులు సుప్రీం కోర్టుకు తెలియజేశారు. దీంతో ఈ నెలాఖరు లోపు దర్యాప్తు పూర్తి చేయాల్సి ఉంది. ఈ క్రమంలోనే సిబిఐ కేసులో స్పీడ్ పెంచినట్లు తెలుస్తోంది. ఉదయ్ కుమార్ రెడ్డిని 10 రోజుల పోలీసు కస్టడికి ఇవ్వాలంటూ హైకోర్టులో సిబిఐ అధికారులు పిటిషన్ వేశారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

16-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 75 పేజీలు : 10+4 వెల : 8.00


**మహారాష్ట్రలో ఘోర ప్రమాదం.. 13 మంది మృతి** 5లో

**యుపిలో గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ హత్య**



## ఆసుపత్రిలో అరాచకం!

### రోగికి స్ట్రెచర్ ఇవ్వరా?

**కుమారుని నేలపై ఈడ్చుకుంటూ తీసుకువెళ్లిన తల్లిదండ్రులు**

**నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో విచారకర దృశ్యం**

**ఆరోపణలు అవాస్తవం: ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్**

విచారణకు మంత్రి హరీష్‌రావు ఆదేశం

ఇదేనా ఆరోగ్య తెలంగాణ: షర్మిల

అరాచక పాలనకు నిదర్శనం: రేవంత్

**నిజామాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక రోగిని అతని తల్లిదండ్రులు నేలపై పడుకోబెట్టి కాళ్లు రెండూ పట్టుకుని ఈడ్చుకుని వైద్యుడి వద్దకు తీసుకువెళుతున్న దృశ్యం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. సుమారు 15 రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రిలో ఉన్న సిసి పుటేజీలలో కూడా ఈ దృశ్యం రికార్డు అయ్యింది. జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వెంటనే స్పందించి ఆసుపత్రి వర్గాలతో ఆరా తీసారు. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ ≫2



### నిరుద్యోగుల భారీ ర్యాలీతో

## దద్దరిల్లిన 'పోరు'గల్లు

**కెసిఆర్ కుటుంబ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి: బండి సంజయ్**

హనుమకొండ నుంచి ఆరంభమైన మహార్యాలీ

**కమిషనరేట్ ముట్టడికి యత్నం**

**రెండు లక్షల ఖాళీల భర్తీ ఎప్పుడు?**

**డిఎస్సీల కోసం ఇంకా ఎదురు చూపు**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** నీళ్లు, నిధులు, నియమకాల హామీలతో నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తానని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చి నిరుద్యోగ యువతను మోసం చేసిన కేసిఆర్ కుటుంబ నియంతృత్వ పాలనకు చరమ గీతం పాడాలని బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. శనివారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ భారీ ర్యాలీ హనుమకొండ కేయు జంక్షన్ నుండి ప్రారంభమైన భారీ ర్యాలీలో వేలాదిగా తరళివచ్చిన నిరుద్యోగ యువత కదంతొక్కారు. భారీర్యాలీలో బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్‌తో పాటు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు పార్లమెంటరీ బోర్డు సభ్యులు డా.కే.లక్ష్మణ్, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులతో పాటు వేలాదిగా యువతతో హనుమకొండ నగరమంతా కాశాయమైంది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరిసిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హనుమకొండ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర ≫2



## నన్ను పిలవలేదు

**అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పిలిస్తే వెళ్దామనుకున్నా..**

**గవర్నర్ తమిళిసై**

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 15 ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం హుస్సేన్ సాగర్ వద్ద ఏర్పాటు చేసిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తనకు ఆహ్వానమే అందలేదని గవర్నర్ తమిళి సౌందరాజన్ ఆరోపించారు. శనివారం తార్నాకలోని ఎన్ఐఎన్‌లో ఐసీఎంఆర్ విజ్ఞాన భారతి ఆద్వర్యంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం తనకు అందితే వెళ్దామనుకున్నానని అయితే తనకు ఎవరు ఆహ్వానించలేదన్నారు. అంబేద్కర్ మహిళా హక్కుల గురించి ఎక్కువ మాట్లాడేవారని మహిళా గవర్నర్ అయినా నాకు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం ఆశ్చర్యం కలిగిందన్నారు. రాజ్‌భవన్‌లోనే అంబేద్కర్‌కు నివాళులర్పించానని గవర్నర్ చెప్పారు. గ్రహాల మధ్య సూర్యుడు ఉన్నట్లు.. కొంత మంది రాజకీయ నాయకులు వారి కొడుకులను మధ్యలో ఉంచాలని అనుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరుగునపడి పోయిన చరిత్రను ≫2

## మే 16న అగ్రికల్చర్ ఆఫీసర్ పరీక్ష

జూన్ 28న ఎఎంవిఐ పరీక్ష నిర్వహణ 9లో

5 పరీక్షల తేదీలను రీషెడ్యూల్ చేసిన టిఎస్‌పిఎస్‌సి



### తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై

## ఇసి నజర్

**హైదరాబాద్‌కు కేంద్ర ఇసి బృందం రాక.. వికాస్‌రాజ్‌తో భేటీ**

**ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికలపై ఫోకస్ పెట్టిన ప్రధాన పార్టీలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్15:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించింది. శనివారం హైదరాబాద్ వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం బృందం... ఎన్నికల సన్నద్ధతను సమీక్షించింది. కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస్ నేతృత్వంలోని సీనియర్ అధికారుల బృందం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్, అధికారులతో సమావేశమైంది. ఓటర్ల జాబితా, మార్పులు, చేర్పులు, ఈవీఎంల సన్నద్ధత,ఇతర అంశాలపై సమీక్షించారు. ఎలాంటి లోపాలు లేని ఓటర్ల జాబితా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఈసీ బృందం ఆదేశించింది. రిటర్నింగ్ అధికారుల సమగ్ర జాబితాను సిద్ధం చేయాలని సీఈవో వికాస్‌రాజ్‌కు స్పష్టం చేసింది. జూన్ 1వ తేదీ నుంచి ఈవీఎంల మొదటి దశ చెకింగ్ చేపట్టాలని.. జిల్లా ఎన్నికల అధికారులకు త్వరలోనే రెండు రోజుల సెమినార్ నిర్వహిస్తామని పేర్కొంది. ఈసీఐఎల్ సరఫరా చేసిన ఈవీఎంలను పరీక్షించి జిల్లాలకు పంపామని సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అన్నిస్థాయి అధికారులకు.. ఇంకా విధులు నిర్వహించే అందరికీ శిక్షణ కోసం ప్రణాళిక రూపొందించాలని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. ఓటర్ల భాగస్వామ్యం,పోలింగ్‌శాతం పెరిగేలా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఈసీఐ బృందం రాష్ట్ర అధికారులకు స్పష్టం చేసింది. ఈ ఏడాది అన్ని పార్టీలకు రాజకీయంగా కీలకం. ఫిబ్రవరి నుంచి డిసెంబర్ వరకు 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగడం,జరగనుండటం దీనికి కారణం. ఫిబ్రవరి-మార్చిలో త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ ఎన్నికలు ≫2

### ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటులో

## ప్రభుత్వం వివక్ష

**పరిశ్రమను సిరిసిల్లలో ఏర్పాటు చేయాలి**

**రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఉద్యమిస్తుంటే.. కాంగ్రెస్ రాజకీయం చేస్తోందనడం హాస్యాస్పదం**

**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటులో ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరాభవన్‌లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమ తన ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని 20 రోజులుగా రాజకీయాలకు అతీతంగా వెల్గటూర్ మండలంలోని పాశిగాం,వెంకటాపూర్ స్తంభంపల్లి,వెల్గటూర్ గ్రామాల ప్రజలు ఉద్యమిస్తున్న,వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా పరిశ్రమ ఏర్పాటుకు పనులు ప్రారంభించేందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ భూమి పూజ చేయడం సరికాదన్నారు.తొమ్మిది కోట్ల లీటర్ల విత్తనాలు ఉత్పత్తికి ఒక టిఎంసి నీరు అవసరం అవుతుందని,సాగునీరుతో పాటు హైదరాబాద్ ప్రాంతానికి తాగునీరు అందించే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి తీసుకున్న నీరు వినియోగించిన అనంతరం మళ్లీ అదే జలాశయంలోకి మల్లిస్తారన్నారు.వాస్తవ పరిస్థితిని పరిగణలోకి తీసుకోకుండా కాంగ్రెస్ రాజకీయంగా అడ్డుకోవాలని చూస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నదని అన్నారు. కాలుష్య ప్రభావిత పరిశ్రమ ఏర్పాటు చేసేటప్పుడు ప్రభావిత గ్రామాల ప్రజల అభిప్రాయాలను సేకరించడం తప్పనిసరినే నిబంధన కూడా మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిరిసిల్లలో విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తూ కాలుష్యాన్ని విత్తనాలు పరిశ్రమలు మాత్రం మరోచోటికి ఎందుకు తరలించారు.రైతుల పక్షాననిలబడి మాట్లాడాల్సిన రవీంద్రరావు పదవినీ కాపాడుకునేందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రైతుల నోట్లో మట్టి కొట్టిన కొండూరి రవీంధర్‌రావుకు మాట్లాడే హక్కు లేదు.తొమ్మిదేళ్లుగా రైతులకు పంట రుణాలపై నాలుగు శాతంవడ్డీ రాయితీ దీర్ఘకాలిక మధ్య కాలిక రుణాలపై 6శాతం రాయితీ ఇప్పించక పోయిన రవీంధర్‌రావు,టేస్కాబ్ చైర్మన్‌గా కొనసాగే నైతిక హక్కు లేదు. ఉమ్మడి రాష్ట్రంలో దక్కన్ షుగర్ ఫ్యాక్టరీలో 51 శాతం వాటా విక్రయించగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటు అనంతరం పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు చేపడుతామని చెప్పడంతో పాటు,మేనిఫెస్టోలో సైతం పెట్టారని అన్నారు.వైద్య నాథన్ కమిటీ సిఫార్సుల మేరకు కాంగ్రెస్ సహకార సంస్థలకు 4000 కోట్లు గ్రాంట్ ఇచ్చామని గుర్తు చేశారు.ఎఫ్‌సిఐ ప్రతి క్వింటాళ్లకు హమాలీ చార్జీలు రూ.5.50 ఇస్తోందని,రైతులకు ఈ హమాలీ చార్జీలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వమే జేబులో వేసుకుంటుంది.ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే వలసలు తప్పవని,నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హితవు పలికారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



శనివారం జగిత్యాలలో మీడియాతో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



## తెలుగు సహా 13 భాషల్లో సిఆర్‌పిఎఫ్ పరీక్షలు

**అమిత్ షాకు థాంక్స్ చెప్పిన మంత్రి కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్15:** సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్(సిఆర్‌పిఎఫ్)లో నియామక పరీక్షలను తెలుగుతో సహా 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాకు తెలంగాణ మంత్రి కెటిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో తెలుగు రాష్ట్రాల నుంచి పరీక్ష రాసే వేల మంది అభ్యర్థులకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. సిఆర్పీఎఫ్‌లో భారీగా ఉద్యోగాల భర్తీకి విడుదల చేసిన నోటిఫికేషన్‌ను సవరించాలని అమిత్‌షాకు మంత్రి కెటిఆర్ ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. మొత్తం 9212 ఉద్యోగాల నియామకం కోసం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో కేవలం హిందీ,ఇంగ్లీష్‌లోనే పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొనగా...తెలుగు,తమిళం,కన్నడ,మలయాళం,ఇతర అధికారిక భాషలను సైతం దాంట్లో చేర్చాలని కోరారు. ఈ పోటీ పరీక్షలను కేవలం హిందీ,ఆంగ్ల భాషల్లోనే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారని, దీంతో ఆంగ్ల మాధ్యమంలో చదవనివారు, హిందీయేతర రాష్ట్రాలకు చెందిన ≫2

### ఎంసెట్‌కు అదనంగా

## 20 కేంద్రాలు

**దరఖాస్తుల సంఖ్య పెరగడంతో ఉన్నత విద్యా మండలి నిర్ణయం**

**3.16 లక్షలు దాటిన ఎంసెట్ దరఖాస్తులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023కి దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నాయి. ఇప్పటికే గత ఏడాది కంటే 50 వేలు ఎక్కువగా దరఖాస్తులు రావడంతో.. అదనంగా మరో 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కేంద్రాల ఎంపికను ఇప్పటికే ప్రారంభించింది. సరైన విద్యుత్ సౌకర్యం ఉండి.. కంప్యూటర్ల ఏర్పాటు ఉన్న కేంద్రాలను ఎంపిక చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన కేంద్రాలను సోమవారం ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే గత ఏడాది కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్టు ఎంసెట్ అధికారులుతెలిపారు. శనివారంసాయంత్రం వరకు 3,16,848 మంది దరఖాస్తు చేసుకున్నారు. అపరాధ రుసుం రూ. 250తో దరఖాస్తు చేసుకోవడానికి శనివారంతో గడువు ముగిసింది. రూ. 500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 25 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. గతఏడాది అపరాధ రుసుంతో కలిపి దరఖాస్తు గడువు ముగిసే నాటికి 2,66,714 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇప్పటికే 3,16,848 మంది దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఇంజనీరింగ్‌కు తెలంగాణలో 89 కేంద్రాలను.. ఏపీలో 19 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష కోసం తెలంగాణలో 66 కేంద్రాలను..ఏపీలో 14 కేంద్రాలను ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటికే గత ఏడాది దరఖాస్తు చేసుకున్న దానికంటే 50,134 ≫2

## పద్మావతి వైద్యకళాశాలలో అభివృద్ధికి రూ.53.62కోట్లు

**టిటిడి బోర్డు నిర్ణయాలు**

**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని దేశరాజధాని ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర కళాశాలలో ఆడిటోరియం అభివృద్ధి పనులకు 4కోట్ల రూపాయలు మంజూరుకు పాలకమండలి ఆమోదం తెలిపింది. తిరుపతిలో స్విమ్స్ ఆస్పత్రి పరిధిలోని పద్మావతి మహిళ వైద్యకళాశాలలో టిబి, చెస్ట్,స్కిన్ ఇతర ఐసోలేషన్ వార్డులు ఏర్పాటుకు, స్టాఫ్‌క్వార్టర్స్,హాస్టళ్ళ నిర్మాణానికి 53.62కోట్లు రూపాయలు మంజూరు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో నడుస్తున్న అన్ని విద్యాసంస్థల్లో శాశ్వతంగా బోధన సిబ్బంది నియామకాలను ఏపిపిఎస్‌సి ద్వారా చేపట్టేందుకు ఆమోదించారు. ఇప్పటికే కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న బోధన సిబ్బందిని కొనసాగిస్తూనే రెగ్యులర్ పోస్టులను భర్తీచేయడానికి ఆమోదం. శనివారం తిరుమల అన్నమయ్యభవనంలో బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి పాలకమండలి సభ్యులు భూమన కరుణాకరరెడ్డి, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పోకల అశోక్‌కుమార్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. దాదాపు ఐదుగంటలకుపైగా జరిగిన పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వైద్యకేంద్రంగా మారిన తిరుపతిలోని స్విమ్స్‌కు అనుబంధంగా ఉన్న పద్మావతి వైద్యకళాశాలను పూర్తిస్థాయిలో వైద్యఅవసరాలకు తగ్గట్లు సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి అలిపిరి వద్ద మార్కెటింగ్ గోదాములనిర్మాణానికి 18కోట్ల రూపాయలు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి 14కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కొత్తఢిల్లీలోని ఎస్వీకళాశాలలో ఆడిటోరియం అభివృద్ధి చేయడానికి అవసరమైన పనులకు 4కోట్లరూపాయలు మంజూరుచేస్తూ ఆమోదించారు. ఎఫ్‌సిఆర్ఎ విదేశీ విరాళాల స్వీకరణ చట్టం ప్రకారం విదేశీభక్తుల నుండి విరాళాలు స్వీకరించడానికి టిటిడికి అనుమతి ఉందని, ఈ అనుమతి 2020 జనవరికి ముగిసిందన్నారు. రెన్యువల్ చేసుకోవడానికి టిటిడిదరఖాస్తుచేసింది. ఎఫ్‌సిఆర్ఎ,రాష్ట్ర దేవాదాయ శాఖ చట్టాల మధ్యఉన్న సాంకేతిక కారణాలవల్ల విరాళాల డిపాజిట్లపై వచ్చే వడ్డీని చూపించడంలో కొన్ని అభ్యంతరాలు తెలిపారు. ఇది సాంకేతిక కారణమని, లైసెన్స్ రెన్యూవల్‌కు చెల్లించిన 3కోట్ల రూపాయలు నిధులను తిరిగి పొందడానికి కేంద్రహోంశాఖ ద్వారా కృషి చేస్తున్నామని ఛైర్మన్ వివరించారు.

మొత్తం మీద విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఏపీ, తెలంగాణా నాయకుల నడుమ మాటల యుద్ధంజోరుగా సాగుతుంది. ఈ పరిణామాలు ఎటుదారి తీస్తాయో తెలుసుకోవాల్సి ఉంది. ఈ పరిణామాల మధ్య విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం మరోసారి కీలక ప్రకటన చేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపలేదని కేంద్రం స్పష్టం చేసింది. విశాఖ ప్రైవేటీకరణను ఆపినట్లు వచ్చిన వార్తలను కేంద్రం కొట్టివేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహారణ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం కంపెనీ సహకారంతో ప్రైవేటీకరణ కొనసాగుతుందని కేంద్రంస్పష్టం చేసింది. ఆర్ఐఎన్ఎల్ ప్రక్రియలో ఎలాంటి ప్రతిష్టంబన లేదని స్పష్టం చేసింది. అయితే ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియ తాత్కాలికంగా ఆగుతుం



దని బిజెపి ఎంపీ జీవిఎల్ నరసింహారావు అంటున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణాంశంలో కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే అవకాశం ఉందని జనసేన పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. స్టీల్‌ప్లాంటుకు సంబంధించి వైజాగ్‌లో బీఆర్ఎస్, బీజెపీల నడుమ జెండాల యుద్ధం జరుగుతుంది. ప్లాంట్ ప్రవేటీకరణ విషయంలో బిఆర్ఎస్ తాము విజయం సాధించామంటూ విశాఖలో జెండాలు ప్లేక్సీలు కట్టింది. దాంతో బీజెపి ఆ జెండాలను పీకి తన జెండాలను కట్టింది. ఈ విషయంలో ఈ పార్టీల నడుమ వివాదం తీవ్రస్థాయిలో ఉంది. అయితే స్టీల్‌ప్లాంట్ కార్మికులు ప్రైవేటీకరణపై ఉద్యమం కొనసాగిస్తూనే ఉన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగనట్లేనా?

**ఘంటా విజయకుమార్**

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణాంశానికి తాత్కాలికంగా తెరపడింది. ఇప్పట్లో ఆ ప్రైవేటీకరణ ఆలోచన లేదని కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే ప్రకటించారు. ఇదే సందర్భంలో రెండు తెలుగు రాష్ట్రాల నడుమ రాజకీయంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇది క్రమంగా ఎటుదారి తీస్తుందోననే సందేహాలకు ఆస్కారం కల్పిస్తూ ముందుకు సాగుతుంది. సుమారు రెండేళ్ల క్రితం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ అంశాన్ని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం తీవ్రంగానే స్పందించిందనే చెప్పాలి. ఈ అంశాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ నేరుగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణాంశంపై ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసింది. కేంద్రానికి కొన్ని ప్రతిపాదనలు చేసింది. ప్లాంట్ నిర్వహణ బాధ్యతను రాష్ట్రానికి అప్పగించాలని సూచింది. దాదాపు రెండేళ్లుగా స్టీల్‌ప్లాంట్ అంశంపై కార్మిక సంఘాలు, వామపక్షాలు ఉద్యమాలు సాగిస్తున్నాయి. అధికార వైకాంగ్రెస్ పార్టీ, విపక్షం టీడీపీ ఈ అంశంపై తమదైన శైలిలో స్పందిస్తున్నాయి. ఇక సీఎం ఢిల్లీ వెళ్ళి ప్రధానిని కలిసిన సందర్భంలోను ఇదే విషయాన్ని ప్రస్తావించింది. స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దని విజ్ఞప్తి చేసిన పరిస్థితి. అయితే ప్రభుత్వం కేంద్రంతో ఘర్షణ వైఖరితో కాకుండా మెతక వైఖరిని అనుసరిస్తున్నందునే కేంద్రం స్టీల్ ప్లాంట్ అంశంలో వెనక్కితగ్గడం లేదని విపక్షాలు తీవ్ర ఆరోపణ చేస్తున్నాయి. ఈ క్రమంలో విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఈవోఐ) ను ఆహ్వానించారు. దాని బిడ్డింగ్‌లో పాల్గొనాలని తెలంగాణా ప్రభుత్వం భావించింది. తద్వారా విశాఖ ప్రైవేటీకరణను నియంత్రిస్తామని తెలంగాణా మంత్రి కెటిఆర్ ప్రకటించారు. ఇంతవరకు బాగున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడున్న నిబంధనలను అనుసరించి బిడ్డింగ్‌లో పాల్గొన కూడదు. అందుకని సింగరేణి సంస్థలో అత్యధిక వాటాలున్న తెలంగాణా ఆ సంస్థద్వారా బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధపడింది. వాస్తవానికి బిడ్డింగ్ ఈనెల 15లోపల పూర్తి చేయాల్సి వుంది. ఈ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగకుండా తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ రాష్ట్ర ఆర్థికమంత్రి హరీష్‌రావు ప్రకటించడం తోపాటు కొన్ని వివాదస్పద వ్యాఖ్యలు చేసారు. పైపైవ్వు స్టీల్ ప్లాంటుకు చెందిన వాళ్లు తెలంగాణాలో ఆధారకార్డులు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ మాత్రమే కేంద్రం చర్యలను ప్రతిఘటించింది. విశాఖస్టీల్‌ను ప్రైవేటీకరించకుండా ఆపగలిగాన్నారు. ఈ ప్రకటనలపై ఆంధ్రామంత్రులు, ఎంపీలు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై సీఎం జగన్ విస్తృత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తమ వ్యవహారంలో తెలంగాణా జోక్యం అవసరంలేదన్నారు. ముందు సింగరేణి ప్రైవేటీకరణను నియంత్రించుకోవాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల



హక్కు అని ఏపీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు. ఈ ప్లాంటును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సీఎం జగన్ కేంద్రానికి లేఖలు రాసారన్నారు. ఏపీ అసెంబ్లీ సైతం ఈ అంశంపై తీర్మానం చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై అమర్నాథ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేతల ఏమీ మాట్లాడుతున్నారో, వారికైనా అవగాహన ఉందా అన్నారు. ఆ పార్టీ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు అనుకూలమో, వ్యతిరేకమో స్పష్టం చేయాలన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకమైతే బిడ్డింగ్‌లో ఎలాపాల్గొంటారన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్‌కు సంబంధించి నిబంధనలను అతిక్రమించి విశాఖ ఉక్కుపరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా జరిగే ఈవోఐల్లో ఏలా పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ చీఫ్ ట్రిక్స్ కట్టిపెట్టాలన్నారు. ఏపీలో రాజకీయాలు చేద్దామనుకుంటే చూసి ఊరుకునే స్థితిలో లేమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం లేదనే విషయంపై బిఆర్ఎస్‌కు అసలు అవగాహన ఉందా అన్నారు. ఇందుకుసంబంధించి ఏడాదిన్నర క్రితమే కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ మెమోరాండం జారీ చేసిందని తెలిపారు. విశాఖ ప్రైవేటీకరణకు తమ పార్టీ, ప్రభుత్వం తాము వ్యతిరేకమన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఇదే తమ ప్రభుత్వ నినాదమన్నారు. సీఎం జగన్, మా ప్రభుత్వానికి విశాఖ ఉక్కుకు సంబంధించి తమ విధానాలు తమకున్నాయన్నారు. విశాఖకు మైన్స్ కేటాయింపు అంశం తదితరాలపై తమకు ఒక విధానం ఉందన్నారు. ప్లాంట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానాలున్నాయన్నారు. ఈ విషయంలో విపక్షాలు చేస్తున్న విమర్శలు, ప్రభుత్వ విధానాలపై ఆరోపణలు అవగాహన రాహిత్యమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం జగన్ నిర్మాణాత్మక ప్రతిపాదనలను చేసారని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటుగా, ప్రధాని మోడీతో కుడా చాలాసార్లు సీఎం జగన్ చేసిన ప్రతిపాదనలనే ఇవాలా కేటీఆర్ కుడా చెప్పారన్నారు. విశాఖ స్టీల్ బిడ్డింగ్‌లో తెలంగాణా పాల్గొంటుందా? అని ఆయన ప్రశ్నించారు. తామూ స్టీల్ ప్లాంట్ వయబులిటీ గురించే ఆలోచిస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ టెండర్‌లో చాలా ప్రతిబంధకాలున్నాయన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ తెలుగు ప్రజల సెంటిమెంట్ అని సజ్జల అన్నారు. సంక్షేమ పథకాలను విపక్షాలు ఓర్చుకోలేకపోతున్నాయన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై విపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రంగానే స్పందించారు. విశాఖ స్టీలు ఆంధ్రుల సెంటిమెంటన్నారు. చవకబారు ఎత్తుగడలతో ఈ వ్యవహారంలోచోటు చేసుకోవద్దని కెటీఆర్, హరీష్‌రావులను హింసించారు. తెలంగాణా అంశాలను పరిష్కరించుకోవాలన్నారు. ఆ రాష్ట్రం నుంచి భారీగా ఇక్కడకు వలస వస్తున్న తెలంగాణీయులకు అండ కల్పించడంటున్నారు. పశుసంవర్ధక శాఖామంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర పద జాలంతోధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో వైజాగ్‌స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి ఫగ్గన్‌సింగ్ కలస్తే కీలక వ్యాఖ్యలు చేసారు. విశాఖ పోర్టు కళావాణిలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాకు హాజరైన ఫగ్గన్ సింగ్ కులస్తే " ఇప్పటికిప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయాలని అనుకోవడం లేదని స్పష్టం చేసారు. దీనిపై ప్రస్తుతానికి ముందుకెళ్ళడం లేదని తెలిపారు. దానికంటే ముందు రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటడ్ (ఆర్ఐఎన్ఎల్)ను బలోపేతం చేసే పనిలో ఉన్నట్లు వివరించారు. స్టీల్‌ప్లాంట్‌లో కొన్ని కొత్త విభాగాలు ప్రారంభి స్తున్నట్లు వెల్లడించారు. ముడిసరుకు పెంపొందించే ప్రక్రియపై దృష్టిపెట్టామన్నారు. పూర్తిస్థాయి సామర్థ్య మేరకు ప్లాంట్ పనిచేసే ప్రక్రియ జరుగుతొందన్నారు. దీనిపై ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం, కార్మిక సంఘాలతో చర్చిస్తామన్నారు. ఆర్ఐఎన్ఎల్ అధికారులతో బేటీ అవుతున్నామన్నారు. తెలంగాణా ప్రభుత్వం బిడ్డింగ్‌లో పాల్గొనడం ఓ ఎత్తుగడ మాత్రమేనన్నారు. ఆయన ప్రకటనతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు సంబంధించిన ఒక ప్రక్రియ తాత్కాలికంగా నిలిచినట్లయింది. ఈ నేపథ్యంలో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నడుమ అగ్గిరాజుకునే విధంగా మాటల యుద్ధం ఆరంభమైంది. భారత రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) ఎత్తుగడ ఫలితంగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందంటూ ఆ పార్టీరాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. షరామాములే తంతులో కెటీఆర్, హరీష్‌రావు స్పందించారు. కేంద్రంతో కొట్లాడే శక్తి తమ ముఖ్యమంత్రి కెసీఆర్‌కుమాత్రమే ఉందనివారు వ్యాఖ్యానించారు. తమ కొట్లాట ఫలితంగా విశాఖ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కుతగ్గిందని వ్యాఖ్యానించారు. దీనిపై ఆంధ్రామంత్రులు తీవ్రస్థాయిలోధ్వజమెత్తారు. ఈ విషయంలో తాము తీవ్రంగానే వ్యవహరించామన్నారు. ప్రైవేటీకరణను నియంత్రించేందుకు అండగా నిలిచామని, స్టీలుప్లాంటుఉద్యోగుల ఆందోళనకు ప్రభుత్వం నేరుగా మద్దతునిచ్చిందని తెలిపారు. తమరాష్ట్రప్రజల ఆత్మబలిదానంతో నిర్మించిన ప్లాంట్‌నుప్రైవేటీకరణకు ఎన్నడూ అంగీకరించమని స్పష్టంచేసారు. మాజీమంత్రి పేర్ని వెంట్రామయ్య ఈ వ్యవహారంపై తెలంగాణా దిగజారి మాట్లాడుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టు విషయంలో తీసుకున్న స్థిరమైన వైఖరి కారణంగా కేంద్రం స్టీల్ ప్రాజెక్టు ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గిందన్నారు. ●

---

రాజస్థాన్

# 'పైలట్' తంత్రం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇద్దరు 'రాజ' యోధులు మళ్లీ కత్తులు దూసుకుంటున్నారు. ఒకరు ప్రస్తుత సిఎం అశోక్ గెహ్లాట్, మరొకరు సిఎం పదవి కోసం కలలుకంటున్న సచిన్ పైలట్. ఒకవంక ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో వారిద్దరు ఇలా కలహించుకోవడం కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పిని తెస్తోంది. పైలట్, గెహ్లాట్‌ల మధ్యవైరం కొత్తది కాకపోయినా, ఇప్పుడు కొత్త కోణంలో కనిపిస్తోంది. గెహ్లాట్ ధోరణిని పైలట్ ప్రశ్నించడం కాంగ్రెస్ వర్గాలలో కలవరం కనిపిస్తోంది. ముఖ్య మంత్రి పదవిలో ఉన్న గెహ్లాట్ గతంలోను ఇటువంటి అసమ్మతులను ఎదుర్కొన్నా, పైలట్ రూపంలో ఎదురవుతున్న అసమ్మతి ఆయనకు కొరకరాని కొయ్యగా మారింది. అవినీతి నాయకులపై తగిన చర్యలు తీసు కొనడంలో గెహ్లాట్ అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారనీ, ముఖ్యంగా మాజీ సిఎం వసుంధారా రాజె అవినీతి విషయంలో గెహ్లాట్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ పైలట్ ఆరోపణ. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెహ్లాట్ కొన్ని ఆరోపణలు చేశారు. అప్పటి అధికార బిజెపి నేతలు దాదాపు 45వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడినట్లుగా ఆరోపిస్తూ, తాము అధికారంలోకి వస్తే ఆస్కామ్‌లపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. నాలుగున్నరేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి గెహ్లాట్ సిఎం అయ్యారు కానీ, ఇచ్చిన హామీలు చేసిన ప్రకటనలు అమలు కాలేదనీ, బిజెపి నేతల విషయంలో గెహ్లాట్ మెత్తగా వ్యవహరిస్తున్నారనీ విమర్శిస్తున్న పైలట్ ఈ మధ్య దూకుడు పెంచి ప్రతి రోజు గెహ్లాట్ లక్ష్యంగా ఏదోఒక ఆరోపణ చేస్తున్నారు. గెహ్లాట్ బిజెపి నేతలతో కుమ్మక్కవుతున్నారనేది పైలట్ ప్రధాన ఆరోపణ. కానీ రాహుల్, సోనియా గాంధీల అభిమానం సంపాదించుకొన్న గెహ్లాట్ బిజెపి నేతలతో కుమ్మక్కవుతారా? అనేది పెద్ద సందేహం. గతవారం ప్రధాని మోడీ రాజస్థాన్‌లో మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌నుప్రారంభిస్తూ 'గెహ్లాట్ నాకు మంచి ఫ్రెండ్' అనడంతో ఇప్పుడు అది కూడా అందరిలో సందేహాలను రేకెత్తిస్తోంది. పైలట్ ఆరోపణలు పెంచిన సమయానికి ప్రధాని అలా అనడం కాకతాళీయమే అయినా, గెహ్లాట్ విషయంలో అందరిలోను సందేహాలు పెరుగుతున్నాయనే అనిపిస్తుంది. గెహ్లాట్‌కు వ్యతిరేకంగా పైలట్ ఆందోళనలుఎంతవరకు వెళ్లాయంటే గతసోమవారం (10, ఏప్రిల్) ఆయన జైపూర్‌లో నిరసనదీక్ష కూడా చేశారు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు, గ్రూపుతగాదాలు, మామూలే అయినా, ఇలాంటి ఆందోళనలు కొంత విచిత్రమే అని చెప్పాలి. అధిష్టానం వద్దని వారించినా పైలట్ ఈ దీక్షను చేపట్టడం గమనించవలసిన అంశం. జైపూర్‌లోని షహీద్ స్మారక్ వద్ద పైలట్ చేపట్టిన ఈ దీక్షను పార్టీలోని ఇతరులెవరూ మద్దతు ప్రకటించకపోవడం కూడా గమనించవలసిన అంశం.



సచిన్ పైలట్

ఆయనకు మద్దతు నిచ్చే ఎమ్మెల్యేలు కూడా దీక్షా స్థలి వద్దకురాలేదు. అయితే వారిని రావొద్దని పైలట్ చెప్పారంటూ కొందరు ప్రకటనలు చేశారు కానీ అవి అంతనమ్మశక్యంగా లేవు. రాజస్థాన్ నాయకత్వ సమస్యను పరిష్కరించాలంటూ తనదీక్ష ద్వారా పైలట్ కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చేప్రయత్నం చేశారని పార్టీవర్గాలు భావిస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం నుంచి ఒక్క ప్రకటనకూడా పైలట్ దీక్షపై రాలేదంటే, ఆయనను పార్టీ అంతగా పట్టించుకోవడం లేదనే అనిపిస్తుంది. అటు బిజెపి కూడా పైలట్ కంటె గెహ్లాట్‌కే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నట్లుగా కనిపిస్తోంది. గత సంవత్సరం కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో పైలట్-గెహ్లాట్ వివాదం మరోసారి రచ్చకెక్కింది. గెహ్లాట్‌ను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుని చేస్తారనీ, ఆ వెంటనే పైలట్‌ను రాజస్థాన్‌లో పార్టీపగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జరిగింది. కానీ తాను సిఎం పదవి నుంచి వైదొలగితే, దానిని ఆక్రమించే పైలట్ తనకు మరింత సమస్యగా మారుతాడని భావించిన గెహ్లాట్ అధిష్టానాన్ని ఒప్పించి రాజస్థాన్‌లోనే ఉండిపోయారు. తర్వాత మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ అధ్యక్షుని చేశారు. ఆ సందర్భంలోనూ పైలట్‌కు 'పదోన్నతి' లభించకపోవడంతో, ఆయనలో అసంతృప్తి మరింతగా పెరిగిపోయి గెహ్లాట్ పట్ల వ్యతిరేకతను అనేక రెట్లు పెంచింది. గెహ్లాట్, పైలట్ విషయంలో ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రశ్న తలెత్తినప్పుడు కాంగ్రెస్ మొగ్గు గెహ్లాట్‌వైపే ఉంటుందనడంలో సందేహంలేదు. గెహ్లాట్ తమ ఎరకుచిక్కనప్పుడు, ఆయనను బలహీనపరచడమే లక్ష్యంగా బిజెపి వ్యూహం పన్నిందనీ, పైలట్‌ను అందుకు పావుగా ఉపయోగించుకొంటున్నదనీ వినిపిస్తోంది. గెహ్లాట్ బిజెపివైపు రాకపోయిన పక్షంలో, ఆయన విజయావకాశాలను దెబ్బతీయడానికి పైలట్‌ను ఆపార్టీ ఉపయోగించుకొంటున్నదనే వాదన కూడా బలంగానే వినిపిస్తోంది. గత ఎన్నికలలో కోల్పోయిన అధికార పీఠాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలన్నదే బిజెపి లక్ష్యం. అయితే అది గెహ్లాట్ బలహీనపడితేనే సాధ్యమవుతుంది. చాలా సీనియర్ నేతగా గెహ్లాట్‌కురాజస్థాన్‌లో విశేషమైన ఆదరణే ఉంది. అందుకే ఆయను తమ వైపు తిప్పుకొనడమో, కాని పక్షంలోబలహీనపరచడమో లక్ష్యంగా బిజెపి వ్యూహం నడుపుతోంది. దీక్ష చేపట్టిన పైలట్ కాంగ్రెస్ అధిష్టానం చర్యతీసుకుంటే, ఆయన్ని ఆహ్వానించడానికి ఆప్, ఆర్ఎల్‌పి ఎదురుచూస్తున్నాయి. పైలట్ బిజెపిలోకి వెళ్తే ఆయన చాలా వెనుకబడవలసి వస్తుంది గనుక ఆయన ఆప్రయత్నం చేయకపోవచ్చు. కానీ గెహ్లాట్‌ను బలహీనపరచడంలో బిజెపికి ఆయన అవసరం ఎక్కువఉంటుంది. ఈ ఎత్తుగడలు రాబోయేరోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతాయో చూడాలి. బిజెపికికూడా అగ్రనేతలు పలువురు ఉన్నారు. కాంగ్రెస్, బిజెపిమధ్య జరిగేపోరును ఉపయోగించుకొని ప్రయోజనం పొందాలనుకునే ఆప్‌వంటి పార్టీలు ఎంతవరకు విజయవంతమవుతాయో చూడాలి. ●

---

బొలీవియా

# లిథియం ట్రయాంగిల్ కోసం అగ్రరాజ్యాల పోటీ!

**గన్ని మోహన్**

ప్రపంచంలోని అత్యంత ఆధునిక టెక్నాలజీ పోకడలు అమలవుతున్న దేశాల్లో అమెరికా, చైనా దేశాలే ముందుంటాయి. ఆ తర్వాతనే దేశాలైనా వాటితో పోటీపడుతుంటాయి. ఇపుడు విద్యుత్‌కార్లలో వినియోగించే లిథియమ్ ఖనిజ నిల్వలకోసం ఈ దేశాలు పోటీ పడుతున్నాయంటే రానున్న కాలంలో చైనా మరింత దూకుడుగా లిథియమ్ వనరులున్న దేశాలపై ఫోకస్ పెడుతుందన్నది నిష్కర్షగా చెప్పుకోవచ్చు. బొలీవియా, అర్జెంటీనా, చిలీ ఈ మూడుదేశాల్లోనే ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 60శాతం ఉన్నట్లు భూగర్భఖనిజవనరుల సర్వేలు వెల్లడించడంతో ఇపుడు పెద్దదేశాలన్నీ ముఖ్యంగా బొలీవియాపై ఫోకస్‌పెట్టాయి. విద్యుత్ వాహనాల బ్యాటరీల తయారీకోసం వినియోగించే ఈ ఖనిజం భవిష్యత్ ఇంధన అవసరాలను సులువుగా తీరుస్తుందని నిపుణులు విశ్లేషించడమే ఈ పెద్దదేశాల ఆరాటానికి కారణం. అన్నింటికంటే చైనా ఈ లిథియం నిక్షేపాలపైనే కన్నేసింది. ప్రపంచంలో దొరికే 60 శాతం నిక్షేపాలు లాటిన్ అమెరికా దేశాల్లోనే ఉన్నాయి. వీటిలో బొలీవియాలో మరింత అదనంగా ఉన్నాయి. అర్జెంటీనా, చిలీ, అమెరికా, ఆస్ట్రేలియా, మెక్సికో ఆ తర్వాతస్థానాల్లో ఉన్నాయి. భారత్‌లోని జమ్ము కాశ్మీర్‌లో కూడా 5.9 మిలియన్ టన్నుల లిథియం నిల్వలున్నట్లు సర్వేల్లో వెల్లడిఅయింది. దీన్నిబట్టిచూస్తే ఇపుడు పెద్ద దేశాలన్నీ కూడా బొలీవియాపైనే దృష్టి పెట్టాయి. లిథియం తవ్వకాలు భారీ ఉత్పత్తిలో బొలీవియా మొదటిస్థానంలో ఉంది. వాస్తవానికి బొలీవియాలో 21మిలియన్ టన్నులంటే 2.1 కోట్లటన్నులున్నాయి. అర్జెంటీనాలో 1.93 కోట్ల టన్నులు, చిలీలో 96లక్షల టన్నులు లభిస్తున్నట్లుఅంతర్జాతీయ సర్వేలు గుర్తించాయి. ఆతర్వాత స్థానాల్లోనే ఆస్ట్రేలియా, చైనా, కాంగో, కెనడా, జర్మనీ, మెక్సికో, బ్రెజిల్ దేశాలున్నాయి. రానున్న కాలంలో సుస్థిర ఇంధన లక్ష్యాల సాధన కోసం ప్రత్యామ్నాయ ఇంధన వనరులకు ప్రాధాన్యత ఏర్పడింది. వీటిలో భాగంగానే ఇపుడు ఈ మూడు లాటిన్ అమెరికా చిన్నదేశాలపై అమెరికా, చైనా దేశాలు కన్నేశాయి. ఈ వరుసలో ప్రస్తుతం అమెరికాకంటే చైనా ముందంజలో ఉంది. రానురాను టెక్నాలజీ సాయం, పెట్టుబడులు ఒప్పందాలతో చైనా మరింత దూకుడుగా వ్యవహరిస్తుండటంతో ఇపుడు అమెరికాకు మరింత ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా ఈ మూడు దేశాలను లిథియం ట్రయాంగిల్‌గా చెపుతుంటారు. వీటిపైనే ఇపుడు అమెరికాకంటే చైనా మరింత దూకుడుగావ్యవహరిస్తోంది. వాస్తవానికి లిథియం ఇంధన వనరులకోసం చైనావిదేశాలపై ఎక్కువ ఆధారపడుతోంది. ఆర్థికభద్రత, జాతీయభద్రతపైనా ప్రభావంచూపించే అవకాశం ఉన్న చిన్నదేశాలు తమ ఆర్థికసుస్థిరతకు చైనాను అంగీకరించక తప్పడం లేదు. ఇపుడు అదేకోవలో ఈ మూడుదేశాల్లో వెలువడే లిథియం ఇంధనం వెలికితీతకు ఆదేశాల కంపెనీలతో చైనా ఒప్పందాలు చేసుకోవడంతోపాటు జాయింట్ సెక్టార్ కంపెనీలు కూడా



లిథియం

ఏర్పాటుచేస్తోంది. అందుకోసమే ఈ ఏడాది ప్రారంభంలోనే బొలీవియా ప్రభుత్వంతో లిథియం మైనింగ్ కోసం రెండు చైనా కంపెనీలు 100కోట్ల డాలర్ల విలువైన ఒప్పందాలుచేసుకుంది. మరోవైపు ఇదే ఖనిజం కోసం అర్జెంటీనా, చైనాలమధ్య దౌత్య, స్నేహ, వాణిజ్యబంధం కూడా రానురాను బలపడుతోంది. మరోపక్క భౌగోళికంగా అమెరికా, కెనడాకు దగ్గరగా ఉన్న మెక్సికోలో బ్యాటరీ కార్ల తయారీ కంపెనీలు అటు అమెరికా ఇటుచైనాలు రెండూ కూడా భారీ సంఖ్యలో పెట్టుబడులు పెట్టడంలేదా అక్కడే కంపెనీలను స్థాపించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయి. టెస్లా, బిఎండబ్ల్యు వంటి కంపెనీలు కూడా మెక్సికోలో విద్యుత్‌కార్ల తయారీ కంపెనీలు ఏర్పాటుచేసాయి. ఇదేకోవలో ఇపుడు చైనాకూడా ముందంజలో నిలిచింది. ఈమూడు దేశాల లిథియంముడి ఖనిజవనరులపై చైనా రెండు దశాబ్దాల క్రితం నుంచే ఫోకస్‌పెంచింది. ఆదేశాలను ముందునుంచే మచ్చికచేసుకుంటున్నది. రానురాను చైనా పెట్టుబడులవరకూ అయితే హేతుబద్ధమే అయితే రానురాను ఆదేశాలను ఆక్రమించుకుంటే పరిస్థితి ఏమిటన్నదే ఇపుడు అగ్రదేశాల్లో ప్రధాన మీమాంసగా నలుగుతోంది. లాటిన్ అమెరికా దేశాలు, కరేబియన్ దేశాల్లో చైనా ఆర్థికంగా, ద్వైపాక్షికంగా తన పరిధిని విస్తృతం చేస్తోంది. సాంకేతికత, సమాచారం, సాయుధ బలగాలపరంగానే కాకుండా ఇపుడుఆదేశాల్లో లభిస్తున్న లిథియం ఖనిజవనరులపైనే అగ్రరాజ్యాలు ఫోకస్‌పెట్టాయి. బొలీవియా తర్వాత చిలీలోకూడా ఇదే తరహా ఒప్పందాలు జోరందుకుంటున్నాయి. చిలీలో లభించే ఈ ముడిలిథియం సమీపంలోనే ఉన్న మెక్సికోకు వెళుతున్నది. అందువల్లనే అమెరికాకు కూడా సరిహద్దుగా ఉంటున్నమెక్సికోకు విద్యుత్‌కార్ల తయారీ పరిశ్రమలు భారీ ఎత్తున వెళుతున్నాయి. కొన్ని కొత్తవి ఏర్పాటుచేస్తున్నాయి. ప్రపంచం మొత్తం ఇపుడు కర్బన ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతోపనిచేస్తున్నాయి. సుస్థిర లక్ష్యాల సాధన దిశగా ఇపుడు పర్యావరణ పరిరక్షణ కూడా ముఖ్యమైన అంశం. కర్బనఉద్గారాలను తగ్గించేందుకు ప్రధానంగా విద్యుత్, ప్రత్యామ్నాయ విద్యుత్ వనరులను ఎక్కువ వినియోగించాలన్నది ప్రధాన లక్ష్యంగా ప్రపంచదేశాలు ఒప్పందాలకువచ్చాయి. అందువల్లనే ఇపుడు ఈ మూడుదేశాల్లో లభించే అత్యధిక లిథియం ఖనిజవనరులకోసం అగ్రరాజ్యాలన్నీ పోటీ పడుతున్నాయి. పెట్టుబడులు కుమ్మరిస్తున్నాయి. ఈ విధానం ఈ మూడు చిన్నదేశాలకు మంచిదే అయినా రానున్న కాలంలో ఆమూడు దేశాల సార్వభౌమత్వం, జాతీయ భద్రతకు ముప్పువాటిల్లితే పరిస్థితి ఏమిటన్నది ఆదేశాలు గుర్తించడంలేదు. పెట్టుబడులతో ఆర్థిక స్వావలంబనవైపే దృష్టిపెట్టిన ఈ మూడు లాటిన్ దేశాలు తమకు ఎదురయ్యే ముప్పునుకూడా పరిగణనలోనికితీసుకుని ఆదిశగా ఈలిథియం ఖనిజవనరుల ఎగుమతులుచేస్తే అగ్రరాజ్యాల మద్దతు వాటికిమరింత పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

---

# సింగరేణిలో ఎన్నికలంటే ఉలుకెందుకు?



మెరుగు రాజయ్య

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం ప్రజలకు ఉన్నది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న మెజారిటీ అభ్యర్థులపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నది. అయినప్పటికీ గుడ్డిలోమెల్ల అన్న చందంగా అయిష్టంగానే ఓట్లేస్తున్నారు. నచ్చని అభ్యర్థులు పోటీలో ఉన్నప్పుడు 'నోటా (నన్ ఆఫ్ ది ఎబౌ)ఓటు వేయొచ్చు కదా? అన్న ప్రశ్న రావడం సహజం. కాని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోకు, వాగ్దానాలకు చట్టబద్ధత లేనట్లుగానే నోటా ఓటుకు కూడా ఎటువంటి ఎన్నికలవిలువలేదు. సింగరేణిలో ఎన్నికలను పెట్టాలని కార్మికులు ఏనాడూ డిమాండ్ చేయలేదు. హక్కులకు కలబడుతూ బాధ్యతలకు నిలబడుతూ ఐక్యపోరాటాల మార్గాన్నే కొనసాగించారు. నాటి నిజాం హైదరాబాద్ స్టేట్‌లో రజాకార్లు, కాంట్రాక్టర్లు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ఎదుర్కోవడానికి సర్వదేవభట్ల రామనాథం, మగ్దుం మెహియుద్దీన్, డాక్టర్ రాజ్ బహదూర్ గౌర్ మొదలైన నాయకులు కలిసి1935లో సింగరేణి కాలరీస్‌వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేశారు. 1942 మే 1న హేమచంద్రాపురం అడవుల్లో జరిగిన మొదటి మహాసభ అనంతరం దేవూరి శేషగిరిరావు నాయకత్వాన పోరాటాలు ఉధృతం అయ్యాయి. పోరాటాలను నిలువరించే కుట్రలో శేషగిరిరావును అరెస్ట్‌చేసి చంచల్‌గూడ జైలులో బంధించారు. విడుదల అనంతరం రహస్య జీవితం గడుపుతూ పోరాటాలను విస్తృతం చేస్తున్న క్రమంలో1948 ఫిబ్రవరి 15న దేవూరి శేషగిరి రావు, ఒంటెద్దు రంగయ్య, కంగాల పాపయ్యను కాల్చి చంపారు. అట్లా సింగరేణి కార్మికుల హక్కుల సాధనకై జరిగిన పోరాటాల్లో అనేకమంది అమరవీరులైనారు. తెలంగాణలో బొగ్గు ఉత్పత్తిని చేయడానికి 1886లో హైదరాబాద్ స్టేట్ దక్కన్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు అయింది. 1889 నుండి బొగ్గుఉత్పత్తి ప్రారంభమైంది. హైదరాబాద్ కంపెనీల చట్టం కింద 1920 డిసెంబర్ 23న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌గా నమోదైంది. సింగరేణిలో కార్మికులు అనుభవిస్తున్న హక్కులన్నీ పోరాటాలు, సమ్మెలు చేసి సాధించుకున్నారు. బొగ్గు గనుల పనిస్థలాల్లో రక్షణ సౌకర్యాలను, తాగు నీరు, గాలి, సరఫరాను కల్పించాలని ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక చేయూతను, నాణ్యమైన పనిముట్ల ను, నివాసం ఉండటానికి గుడిసె జాగను ఇవ్వాలని, వైద్యసౌకర్యాలను మెరుగుపరచాలని, కాలనీల్లో రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని, డిస్పెన్సరీలను, పాఠశాలలను, వంట చెరుకుకై బొగ్గుడిపోలను స్థాపించాలని మొదలగు అనేక సమస్యల పరిష్కారానికై వామపక్ష, విప్లవజాతీయ వృత్తికార్మిక సంఘాలు దాదాపు 98సంఘాలు వివిధ సమస్యల పరిష్కారానికై పోరాటాలు చేశాయి. అప్పుడు ప్రభుత్వ దురాలోచనతో ఐక్యపోరాటాల స్ఫూర్తిని, ఐక్యతను నీరుగార్చడానికి, పోరాటాలను నిలువరించే కుట్రతో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రక్రియను తెరమీదికి తెచ్చింది. దాదాపుగా మెజారిటీ కార్మిక సంఘాలు సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలు అనగానే సంబరాన్ని ప్రకటించారు. కార్మిక చట్టాలను, ఇతర ప్రభుత్వ పరిశ్రమల్లో కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ సాధక, బాధకాలను పరిగణనలోకి తీసుకోకుండా గుడ్డెద్దు చేనులో పడినట్లుగా పోటీలో పాల్గొన్నారు. 1998 సెప్టెంబర్ 9న 1,08,212 మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేసినప్పుడు జరిగిన సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికల్లో ఎఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా, సాజక్ (వృత్తి సంఘాల కూటమి), హెచ్‌ఎమ్మెస్, ఐఎన్టీయుసి, టిఎన్టీయుసి ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలుపొందినవి. అప్పుడు యాజమాన్యం కోడాఫ్ డిసిప్లేన్ పేరుతో కార్మిక సంఘాలకు బాధ్యతల పరిధులను, పరిమితులను నిర్ణయించింది. సింగరేణి వ్యాప్తంగా మెజారిటీ ఓట్లను సాధించిన సంఘానికి గుర్తింపుహోదాను ఇచ్చింది. 11 డివిజన్లలోని కార్మికుల సమస్యలను చర్చించి మెమోరాండం ఆఫ్ సెటిల్మెంట్ చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. అలాగే పారిశ్రామిక వివాదాలచట్టం 1947సెక్షన్ 12(3) ప్రకారంగా త్రైపార్టీయేట్ ఒప్పందాలను చేసుకునే అవకాశాన్నిఇచ్చింది. డివిజన్ స్థాయిలో మెజా



రిటీ ఓట్లను సాధించిన కార్మిక సంఘానికి ప్రాతినిధ్యం హోదాను ఇచ్చి కేవలం డివిజన్ స్థాయి సమస్యలను చర్చిండానికి మాత్రమే అవకాశం ఇచ్చింది. 2001 ఫిబ్రవరి 19న 1,03,904 మంది కార్మికులు పనిచేసినప్పుడు రెండవసారి జరిగిన ఎన్నికల్లో ఎఐటియూసీ గుర్తింపు కార్మిక సంఘంగా, ఐఎఫ్‌టియు, హెచ్‌ఎమ్మెస్, టిఎన్టీయుసిలు ప్రాతినిధ్య కార్మికసంఘాలుగా గెలిచినవి. 2003 మే 14న 93,470 మంది కార్మికులు పనిచేసినప్పుడు మూడవసారి జరిగిన ఎన్నికల్లో ఐఎన్టీయుసి గుర్తింపు కార్మిక సంఘంగా, ఎఐటీయూసీ, ఐ.ఎఫ్.టి.యు హెచ్‌ఎమ్మెస్, టిబిజికెఎస్‌ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలిచినవి. 2007 ఆగస్టు 9న 75,376 మంది కార్మికులు పనిచేసినప్పుడు నాలుగవసారి జరిగిన ఎన్నికల్లో ఎఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ, హెచ్‌ఎమ్మెస్, టిబిజికెఎస్ ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా గెలిచినవి. 2012జూన్ 28,63,827 మంది కార్మికులు పనిచేసినప్పుడు అయిదవసారి జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ, హెచ్‌ఎమ్మెస్ ప్రాతినిధ్యకార్మిక సంఘాలుగా గెలిచినవి. 2017 అక్టోబర్ 5న 49,877 మంది పనిచేసినప్పుడు టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఎఐటీయూసీ ప్రాతినిధ్య కార్మిక సంఘంగా గెలిచినవి. 2017అక్టోబర్ 5న జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ (తెలంగాణ బొగ్గుగనికార్మిక సంఘం)ను గెలిపించుకోవడానికి సాక్షాత్తు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రచారం చేశారు. టిఆర్ఎస్‌కు అనుబంధ సంఘంగా ప్రకటించుకున్నారు. కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా వ్యవహరించారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు అక్టోబర్ 3న ప్రత్యక్ష ప్రసారం చేసిన మీడియా సమావేశంలో కెసిఆర్ పార్టీ అధ్యక్షుడిగా సింగరేణి కార్మికులకు అనేక హామీలను ఇచ్చారు. ఎన్నికలకు ముందు టిబిజికెఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. 2018 ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్న 'ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభను విజయవంతం చేయడానికి కార్మికులకు ఉచితంగా చెల్లించిన వేతనాలు, డ్యూటీ చేసిన కార్మికులకు చెల్లించిన ప్లేడే వేతనాలు, బస్ చార్జీలు, ఆహార పాకెట్లు, మజ్జిగ పాకెట్లు, బ్యానర్లు, కటౌట్స్, బెలూన్‌లకు మొత్తంగా దాదాపు రూ.14,5381,540 సింగరేణి సంస్థ డబ్బులను ఖర్చు చేశారు. ఈఖర్చు సింగరేణి సంస్థాగత విధానాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యంపెరిగింది అనడానికి చిన్న ఉదాహరణ మాత్రమే. సింగరేణి యాజమాన్యం జారీ చేసిన 'కోడాఫ్ డిసిప్లేన్' మార్గదర్శకాల ప్రకారంగా గుర్తింపు కార్మిక సంఘం టిబిజికెఎస్‌తో ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్పొరేట్ స్థాయిలో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేటివ్ అండ్ వెల్ఫేర్ మిగతా డైరెక్టర్‌ల అధికారుల భాగస్వామ్యంతో కార్మికుల సమస్యలపై సంస్థాగత విధానాలపై చర్చలు జరిపి పరిష్కరింపచేయాలి. కాని గడచిన ఐదేళ్ల కాలంలో కేవలం రెండే రెండు సమావేశాలు మొక్కుబడిగా జరిగినవి. కార్మికుల సమస్యల పరిష్కారానికై అన్ని సంఘాలకు చర్చించే అవకాశం ఇవ్వాలని లేదా గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలను నిర్వహించాలని కేంద్ర కార్మిక శాఖ అధికారులను విజ్ఞప్తులు చేశారు. దానితో సెంట్రల్ ఇండస్ట్రియల్ రిలేషన్ మెషినరీ డిప్యూటీ డైరెక్టర్ స్పందించి క్రమశిక్షణ నియమావళి ప్రకారం రెండు సంవత్సరాల వ్యవధిలో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ప్రాంతీయ లేబర్ కమిషనర్ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి రెండు సంవత్సరాల కాలానికి గుర్తింపు ఇవ్వాలని సింగరేణి సంస్థ సిఅండ్ ఎండికి సూచించారు. దానికి సింగరేణి సిఅండ్ఎండి ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి కొవిడ్ మహమ్మారి కారణంగా సకాలంలో ఎన్నికలు నిర్వహించలేదని బదులుఇచ్చారు. కాని అదే కొవిడ్‌సమయంలో రాష్ట్రశాసన తెలంగాణలో హుజురాబాద్, మునుగోడు శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలను మరచిపోయారు. అంటే సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ రాష్ట్రప్రభుత్వం నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం అవుతోంది. ఇక 2023ఏప్రిల్ 2ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్రకార్మిక శాఖ ప్రకటించే సమయంలో సింగరేణి యాజమాన్యం ఎన్నికలను ఇప్పుడే నిర్వహించలేమని హైకోర్టులో కేసు దాఖలుచేసింది. సింగరేణిలో టిబిజికెఎస్‌ను గెలిపించుకోవడానికి కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేరలేదు. గతంలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2018 డిసెంబర్7న ఎన్నికలు జరిగినవి. దాదాపు 2023డిసెంబర్‌లో జరిగే అవకాశాలున్నవి. కానీ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించినట్లయితే టిబిజికెఎస్‌కు ప్రతికూలపరిస్థితులు ఎదురయ్యేఅవకాశాలున్నాయి. దానితో కోల్‌బెల్ట్ జిల్లాల శాసనసభ నియోజకవర్గాల్లో కూడా ప్రతికూల ఫలితాలొచ్చే అవకాశం ఉన్నదనే దురాలోచనతో నేటి బిఆర్ఎస్ ఇప్పుడు ఎన్నికలను నిర్వహించలేమని హైకోర్టులో కేసుదాఖలు చేయించిందని కార్మికులు చర్చించుకుంటున్నారు. ●

**(రచయిత: కేంద్ర కార్యదర్శి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్)**

# యోగి కులం వారైతే చాలు అందరికీ రక్షణ



## ఎన్‌కౌంటర్లపై సమాజ్‌వాది అధినేత అఖిలేష్‌యాదవ్

**లక్నో, ఏప్రిల్ 15:** రాష్ట్రంలో రాజ్‌పుత్ కులానికి చెందినవారు అనేకమంది క్రిమినల్‌కేసుల్లో ఉన్నారని, ఇప్పటివరకూ ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదని, వారంతా ఇపుడు యధేచ్ఛగా మాఫియాగా వ్యవహరిస్తున్నారని, నేరసిండికేట్లు నడుపుతున్నారని అయినా ఇవన్నీ ముఖ్యమంత్రి దృష్టికి రాలేదా అని మాజీ సిఎం సమాజ్‌వాది అధ్యక్షుడు అఃలేష్‌యాదవ్ ఆరోపించారు. వీరంతా కూడా ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ కులానికి చెందినవారు కావడంవల్లనే వారికి చట్టాలనుంచి రక్షణ లభిస్తోందని ఆయన ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో నేరచరిత్ర ఉన్న రాజకీయనేతగా ఎదిగిన ఆతిక్ అహ్మద్ కుమారుడు అసద్ ఎన్‌కౌంటర్ అనంతరం ఎస్‌పినేత భారీ ఎత్తునయుపి లోని యోగిప్రభుత్వంపై విమర్శలతో నిప్పులు చెరిగారు. యుపిలోముఖ్యమంత్రి కులానికి చెందినవారు ఎలాంటి ఆగడాలుచేసినా వారిపై కేసులుండవని, వారికి చట్టాలనుంచి రోణ లభిస్తోందని,అదే మైనార్టీ వర్గాలయితే వారిని యధేచ్ఛగా ఎన్‌కౌంటర్లుచేస్తారని అఃలేష్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి కొందరు నేరచరిత్ర ఉన్న రాజ్‌పుత్‌నేతల జాబితాలను విడుదలచేసారు. మాజీ బిజెపి ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్‌షెంగార్; ఎమ్మెల్యే రాజాభయ్యాఅలియాస్ రఘురాజ్‌ప్రతాప్‌సింగ్, బ్రిజేష్‌సింగ్, మాజీ లోక్‌సభ ఎంపి ధరంజయ్ సింగ్; ఎమ్మెల్సీ వినీత్‌సింగ్; లోక్‌సభ ఎంపి బ్రిజ్‌భూషన్‌సింగ్‌ల పేర్లను ఈసందర్భంగా ప్రస్తావించారు. వీరంతా యోగికి స్పెషలా అని ఆయన ప్రశ్నించారు. వాస్తవానికి వారంతా యోగి కులానికి చెందినవారేనని అందువల్లనే వారు ఇప్పటికీ చట్టాలనుంచి రక్షణ పొందగలుగుతున్నారన్నారు. వీరు నేరాలు, హత్యలు, అత్యాచారం, దోపిడీ, కిడ్నాపులు వంటి వాటికి పాల్పడు తున్నారని అఃలేష్ ఆరోపించారు. ఇలాంటి భూటకపు ఎన్‌కౌంటర్ల సాయంతో వాస్తవ సమస్యలను పక్కదారిపట్టిస్తోందని ఆరోపించారు. ఇటీవలికాలంలోని ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తుజరగాలని, నిందితులను ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించకూడదని డిమాండ్‌చేసారు. అధికారంఉన్నంత మాత్రాన ఏది తప్పు ఏది రైటు అనేది నిర్ధారించే హక్కులేదని, న్యాయస్థానాలున్నాయని ఆయన అన్నారు.

# వాతావరణమార్పులపై కృషి ప్రతి పౌరుడిబాధ్యత

## ప్రపంచ బ్యాంకు సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** వాతావరణ మార్పులపై కృషిచేయాల్సిన బాధ్యత ప్రపంచంలోని ప్రతిపౌరుడిపైనా ఉందని, ఇపుడు పర్యావరణ ఉద్యమం ప్రపంచ వ్యాప్తం కావడం వల్లనే కర్బన ఉద్గారాలను సాధ్యమైనంతగా తగ్గించుకో గలుగు తున్నామని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రపంచబ్యాంకు ఆధ్వర్యంలో వాతా వరణ మార్పులపై నిర్వహించిన సదస్సులో అయన వర్చువల్‌గా ప్రసం గించారు. వాతావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని కేవలంప్రభుత్వంపైనే వదిలివేయ కూడదన్నారు. మన భూగోళంలో వ్యక్తులు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారన్నారు. నిత్యజీవనశైలిలో



చేపట్టే మార్పులే వాతావరణ మార్పులకుసైతం దోహదంచేస్తాయన్నారు. 2015 ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధుల సభలోనే వ్యక్తిత్వంలో మార్పులు అవసరమని, జీవనశైలి మార్పులతోనే వాతావరణ మార్పులు జరుగు తాయని నిర్ణయించిందని, ఆదిశగా పిలుపు నిచ్చిందన్నారు. 2022 అక్టోబరులో సమితి సెక్రటరీజనరల్ లైఫ్ మిషన్‌ను ప్రారంభించారన్నారు. కాప్27కు ముందుగా విడుదలచేసిన ఈ లైఫ్‌మిషన్‌తోనే సుస్థిర వాతావరణ జీవనశైలి మార్పులు, వినియోగ మార్పులవల్లనే సాధ్యం అవుతుందనిమోడీ పేర్కొన్నారు. సదస్సులు సమావేశాలద్వారా వాతావరణ మార్పులపై పోరాడలేమని ప్రతి కుటుంబంలోని భోజన టేబుళ్లనుంచి కూడా సాధ్యం అవుతుందన్నారు. అప్పుడే అదొక భారీ ఉద్యమంగా మారుతుందని ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు వారివారి చర్యలద్వారానే వాతావరణపరిరక్షణ చర్యలుచేపట్టగలుగు తారన్నారు. ప్రపంచ వ్యాప్తంగాచేపట్టిన లైఫ్‌మిషన్‌వల్ల వాతావరణ మార్పులపై జరిగే ఉద్యమాన్ని ప్రజాస్వామ్యబద్ధం చేయగలుగుతామని మోడీ అన్నారు. రోజువారి జీవితాల్లో చేపట్టే చిన్నచిన్న మార్పులే వాతావరణంపై శక్తివంతంగా పనిచేస్తాయని, దీనితో పర్యావరణంపై భారీ సానుకూల మార్పులుచూపిస్తాయని ప్రధాని అన్నారు. గడచిన కొన్నేళ్లుగా అనేక వాతావరణ మార్పులపై అనేక ఉద్యమాలు నడిచాయని, లింగనిష్పత్తి, సామూహిక పరిశుభ్రత కార్యాచరణ, లెడ్ బల్బుల వినియోగం వంటివాటి ద్వారా 39 మిలియన్ టన్నుల బొగ్గుపులుసువాయువు ఉద్గారాలను తగ్గించగలిగాయని మోడీ పేర్కొన్నారు. సూక్ష్మనీటి పారుదలతో సుమారు 7లక్షల హెక్టార్లలో వ్యవసాయ భూమిని సాగుచేయగలిగామన్నారు. లైఫ్ కార్యా చరణ ద్వారా భూగోళంలోనే ఎక్కువప్రాంతాలకు వాతావరణ పరిరక్షణ కార్యాచరణ విస్తృతం అయిందని మోడీ అన్నారు. స్థానిక సంస్థల్లోకూడా పర్యావరణ స్నేహపూర్వక చర్యలు చేపట్టాయని, జలవనరుల సంరక్షణ, ఇందన పొదుపు, వృధా అదుపు ఈవేస్టేజి విధానం అనుసరణ, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రకృతి వ్యవసాయం చిరుధాన్యాల సంరక్షణ వంటివి ఎక్కువ చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యాచరణతోనే సుమారు 22 బిలియన్‌యూనిట్ల ఇంధనం ఆదా అయిందని, తొమ్మిది లక్షలకోట్ల లీటర్లజలనవరులు ఆదాచేయగలిగామన్నారు. 375 మిలియన్ టన్నుల వేస్టేజిని కూడా తగ్గించుకోగలిగామని అన్నారు. ఒక మిలియన్ టన్నుల ఈవేస్టేజిని రీసైకిల్‌చేయగలుగుతున్నామని, 2030 నాటికి ఈచర్యల ద్వారా 170 మిలియన్ డాలర్ల అదనపు వ్యయం ఆదాచేయగలుగుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 15 బిలియన్ టన్నుల ఆహార వృదాను అరికట్టగలుగుతామని, ప్రపంచ వ్యాప్తంగా 2020లో ఆహార వ్యవసాయ ఉత్పత్తులు 900 కోట్ల టన్నులుగా ఉందని ఆయన గుర్తుచేసారు. అలాగే వాతావరణ మార్పులపై అందించే సాయం కూడా ప్రపంచ బ్యాంకు 26 నుంచి 35శాతానికి పెంచుతోందని, సాంప్రదాయ పద్ధతుల్లో ఇంధనవనరుల సంరక్షణద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించుకోగలుగుతామని అన్నారు. ప్రజల వ్యవహారశైలిలో మార్పులవల్లకూడా ఇంధన వనరుల ఆదాతోపాటు వాతావరణ మార్పులతో సంరక్షణకు మార్గం ఏర్పడుతుందనిమోడీ గుర్తుచేసారు.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

## 13మంది మృతి, 27మందికి గాయాలు

**ముంబయి, ఏప్రిల్ 15:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున రాయ్‌గఢ్ జిల్లాలోని ఓల్డ్ ముంబయి.. పుణె హైవే మీదుగా వెళ్తున్న బస్సు లోయలో పడింది. ఈ ఘటనలో 13మంది మృతి చెందగా, 27మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రైవేట్ బస్సులో ఓ సంగీత బృందం పుణె నుంచి ముంబయికి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బాధితులంతా ముంబయిలోని గొరెగావ్‌కు చెందినవారు. మృతులంతా 25 యేళ్లలోపువారే. పుణెకు సమీపంలోని పింప్రి చింద్వాడ్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రిలో చేర్చారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోడి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు.



మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేల చొప్పున ప్రధాని పరిహారం ప్రకటించారు.

# బీహార్‌లో కల్తీ మద్యం సేవించి 20మంది మృతి


**పాట్నా, ఏప్రిల్ 15:** బీహార్‌లో మరోసారి కల్తీ మద్యం కాటేసింది. తూర్పు చంపారన్ జిల్లా కేంద్రం మోతీహారికి సమీపంలోని గ్రామాల ప్రజలు శుక్రవారం రాత్రి కల్తీ మద్యం తాగి తీవ్ర అస్వస్థ తకు గురయ్యారు. వారిలో 20మంది చనిపోగా, ఆరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులంతా లక్ష్మీపూర్, పహార్‌పూర్,సుగావులి, హార్‌సిద్ధి గ్రామాలకు చెందినవారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై బీహార్ సిఎం నితీశ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. జరిగిన విషాదంపై పూర్తి సమాచారమివ్వాలని అధి కారులను కోరానని ఆయన తెలిపారు. కల్తీ మద్యం అమ్మకాలతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వం 2016లో మద్యంపై నిషేధం విధించింది.

దాంతో, కల్తీ మద్యం అమ్మకాలకు అవకాశం ఏర్పడింది. గతేడాది డిసెంబర్‌లో సరన్ జిల్లాలో కల్తీ మద్యం కారణంగా 72మంది చనిపోయారు. ఈ యేడాది జనవరిలో సివాన్‌లో కల్తీ మద్యం సేవించి నలుగురు చనిపోయారు.

# నాకు టికెట్ ఇవ్వకపోతే సీట్లు గల్లంతే

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్

**బెంగళూరు, ఏప్రిల్ 15:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ బిజెపిలో టికెట్ల రగడ నానాటికీ ముదురుతోంది. అటు మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్ అభ్యర్థిత్వంపై పార్టీ ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంతో అసమ్మతిని పెంచుతోంది. ఈ నేపథ్యంలో శెట్టర్ మరోసారి బిజెపి హైకమాండ్‌కు హెచ్చరికలు జారీ చేశారు. తనకు టికెట్ ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో పార్టీ కనీసం 20,25 సీట్లను కోల్పోవాల్సి వస్తుందన్నారు. బిజెపి ఇప్పటివరకు రెండు విడతల్లో అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా ఇంకా 12 స్థానాలకు అభ్యర్థులను కేటాయించలేదు. ఇందులో మాజీ సిఎం శెట్టర్ పోటీ చేయాలని భావిస్తున్న హుబ్బళి,



ధార్వాడ్ నియోజకవర్గం కూడా ఉంది. ఈ నేపథ్యంలో తనకు టికెట్ కేటాయింపు అంశంపై ఇప్పటికే ఢిల్లీ వెళ్లిన శెట్టర్ బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో సమావేశమయ్యారు. అయినప్పటికీ పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన పార్టీ హైకమాండ్‌ను హెచ్చరిస్తూ వ్యాఖ్యలు చేశారు. నాకు టికెట్ కేటాయింపుపై పార్టీ నిర్ణయం కోసం ఎదురు చూస్తా. ఆ తర్వాత భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. సీనియర్లకు టికెట్లు నిరాకరించడంపై బిజెపి పునరాలోచించుకోవాలి. ఇది వచ్చే ఎన్నికల్లో బిజెపిపై ప్రతికూల ప్రభావం పడుతుందని మాజీ సిఎం యడియూరప్ప కూడా హైకమండ్ దృష్టికి తీసుకెళ్లారు. నాకు టికెట్ ఇవ్వకపోతే బిజెపి 20 నుంచి 25 సీట్లు కోల్పోయే అవకాశముంది రాష్ట్రమంతటా కూడా ఆ ప్రభావం ఉంటుంది అని శెట్టర్ వ్యాఖ్యానించారు. యువ నాయకులకు అవకాశం ఇచ్చేందుకు వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి వైదొలగాలని పార్టీ హైకమాండ్ తనకు సూచించినట్లు శెట్టర్ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు తాను అంగీకరించలేదని, టికెట్ దక్కకపోతే రెబల్‌గా పోటీ చేస్తానని ఆయన హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి ఇప్పటికే 212 స్థానాలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. మిగతా 12 స్థానాలకు అభ్యర్థులను కేటాయించాల్సి ఉంది. అయితే ఈ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సీనియర్లను పక్కనబెట్టి కొత్తవారికి అవకాశం ఇవ్వడం పార్టీలో అసమ్మతి రాజేసింది. ఇప్పటికే కీలక నేత లక్ష్మణ్ సవది సహా పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడిని విషయం తెలిసిందే.

# 5 ఎల్పీజి సిలిండర్లు ఫ్రీ

## జెడిఎస్ మేనిఫెస్టో విడుదల

## మహిళా సాధికారతకు పెద్దపీట



**బెంగళూర్, ఏప్రిల్ 15:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జెడిఎస్ మేనిఫెస్టోను మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ శనివారం విడుదల చేశారు. 12 అంశాల్ని తమ ఎన్నికల ప్రణాళికలో జెడిఎస్ ప్రధానంగా పేర్కొన్నది. మహిళా సాధికారత, రైతు సంక్షేమానికి జెడిఎస్ ప్రాధాన్యత ఇచ్చింది. స్త్రీశక్తి గ్రూపులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. యేడాదికి ఐదు ఎల్‌పిజి సిలిండర్లను ఉచితంగా ఇస్తామని, గర్భిణీలకు నెలకు రూ.6000 చొప్పున ఆరు నెలలపాటు ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొంది. వితంతు పెన్షన్లను రూ.900 నుంచి రూ.2500కు పెంచుతామని తెలిపింది. రైతులకు ఎకరాకు రూ.10,000 సబ్సిడీ కింద ఇస్తామని, వ్యవసాయ కూలీలకు నెలకు రూ.2000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చింది. రైతు కుటుంబాల యువకులను వివాహమాడిన యువతులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపింది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థినులకు 6 లక్షల 80 వేల సైకిళ్లు, 60,000 ఇవి మోపెడ్లను ఉచితంగా ఇస్తామని జెడిఎస్ హామీ ఇచ్చింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,747, మృతులు 21

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,08,022

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,747 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,08,022కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,23,211మంది కోలుకోగా 53,720మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,091కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,54,529కి చేరగా,80,00,126మంది వరకు కోలుకున్నారు.1,48,475మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,63,603కి చేరింది.అందులో 67,73,259మంది కోలుకున్నారు.

# యేడాదిపాటు ఆఫీసుకెళ్లకుండానే జీతం

## కంపెనీ లక్కీ డ్రాలో ఉద్యోగికి బంపరాఫర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** ఉద్యోగులకు కంపెనీ పది రోజుల పాటు సెలవులు ఇస్తేనే ఎగిరి గంతేస్తారు. అలాంటిది ఓ కంపెనీ తన ఉద్యోగికి ఏకంగా 365 రోజులు వేతనంతో కూడిన సెలవులను ఇచ్చింది. దీంతో ఏడాది పాటు ఎలాంటి విధులు నిర్వహించకుండానే అతడు నెలనెలా జీతం పొందే అవకాశం లభించింది. అదెలా అంటే అదంతా కంపెనీ నిర్వహించిన లక్కీ డ్రా పుణ్యమే? చైనాలోని గ్వాంగ్‌డాగ్ రాష్ట్రం షెన్‌జెన్ పట్టణంలోని ఓ కంపెనీ కరోనా కారణంగా మూడేళ్ల తర్వాత ఇటీవల వార్షిక విందును ఏర్పాటు చేసింది. తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం కల్పిస్తూ వారిలో నైతిక





స్థైర్యాన్ని పెంపొందించడం కోసం ఆ విందులో లక్కీ డ్రాను నిర్వహించింది. ఓ గాజు కుండీలో కొన్ని చిట్టీలు రాసి డ్రా తీయమని ఉద్యోగులను కోరింది. అందులో అధిక వేతనం, పెనాల్టీలు, ఇతర బహుమతులతో పాటు ఏడాది పాటు వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా చిట్టీలు రాసి పెట్టింది. ఇందులో మేనేసర్ స్థాయిలో ఉన్న ఓ ఉద్యోగి ఏకంగా బంపర్‌ప్రైజ్ అందుకున్నాడు. డ్రాలో అతడు ఏడాది పాటు వేతనంతో కూడిన సెలవులను బహుమతిగా గెలుచుకున్నాడు. దీంతో అతడు ఆనందంతో ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కంపెనీ అందించిన చెక్కును పట్టుకున అతడితో పాటు ఓ మహిళ, ఇద్దరు పిల్లలు కూర్చున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా దీనిపై అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన చెన్ అనే ఉద్యోగి మాట్లాడుతూ ఆ విజేత తన సెలవులను ఉపయోగించుకోవచ్చు. లేదంటే నగదుగా మార్చుకునే వెసులుబాటు కూడా ఉందని తెలిపారు. దీనిపై యాజమాన్యం అతడితో చర్చిస్తుందన్నారు. ఇది చూసిన నెటిజన్లు తమ కంపెనీల్లో ఇలాంటి డ్రాను నిర్వహిస్తే బాగుంటుందని కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఆ కంపెనీలో ఇంకా ఖాళీలు ఉన్నాయా? అంటూ పోస్టులు పెడుతున్నారు. అయితే చైనా నిబంధనలు గురించి తెలిసిన కొందరు మాత్రం అదంతా ఫేక్ అని కొట్టిపారేస్తున్నారు. ఒకవేళ అతడు యేడాది తర్వాత తిరిగొస్తే అతడి స్థానంలో మరో వ్యక్తి ఉంటాడని, లేదంటే ఈ బంపరాఫర్‌కు అతడు శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని వ్యంగ్యాస్త్రాలు గుప్పిస్తున్నారు. ఏదేమైనా ఇలా పని చేయకుండానే జీతం వస్తే ఎవరికైనా ఆనందమే కదా!

# సూడాన్‌లో ఘర్షణలు

## బయటకు రావద్దంటూ భారతీయులకు హెచ్చరికలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** ఆఫ్రికా దేశం సూడాన్ మరోసారి అల్లర్లతో అట్టుడుకుతోంది. ఆర్మీ, పారామిలిటరీ బలగాల ఘర్షణలు చెల రేగడంతో పలు చోట్ల కాల్పులు, బాంబు పేలుళ్ల చోటు చేసుకుంటున్నాయి. దీంతో అక్కడి భారతీయులకు ఇండియన్ ఎంబసీ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించింది. పలు



ప్రాంతాల్లో కాల్పులు, ఘర్షణలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలి. బయటకు వెళ్లకండి. ఇంట్లోనే సురక్షితంగా ఉండండి. ఆందోళన చెందకుండా తదుపరి అప్‌డేట్స్ కోసం ఎదురుచూడండి అని సూడాన్‌లోని భారత ఎంబసీ ట్విటర్ వేదికగా దేశ పౌరులను హెచ్చరించింది. సూడాన్‌లోని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన ఆర్మీ, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణలకు దారితీసింది. ఈ విషయమై సైన్యాధినేత అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, పారామిలిటరీ కమాండర్ మహ్మద్ హందాన్ డగ్లో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు ఇప్పుడు తీవ్రస్థాయికి చేరాయి. ఈ క్రమంలోనే సూడాన్ రాజధాని ఖార్టూమ్ సహా పలు ప్రాంతాల్లో ఆర్మీ, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఇరు వర్గాలు పరస్పరం కాల్పులు, బాంబు దాడులకు పాల్పడ్డారు. దీంతో పౌరులు భయాందోళనలకు గురై వీధుల నుంచి పరుగులు పెట్టారు. ఇదిలా ఉండగా సూడాన్ అధ్యక్ష భవనం, బుర్హాన్ నివాసం, ఖార్టూమ్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో రానున్న గంటల్లో ఈ దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**జమ్మూ,ఏప్రిల్ 15:** దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర దర్శనం కోసం సాగే వార్షిక యాత్ర జులై 1నుంచి మొదలై ఆగస్టు 31 వరకు కొనసాగుతుందని అధికారులు వెల్ల డించారు. ఏప్రిల్ 17నుంచి యాత్రికులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) మనోజ్‌సిన్హా అధ్య క్షతన రాజ్‌భవన్‌లో జరిగిన శ్రీ అమర్ నాథ్‌జీ పుణ్యక్షేత్రం బోర్డు 44వ సమావేశంలో యాత్ర షెడ్యూల్‌ను నిర్ణయించారు. షెడ్యూల్‌ను ప్రక టించిన సందర్భంగా ఎల్‌జి మాట్లాడుతూ.. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా యాత్ర సాఫీగా సాగేలా చూస్తామన్నారు.

# జపాన్ ప్రధానిపై బాంబుదాడి యత్నం

## తప్పిన ప్రమాదం, నిందితుడి అరెస్ట్

**టోక్యో, ఏప్రిల్ 15:** జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదాకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆయన పాల్గొన్న ఓ వేదికకు సమీపంలో బాంబు పేలుడు జరిగింది. అధికారులు అప్రమత్తమై ఆయణ్ని అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. కిషిదా శనివారం వకయామలో పర్యటించారు. కొద్ది సేపట్లో ప్రధాని ప్రసం గించాల్సి ఉండగా.. వేదికకు సమీపంలో పేలుడు శబ్దం వినిపించింది. దాంతో, ఒక్క సారిగా అంతా ఉలిక్కిపడి



అక్కడి నుంచి పరుగులు పెట్టారు. గందరగోళం మధ్య ప్రధానిని భద్రతా సిబ్బంది అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ ఘటనలో ప్రధానికి ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. పేలుడు జరగ్గానే ఘటనా స్థలం నుంచి పారిపోతున్న ఓ యువకుడిని భద్రతాసిబ్బంది పట్టుకున్నారు. అందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ యువకుడే ప్రధాని ఉన్న వేదికపైకి స్మోక్ బాంబు విసిరాడని అధికారులు తెలిపారు.

# 44యేళ్లపాటు ఏలిన నేర సామ్రాజ్యం

## 103 కేసులు: 1400 కోట్లఆస్తులు

## 48రోజుల్లోనే కుప్పకూల్చిన యోగి సర్కార్

**లక్నో, ఏప్రిల్ 15:** నేరసామ్రాజ్యంనుంచి చట్టసభలకు ఎన్నికవుతూ అటుప్రజాప్రతినిధిగాను ఇటు మాఫియాడాన్‌గాను ఎదిగిన ఆతిక్ అహ్మద్ సామ్రాజ్యాన్ని ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ కూకటివేళ్లతో పెకలించారు. కేవలం 48 రోజుల్లోనే ఆతిక్ అహ్మద్‌సామ్రాజ్యం భూస్థాపితం అయింది. ఆతిక్‌అహ్మద్ ఆతడి అనుచరులకు చెందిన 1400 కోట్లఆస్తులను జప్తుచేసారు. నేరాలతోనే ఈ ఆస్తులు సంపాదించారని పోలీసులు తెలిపారు. ఈడీ కూడా రంగంలోకి దిగి 100 కోట్లకుపైగా ఆస్తులు, 50 డొల్లకొంపెనల గుట్టును బయటపెట్టింది. ఈ డొల్లకంపెనీలను ఉపయోగించుకుని ఆతిక్ నేరాలుచేసి సంపాదించిన నల్లధనాన్ని వైట్‌గా మార్చుకునేవాడని తేలింది.ఆతిక్ అహ్మద్‌తోపాటు ఆతడి ఇద్దరు కొడుకులు జైలులో ఉండగా మూడో కుమారుడు అసద్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు.

# 43మంది అభ్యర్థులతో కాంగ్రెస్ 3వ జాబితా

**బెంగళూర్, ఏప్రిల్ 15:** కర్నాటక అసెంబ్లీకి పోటీ చేసే 43మంది అభ్యర్థులతో కూడిన మూడవ జాబితాను కాంగ్రెస్ శనివారం విడుదల చేసింది. టికెట్ రాకపోవడంతో బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఉపముఖ్యమంత్రి లక్ష్మణ్‌సవాడేకు అథానీ స్థానాన్ని కేటాయించారు. కోలార్ స్థానాన్ని కొత్తూరు జి.మంజునాథ్‌కు కేటా యించారు. కోలార్ నుంచి పోటీ చేయాలనుకున్న సిద్ధరామయ్యకు ఇప్పటికే మైసూర్ జిల్లాలోని వరుణ స్థానాన్ని కేటాయించారు.

# 68.58 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు - 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 15:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచదేశాల్లో శనివారం నాటికి 68.58 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.42 లక్షలమందిచనిపోయారు. మరో 39,519 మందిపరిస్థితి విషమించింది. ప్రతి పదిలక్షల జనాభాలో 87,954 మందికి కరోనాసోకుతుంటే 878 మంది చనిపోతున్నారు. రికవరీలపరంగా చూసప్తే 65.83 లక్షలవరకూ ఉన్నాయి. మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ఆరోగ్యసంస్థ ప్రకటించింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికికరోనాసోకి 20.34 లక్షలమంది చనిపోయారు. మరో 6417 మందికి సీరియస్‌గా ఉంది. రికవరీలు 24.41 కోట్లకపైగా నమోదుకాగా 21.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగారో 27.10 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.59 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,509 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.01 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండామరో 1.42 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.67 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులురాగా వారిలో 2,58,682 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,74,359 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 26,940 మంది చని పోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,56,703 మంది ఇప్పటికీ ఆసు పత్రుల్లోచేరి వైరస్‌తో సతమతం అవు తున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలు వరించాయి.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నిట్ నెం.03/DB/PA to EE/SRPT/2023-24, తేది: 13.04.2023.
(1) సూర్యాపేట జిల్లా యందు మొత్తం కాంట్రాక్టు అంచనా విలువ రూ.12.42 లక్షలతో 1 నెం. పనికిగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం పై ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. (2) టెండరుదారులు ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నుండి బిడ్ డాక్యుమెంట్లను 15.04.2023న మ.3.00గం.ల నుండి 18.04.2023న మ.3.00గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. బిడ్‌ల స్వీకరణకు చివరి తేది: 18.04.2023న మ.3.30గం.లు.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా R&B కార్యాలయము, సూర్యాపేట జిల్లా.
DIPR.No.92-DP/CL/Advt/1/2023-24
తేదీ: 15.04.2023

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
జిల్లా అటవీ అధికారి కార్యాలయము, మహబూబ్‌నగర్
లేఖ సంఖ్య: 1216/ఎస్3/2023 వేలం ప్రకటన తేది: 12.04.2023
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబ్‌నగర్ జిల్లా పాత కలెక్టరు కార్యాలయము ఆవరణలోని టేకు కలపను (వివిధ సైజులలో 100.8197 సి.ఎం.టి. పరిమాణం), వంటచెరుకు కలపను (వివిధ సైజులలో 90.000 సి.ఎం.టి. పరిమాణం), మరియు ఇతర కలపను (వివిధ సైజులలో 20.790 సి.ఎం.టి. పరిమాణం) తేది: 20.04.2023 నాడు జిల్లా పాత కలెక్టరు కార్యాలయము, మహబూబ్‌నగర్‌లో ఉదయం 11.00 గంటలకు వేలం జరుగును. ఆసక్తి గల పాటదారులు రూపాయలు 50,000/- జిల్లా అటవీ అధికారి, మహబూబ్‌నగర్ (District Forest Officer, Mahabubnagar) పేరు మీదుగా డిమాండ్ డ్రాఫ్ట్‌తో పై వేలంలో పాల్గొనగలరు. మిగతా వివరాలకు అటవీక్షేత్రాధికారి, మహబూబ్‌నగర్ కార్యాలయ పనిదినముల సమయంలో సంప్రదించగలరు. సంప్రదించవలసిన చరవాణి సంఖ్య: 99497 38086.
DIPR.No.85-DP/CL/Advt/1/2023-24 తేది:15.04.2023 సం/-. జిల్లా అటవీ అధికారి, మహబూబ్‌నగర్.

# విశ్వనగరంలో కనీస వసతుల లేమి

● రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్లు అధ్వానం, తాగునీరు కరవు
● గుడిమల్కాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



గుడిమల్కాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** మహానగరాన్ని విశ్వనగరంగా మారుస్తామని గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బస్తీలు, కాలనీలల్లో కనీసం వసతులు కల్పించడం లేదని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. ఒకప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్న జీహెచ్‌ఎంసీ రాష్ట్ర ప్రభుత్వం తీరుతో నేడు అప్పులపాలైందని విమర్శించారు. నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని శారధానగర్, జీవన్ కళ్యాణ్ నగర్‌లలోని సీసీ రోడ్డు, వాటర్ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. మొదట ఉషోదయనగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తయిన షెడ్డును ప్రారంభించి ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వానికి హైదరాబాద్ నుంచే అధిక ఆదాయం వస్తున్నా..ఆమేరకు బస్తీల్లో ఖర్చు చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్లకు జీహెచ్‌ఎంసీ బిల్లులు చెల్లించక పోవడంతో ఇటీవల 700 మంది కాంట్రాక్టర్లు ధర్నా చేశారని గుర్తు చేశారు.

హైటెక్ సిటీ, పాతబస్తీల్లో రోడ్లు అద్వానంగా మారాయని, ప్రధాన రహదారులు బాగుటే సరిపోదన్నారు. కాలనీల్లో ప్రజలకు అవసరమైన కనీస వసతులను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు పేద ప్రజలు నివాసముండే బస్తీల్లో నిధులు ఖర్చు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బస్తీలు, కాలనీల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేయాలన్నారు. బస్తీవాసులకు తాను అండగా ఉంటానని, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు దేవర శ్రీనివాస్,సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు నాయకులు వి. భుజేందర్‌కుమార్, దేవర వంశీ, అనీల్, నామ యాదగిరినేత, శ్రీకాంత్‌కాంత్ సాగర్, సుధాకర్ యాదవ్, అశ్విన్ మోదీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనహిత ట్రస్ట్ సేవలు ఎంతో గొప్పవి

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** సమాజహితం కోసం జనహిత సేవా ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్ పేర్కొన్నారు. తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి హాల్లో జనహిత సేవా ట్రస్ట్ వార్షిక లబ్దిదారుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ తమిళిసై సౌందరాజన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పదంతో ముందుకు వెళ్లాలని కోరారు. ఏదో విదంగా తమకు తోచిన విధంగా సమాజ సేవ చేయాలని అందులో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు.

జనహిత సేవా ట్రస్ట్ ఆద్వర్యంలో కరోనా సమయంలో వేలాది మందికి సేవలందించారని అభినందించారు. దేశవ్యాప్తంగా ఎన్జీవోలు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. అనంతరం జనహిత సేవా ట్రస్టీ నర్సింహ్మా మూర్తి మాట్లాడుతూ గాంధీ హాస్పిటల్లో గత 6సంవత్సరాలుగా రోగులు, వారి సహాయకుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో తమ ట్రస్ట్ ఆద్వర్యంలో ఆపన్నులకు సహాయ హస్తం అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా అన్నదానం, హెల్త్, విధ్య, దివ్యాంగులకు సేవా, మహిళా సాధికారత కోస స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. సేవ చేయడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలిక్, డా.అనుపమ, డా.విస్వానంద్, చక్రపాణి, శ్రీదేవి, విష్ణుబట్ల, రవికుమార్‌తో పాటు వందలాది మంది పాల్గొన్నారు.




గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు జ్ఞాపికగా మొక్కను ఇస్తున్న జనహిత సేవా ట్రస్ట్ నర్సింహామూర్తి తదితరులు

# ఆర్టీసి కార్మికులకు పిఆర్‌సి అమలు చేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఆర్‌టీసీ కార్మికులకు పీఆర్‌సీలను అమలు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కూనంనేని శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆర్‌టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా 43 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ జరిపారని.. కానీ ఆ తరువాత 2017, 2021లో రెండు వేతన సవరణలు నేటికీ ఆర్‌టీసీ కార్మికులకు అమలు కాలేదని కూనంనేని తన లేఖలో పేర్కొన్నారు. వెంటనే ఈ రెండు వేతన సవరణలను ఆర్‌టీసీ కార్మికులకు అమలు జరిపి వారిని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలని సాంబశివరావు లేఖలో విజ్ఞప్తి చేశారు. ఆర్‌టీసీలో గుర్తింపు సంఘ ఎన్నికలను రెండు సంవత్సరాలు వాయిదా వేస్తూ.. మౌఃక ఆదేశాలు ఇచ్చి కూడా రెండేళ్లు దాటిందని.. కాబట్టి ఆర్‌టీసీలో వెంటనే గుర్తింపు ఎన్నికలను జరపాలని కోరారు. ఆర్‌టీసీ క్రెడిట్ సొసైటీకి కూడా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఆర్‌టీసీలో ట్రేడ్‌యూనియన్ల ఉనికి లేకపోవడంతో యాజమాన్యం యూనియన్లను సంప్రదించకుండానే కోడ్ ఆఫ్ డిసిప్లేన్ పాటించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ కార్మికవర్గాన్ని భయభ్రాంతులకు గురిచేస్తూ వేధింపులకు పాల్పడుతోందని.. కొందరు కార్మికులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు గుర్తు చేశారు. మనుగోడు ఉప ఎన్నిక సందర్భంగా మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లు ఆర్‌టీసీ కార్మికుల సమస్యలు సత్వరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాబోయేది మే డే.. ఈ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆర్‌టీసీ కార్మికులకు వేతన సవరణలను ఇతర హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని కోరారు.

# కర్ణాటక ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులుగా తెలంగాణ నుంచి ఏఐసిసి ఐదుగురికి అవకాశం ఇచ్చింది. ఎమ్మెల్యే సీతక్క, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి, ఆదివాసి జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్యనాయక్, టిపిసిసి ఉపాధ్యక్షులు ఓటేదుల్లా కొత్వాల్‌లకు అవకాశం ఇచ్చింది. గతంలో పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులుగా మాజీ వర్కింగ్ ప్రసిడెంట్ కుసుమకుమార్ మాండ్య లోకసభకు, పొన్నం ప్రభాకర్‌కు హావేరి, ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్ కొలార్ నియజోకవర్గాలకు పరిశీలకులుగా ఏఐసిసి నియమించింది.

# రీజనల్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టును ప్రభుత్వం రద్దు చేయాలి

### భూనిర్వాసితుల సమస్యలపై సదస్సు డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** నేడు రాష్ర్టంలో భూమిని నమ్ముకోవడం కన్నా, భూమిని అమ్ముకుంటూనే బాగుంటుంది అనుకోవాల్సి న అభివృద్ధి పథంలో దేశం నడుస్తోందని వక్తలు పేర్కొన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మానవహక్కుల వేదిక ఆధ్వర్యంలో రీజనల్ రింగ్ రోడ్ భూమినిర్వాసితుల సమస్యలపై' సదస్సు నగర కమిటీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ఆధ్వర్యంలో జరిగింది. హైకోర్టు




రీజనల్ రింగ్‌రోడ్ భూమి నిర్వాసితుల సమస్యలపై సదస్సునిర్వహించిన దృశ్యం

న్యాయవాది రవికుమార్, మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, రైతు సంఘం నేత కోదండరెడ్డి, మానవహక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయకమిటీ సభ్యుడు జీవన్‌కుమార్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు వి.బాలరాజ్, నగర కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ బిలాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ రింగ్‌రోడ్ ప్రాజెక్టు వల్ల వచ్చే ఉపయోగాలను ఈ సదస్సు ప్రశ్నించింది. అంతకుముందు అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూమిని కోల్పోయిన గ్రామాలు తిరిగి మరలా భూమిని కోల్పోతున్నాయని, అది అనైతికం అని సభ అభిప్రాయపడింది. గతంలో జరిగిన భూసేకరణలో నష్టపరిహారం అందని వ్యక్తులు ఎక్కువ మంది ఉన్నారని, ఇప్పుడు రింగ్‌రోడ్ వల్ల మరింత మంది నష్టపోరాదని సదస్సు అభిప్రాయపడింది. రింగ్‌రోడ్ విషయంలో మానవహక్కుల వేదిక రైతులకు అండగా ఉంటుందని సమావేశంలో పాల్గొన్న వక్తలు భరోసా ఇచ్చారు. రింగ్ రోడుప్రాజెక్టు రద్దు చేయాలని, న్యాయపరమైన పోరాటంతో పాటు, రాజకీయ పోరాటం, ప్రజాపోరాటం జరగాలని, దానికోసం రైతుల కార్యవర్గ నిర్మాణం జరగాలని సభ తీర్మానించింది. రైతుల జీవితాలను విధ్వంసం చేసి వారి జీవించే హక్కును కొల్లగొడుతున్న రీజనల్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని, జిల్లా కలెక్టర్‌లు రైతులు ఇచ్చిన అభ్యర్థనలకు వివరణ ఇవ్వాలని, గ్రామాల్లో సభలు నిర్వహించి ఈ రోడ్డు అవసరం గురించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని, ప్రజాస్వామికవాదులు, పౌరసమాజం బాధితులకు అండగా నిలవాలని సమావేశం కోరింది.

# జవహర్‌నగర్ అభివృద్ధికి సిఎం ప్రత్యేక చొరవ

## జవహర్‌నగరలో ఇళ్ల పట్టాల పంపిణీలో మంత్రి కెటిఆర్
## డంపింగ్ యార్డ్‌లో లీచెట్ ట్రీట్‌మెంట్ ప్లాంటును ప్రారంభించిన మంత్రి



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రులు కెటిఆర్, మల్లారెడ్డి తదితరులు

**హైదరాబాద్ (జవహర్‌నగర్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** నగరం చెత్తను గుండెలపై మోస్తున్న జవహర్‌నగర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రి మల్లారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ పరిసరాలలో 251 కోట్ల రూపాయలతో నిర్మించిన లీచెట్ ట్రీట్‌మెంట్ ప్లాంటును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో 58 జీవో కింద మంజూరైన ఇండ్ల పట్టాల పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు జవహర్‌నగర్ వాసులకు 58 జీవో కింద 3619 లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే 58 జీవో కింద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గత ప్రభుత్వాలు జవహర్‌నగర్‌లో చెత్త కుంపటి పెట్టి చేతులు దులుపుకున్నారని, దానివల్ల వచ్చే అనర్థాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సమస్యను వారసత్వంగా వదిలిపెట్టారని ఆరోపించారు. 2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ చెత్త డంపింగ్‌పై అధ్యయనం చేసి పర్యావరణానికి ముప్పు లేకుండా శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ శాఖకు అప్పగించాలని తెలిపారు. అప్పటినుండి దశలవారీగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతూ సమస్య తీవ్ర రూపం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఇప్పటికే డంపింగ్ యార్డుపై క్యాపింగ్, విద్యుత్ ప్లాంట్, ఎరువుల ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెత్త నుంచి వచ్చే మురుగునీటిని శుద్ధి చేసేందుకు 251 కోట్లతో నిర్మించిన ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. రామన్న రోజుల్లో మరో 28 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జవహర్‌నగర్ అభి వృద్ధికి ఇప్పటికే వంద కోట్లు కేటాయించినట్లు తెలిపారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల స్మశానవాటికలకు ఒకే దగ్గర 15 ఎకరాలు కేటాయించనున్నట్లు తెలిపారు. అలాగే 10 ఎకరాల్లో అహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

రానున్న వర్షాకాలంలోపు ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి చేస్తే మరో 30 కోట్లను జవహర్‌నగర్‌కు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అయోధ్య రామయ్య, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, జడ్‌పి చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, బిఆర్‌ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు కొండల్‌ముదిరాజ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు వ్యతిరేకం కాదు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్న కమిటీతో కలిపి రాజ్యాంగాన్ని రాయించిందని, రిజర్వేషన్లు కల్పించిందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ 125 అడుగులు విగ్రహం ఆవిష్కరణకు మేం వ్యతిరేకం కాదన్నారు. కానీ ఆయన రాసిన రాజ్యాంగ తిరిగి రాస్తా అని కెసిఆర్ అన్నారని, దాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశం అంతా కుటుంబం అని రాజ్యాంగం చెబుతుందన్నారు. 2014 ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంత మేరకు ఖర్చు పెట్టింది, ఎంత కారిఫార్వర్డ్ చేసిందో చెప్పాలన్నారు. కెసిఆర్ సొంత డబ్బు ఖర్చు పెట్టి విగ్రహా ఆవిష్కరణ చేయలేదు కదా? ప్రజల సొమ్ముతోనే పెట్టారన్నారు. కాంగ్రెస్ దళితులకు ఎన్నో చట్టాలను తీసుకుని వచ్చిందన్నారు. సిఎం కెసిఆర్ దళిత వ్యతిరేకి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ్యగనే ప్రైవేటు యూనివర్సిటీ పెట్టి మీ పార్టీ నాయకులకు అప్పగించి, దళితులకు అందులో చదివే అవకాశం లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఉన్నాయని, రిజర్వేషన్ ప్రకారం 22శాతం అంటే 44 వేల ఉద్యోగాలు రావాలన్నారు. ప్రకాష్ అంబేద్కర్ కెసిఆర్ విగ్రహం పెట్టగానే కెసిఆర్ మంచివాడు అయిపోయాడని అనేది నేను అంగీకరించను, మేము అంబేద్కర్ వారసుల, ఆయన ఆలోచనలకు మేమే వారసులం అన్నారు. సిఎం కెసిఆర్ దళితులకు చేసిన అన్యాయం గురించి ప్రకాష్ అంబేద్కర్ మాట్లాడాలన్నారు. సిఎం కెసిఆర్‌ను పొగడటం దళితులను అవమానం అని, దీనిపై క్లారిఫికేషన్ ఇవ్వాలన్నారు.

> కెసిఆర్ రాజ్యాంగం తిరిగి రాస్తానన్నారు.. దాని ఖండిస్తున్నా
> టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

### కాంగ్రెస్ కార్యకర్తలను భయపెడుతోన్న

# పోలీసులు, బిఆర్ఎస్ నాయకులు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను భయపెట్టడానికే పోలీసులు, బిఆర్‌ఎస్ నాయకులు, స్థానిక శాసనసభ్యుడి కనుసన్నలలోనే నడుస్తూ దాడులు చేస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెంలో, ఆ గ్రామ కాంగ్రెస్ ఎంపిటిసి ఎర్నేని శ్రీనివాస్‌రెడ్డిపై మునగాల ఎస్సై లోకేష్ దాడి చేసి కంటిని తీవ్రంగా గాయం చేసిన ఘటనపై డిజిపి వెంటనే విచారణ జరిపి బాధ్యులైన ఎస్ఐ లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని, సదరు ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శాసనసభ్యుడి మాదిరిగానే, ఎంపిటిసి కూడ ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి అన్న విషయాన్ని మరవద్దన్నారు.

# 18న రామప్పలో ప్రపంచ వారసత్వ ఉత్సవాలు

**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రసిద్ధి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం ఘనంగా నిర్వహిం చనున్నారు. రామప్ప దేవాలయం గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసేందుకు ప్రపంచ వారసత్వ దినోత్సవం జరుపను న్నారు. ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్‌తో కలిసి ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, వెజిటేరియన్ స్టాల్స్ ఏర్పాటు చేయుట, ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో వి.ఐ.పి, వి.వి.ఐ.పిలు, వాహన పార్కింగ్ కోసం వేరు వేరుగా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు.



రామప్ప దేవాలయం ప్రాంగణంలో శానిటేషన్, పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రత పరిశుభ్రత పాటించాలని, పర్యాటకుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుకు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుంది. విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రామప్ప దేవాలయం దేదీప్యమానంగా వెలుగొందుటకు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో అలంకరణ చేయడం, అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయుటకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిమిత్తం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్ అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా షార్ట్ సర్క్యూట్ అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందుబాటులో ఫైర్ ఇంజన్ ఉంచేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నారు.

**ఉత్సవాలకు హాజరుకానున్న ప్రముఖులు**

ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా రామప్ప దేవాలయానికి ఈ నెల 18న ప్రముఖులు హాజరుకానున్నారు. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు యువజన సర్వీసుల శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తెలంగాణ జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ రావు హాజరుకానున్నారు. అలాగే సీని ప్రముఖ హీరో చిరంజీవి, సంగీత దర్శకులు శివమణి, సింగర్ కార్తీక్, బలగం సినిమా టీం హాజరుకానున్నారు. వారసత్వ దినోత్సవం సందర్భంగా ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

# ప్రవీణ్, రాజశేఖర్‌ల ఇడి విచారణకు కోర్టు అనుమతి

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ కోణంలో విచారించేందుకు రంగంలో దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు ఈ స్కాంలో కీలకంగా వున్న ప్రవీణ్, రాజ శేఖర్‌లను విచారించేందుకు నాంపల్లి కోర్టు శనివారం నాడు అనుమతి ఇచ్చింది. వీరిద్దరు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వుండడం తెలిసిందే. ఈ నెల 17, 18వ తేదీలో చంచల్‌గూడ జైల్లో వీరిద్దరిని ఈడీ అధికారులు విచారించ వచ్చని కోర్టు పేర్కొంది. కాగా ప్రవీణ్, రాజశేఖర్‌లను ఈడీ అధికారులు రెండు రోజుల పాటు విచారించేం దుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని నాంపల్లి కోర్టు చంచల్‌గూడ జైలు అధికారులను ఆదేశించింది.

**లౌకిక్, సుస్మితలను రెండోరోజు విచారించిన సిట్ అధికారులు**

ఇదిలావుండగా ఈ స్కాంలో డిఏఓ ప్రశ్నా పత్రం లీకేజి కేసులో సిట్ అధికారుల కస్టడీలో వున్న సాయి లౌకిక్, సుస్మితల రెండవ రోజు విచారణ శనివారం నాడు ముగిసింది. వీరిని శనివారం కూడా ఆరు గంటల పాటు విచారించారని సమాచారం. ఆదివారంతో వీరి విచారణ ముగియనుంది.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం

### ఎమ్మెల్సీ కవితపై మరో సంచలన లేఖ విడుదల చేసిన సుఖేష్‌సింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ స్కాంలో నే రుగా ఎలాంటి సం బంధాలు లేకున్నా పరోక్షంగా ఈ కేసులో నిందితులుగా వున్న వారికి నిధులు సమకూర్చినట్లుగా చెబుతున్న ఘరానా చీటర్ సుఖేష్ సింగ్ బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితపై తాజాగా మరో సంచలన లేఖను విడుదల చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న సుఖేష్ సింగ్ ఇంతకు ముందు కవితపై ఒక లేఖను విడుదల చేసి లిక్కర్ స్కాంలో తాను కవితకు నిధులు ఇచ్చిన మాట నిజమేనని చెప్పడం తెలిసిందే. అయితే ఇదంతా అబద్ధమని, సుఖేష్ సింగ్ ఎవరో తన కు తెలియదని కవిత చెప్పడం విదితమే. దీనికి సమాధానంగా శనివారం నాడు సుఖేష్ సింగ్ మరో సుధీర్ఘమైన లేఖను విడుదల చేస్తూ కవిత ఫోన్ నంబర్ సహా ఆమె తో తాను చాటింగ్ చేసినప్పటి స్క్రీన్ షాట్లను షేర్ చేశాడు. తాను చెబుతున్నదంతా నూటికి నూరుపాళ్లు నిజమేనని, దమ్ముంటే దీనిపై విచారణకు రావాలని సుఖేష్ సి ంగ్ సవాల్ చేశాడు. నాకు తెలుగురాదని బిఆర్ ఎస్ నాయకులు చెబుతున్నారు, నా మాతృ భాష తెలుగేనని, తనకు తమిళం సహా పలు భాష లు తెలుసునని అతను తెలిపాడు. తాను జైల్లో వున్నా కూడా అన్ని విషయాలను ధైర్యంగా బయటకు చెబుతున్నానని, ఇదంతా నిజమేనని బిఆర్‌ఎస్ నాయకులకు కవితకు వెల్లడిస్తున్నానని సుఖేష్ సింగ్ తెలిపాడు. కవితతో తాను మాట్లాడినప్పటి వీడియోలు, ఫోటోలు నా వద్ద వున్నా యి. ఒక్క కవిత మాత్రమే కాదు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌తోనూ తాను మాట్లాడానని, ఆప్ నేతలతో పాటు బిఆర్‌ఎస్ నేతలకు తాను డబ్బులు ఇచ్చిన మాట ముమ్మాటికీ నిజమేనని అతను తన లేఖలో తెలిపాడు. కవితను తాను సొంత అక్కలాగ గౌరవిస్తానని, లిక్కర్ స్కాంలో ధైర్యం వుంటే బిఆర్‌ఎస్‌తో పాటు ఆప్ నేతలు విచారణకు సహకరించాలని సుఖేష్ సింగ్ సవాల్ చేశాడు. కవితకు చెందిన 6209999999, 8985699999 నంబర్లను తన ఫోన్‌లో కవితక్కగా సేవ్ చేసుకున్నట్లు అతను తన లేఖలో తెలిపాడు. నన్ను అందరు దొంగగానూ, ఆర్థిక నేరగాడుగానూ అంటున్నారని, బిఆర్‌ఎస్, ఆప్ నేతలు కూడా ఇందులో భాగస్వాములేనని సుఖేష్ సింగ్ తన లేఖలో తెలిపాడు. తన వద్ద మొత్తం 703 చాట్స్ వున్నాయని, ఇందులో కేజ్రీవాల్, కవిత సహా అనేక మందితో మాట్లాడినవి వున్నాయని అతను తెలిపాడు.

**నేడు సిబిఐ విచారణ.. కేజ్రీవాల్ హాజరయ్యేనా?**

ఇదిలా వుండగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ రాష్ట్ర సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదివా రంనాడు ఉదయం 11 గంటలకు సిబిఐ విచారణకు హాజరు కావాల్సి వుంది. దీనిపై సిబిఐ ఇప్పటికే నోటీసులు జారీ చేయడం తెలిసిందే. అయితే కేజ్రీవాల్ హాజరుపై ఇప్పటి వరకు ఆప్ నేతలు స్పష్టతను ఇవ్వలేదు.

# వర్షాకాలంలో ఎదురయ్యే పరిస్థితులకు సన్నద్ధంగా ఉండాలి

**ఎస్‌ఎన్‌డిపి కార్యక్రమం, జిహెచ్‌ఎంసి వర్షాకాల సన్నద్ధతపై మంత్రి కెటిఆర్**

**హాజరైన నగర ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ఉన్నతాధికారులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలంలో నగరంలో ఎదురయ్యే అన్ని పరిస్థితులను సర్వం సన్నద్ధంగా ఉండాలని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు జిహెచ్‌ఎంసి అధికారులను ఆదేశించారు. శనివారం జరిగిన సుదీర్ఘ సమీక్ష సమావేశంలో మంత్రి జిహెచ్‌ఎంసి వర్షాకాలం సంసిద్ధతపైన నగర ఎమ్మెల్యేలను కలిసి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిహెచ్‌ఎంసి వర్షాకాల ప్రణాళికతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరద నివారణ కార్యక్రమం ఎస్‌ఎన్‌డిపిపై సైతం మంత్రి కెటిఆర్ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం సందర్భంగా జిహెచ్‌ఎంసి అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రి కెటిఆర్ పలు ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాల సన్నద్ధతకు సంబంధించిన అన్ని పనులు జూన్ 1వ తేది నాటికి పూర్తి కావాలని ఈ దిశగా ప్రజాప్రతినిధుల అధికారులు సమన్వయంతో పని చేసుకోవాలన్నారు.
వర్షాకాలం ప్రారంభం నాటికి ఈ పనులను పూర్తి అయితే వరద ముంపు ప్రమాదాన్ని అరికట్టేందుకు వీలు కలుగుతుందన్నారు. నాలాల్లో ఉన్న అడ్డంకులు, పూడికతీతను తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ నాలా అడ్డంకులను తొలగించేందుకు ఎస్‌ఎన్‌డిపి కార్యక్రమం చేపట్టి ప్రభుత్వం నిధులను సైతం కేటాయించిందన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమం పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం ఎస్‌ఎన్‌డిపి కార్యక్రమం భాగంగా నడుస్తున్న నాలాల బలోపేతం చేసే కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకుపోవాలన్నారు. ముఖ్యంగా వర్షా రాకముందే ఈ వేసవి కాలంలో ఈ పనులు వేగంగా పూర్తిచేసుకుంటే లోతట్టు కాలనీలలో వరద ప్రమాదాన్ని అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.
ఈ సందర్భంగా ఎస్‌ఎన్‌డిపి కార్యక్రమంలో దాదాపు పూర్తయిన ప్రధానమైన నాలాల నిర్మాణ, బలోపేతం చేసే పనులను చర్చించారు. ఈ సందర్భంగా ప్రతి ఎమ్మెల్యే తమ తమ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న ఎస్‌ఎన్‌డిపి పనుల పురోగతిపైన అధికారులతో చర్చించారు.
ఈ కార్యక్రమంలో ఎస్‌ఎన్‌డిపితో పాటు జిహెచ్‌ఎంసి వర్షాకాల ప్రణాళిక అంశాన్ని కూడా విస్తృతంగా సమీక్షించారు. వర్షాలకు కీలకమైన వాటర్ లాగింగ్(నీళ్లు నిల్వ) పాయింట్లు, రోడ్ల నిర్వహణపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ట్రాఫిక్, పోలీసులు, జిహెచ్‌ఎంసి గుర్తించి నీళ్లు నిలిచే ప్రాంతాల్లో సాధ్యమైనంత వరకు శాశ్వత ప్రాతిపాదికన పనులు నిర్వహించాలన్నారు. వాటర్‌వర్క్స్ పరిధిలోని వాటర్ సివరేజ్, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలు, మ్యాన్ హోళ్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలన్నారు.
వర్షాకాల సన్నద్ధత పనులు క ఓసం ఇప్పటి నుంచి జిహెచ్‌ఎంసి విపత్తు నిర్వహణ విభాగంతో ఇతర విభాగాలు కలిసి సమన్వయంతో ఒక ప్రణాళిక తయారు చేయాలన్నారు. నగరంలో పలు చోట్ల ప్రమాదం సంభవించేందుకు ఏ మాత్రం అవకాశం ఉన్న పాత భవనాల గుర్తింపు అత్యంత కీలకమైన ఈ విషయంలో ప్రత్యేకంగా చొరవ చూపాలని జిహెచ్‌ఎంసికి సూచించారు. ఈ సమావేశంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మల్లరెడ్డి, జిహెచ్‌ఎంసి పరిధిలోని ఎమ్మెల్యేలు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ లోకేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. మూడో ఛార్జిషీట్ పరిగణనపై విచారణ వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన మూడవ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశమై ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టులో శనివారం విచారణ జరిగింది. దీనిపై తదుపరి విచారణను సిబిఐ స్పెషల్ కోర్టు ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. మూడవ ఛార్జిషీట్‌లో గౌతం మల్హోత్రా, మాగుంట రాఘవ రెడ్డి, రాజేష్ జోషి పేర్లను, ఈ స్కాంలో వారి పా త్రను ఈడీ వివరించింది. ఈడీ దాఖలు చేసిన మూడవ ఛార్జిషీట్‌పై సిబిఐ స్పెషల్ కోర్టులో వాదనలు జరిగాయి. ఈడీ తరఫున స్పెషల్ పిపి నిందితుల తరఫున డిఫె న్స్ న్యాయవాది తమ వాదనలు వినిపించారు. దీనిపై విచారించిన కోర్టు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.



స్వాధీనం చేసుకున్న నకిలీ ఐస్‌క్రీమ్‌లు

## నకిలీ ఐస్‌క్రీమ్‌ల తయారీదారుడి అరెస్టు

రూ.8 లక్షల విలువైన నకిలీ ఉత్పత్తులు స్వాధీనం

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్న కంపెనీపై సోదాలు నిర్వహించి 8లక్షల రూపాయలు విలువ చేసే నకిలీ ఐస్‌క్రీమ్‌లను స్వాధీనం చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దూలపల్లి గ్రామంలో గొల్ల అంకయ్య అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా డైరీ కూల్ అనే పేరుతో నాణ్యత లేని ఐస్‌క్రీమ్‌లను తయారు చేసి మార్కెట్లో విక్రయిస్తున్నాడు. స్థానికులు అందించిన పక్కా సమాచారంతో పేట్‌బషీరాబాద్ పోలీసులు ఐస్‌క్రీమ్ కంపెనీలో సోదాలు నిర్వహించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా నకిలీ ఐస్‌క్రీమ్‌లను తయారు చేస్తున్నారని గుర్తించారు. కంపెనీ నిర్వాహకుడు గొల్ల అంకయ్య,మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని రూ.8లక్షల విలువైన నకిలీ ఐస్‌క్రీమ్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -31

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 31 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,932 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6493 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,12,540మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,574 మంది కోలుకోగా (99.48శాతం) శనివారం 31 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 247కు చేరింది. శనివారం జిహెచ్‌ఎంసి పరిధిలో 8 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## దేశంలోనే డెయిరీ ఉత్పత్తుల పెంపు

కేంద్ర పశుసంవర్థక శాఖ మంత్రి రూపాలా

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** డెయిరీ ఉత్పత్తులను విదేశాల నుండి దిగుమతి చేసుకోబోమని, దేశంలోనే వీటి ఉత్పత్తులను మరింతగా పెంచుతామని కేంద్ర పశు సంవర్థక, మత్స్య, డెయిరీ శాఖల మంత్రి పురుషోత్తం రూపాలా స్పష్టం చేశారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో వెన్న, నెయ్యికి కొరత ఉందన్నారు. పశువులకు లంపీస్కిన్ వైరస్ రావడం వల్ల పాల ఉత్పత్తి పెరిగే అవకాశం లేదని, ఇదే సమయంలో యదాతథంగా మాత్రం ఉంటుందని తెలిపారు. డెయిరీ ఉత్పత్తులు, పాల దిగుబడిని తదితర అంశాలను ఎప్పకప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం పాలకు డిమాండ్ పెరుగుతూనే ఉందన్నారు. దీని ఉత్పత్తిని పెంచేందుకు మన దేశంలో చాలా అవకాశాలు ఉన్నాయని, వీటిపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. మరోపక్క పాల ఉత్పత్తుల ధరలు పెరగడంపై వ్యాఖ్యానిస్తూ ఇందువల్ల రైతుల ఆదాయం పెరుగుతోందని వెల్లడించారు. కాగా ధాన్యాలు, బియ్యం ఊక, పశుగ్రాసం ధరలు పెరగడంతో పాల సగటు ధర గత ఏడాది నుండి 12 శాతం పెరిగి లీటరుకు 57.15 రూపాయలకు చేరింది.

## టమోటా రైతుకు దక్కేది కిలో రూ.5

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** టమోటా పంట తెలంగాణలోని రైతులను మరోసారి నష్టాన్నే మిగిల్చుతోంది. రెండు రోజుల వరకూ కిలో 20 నుండి 30 రూపాయలు వరకూ ఉన్న ధర ఒక్కసారిగా 5 రూపాయలకు పడిపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది. పెట్టుబడులు చివరకు కోత కూలీ కూడా రాక కన్నీటి పర్యాంతమవుతున్నారు. రాష్ట్రంలో గత నెలలో కురిసన అకాల వర్షాలకు పలు చోట్ల టమాటా తోటలు దెబ్బతిన్నాయి. మిగిలిన పంట చేతికొచ్చేసరికి ధర పడిపోయిందని అంటున్నారు. కాగా గత యేడాది యాసంగిలో ధర, డిమాండ్ అధికంగా ఉండ టంతో పలువురు రైతులు ఈ సారి టమాటా సాగు వైపు మొగ్గు చూపారు. ఎకరానికి రూ. 30 వేల వరకూ పెట్టుబడి పెట్టారు. గత ఏడాది ఇదే సమయంలో 25 కిలోల టమాటా బాక్సు ధర 1,200 రూపాయలు ఉంది. ప్రస్తుతం ఈ బాక్సు ధర రూ. 100లకు రైతుల వద్ద వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో కూలీ, రవాణా ఖర్చులు కూడా రాక పోవ డంతో వారంరోజులుగా రైతులు టమాటాను చేలల్లోనే వదలి వేస్తున్నారు.

## మంచిర్యాల బహిరంగ సభతో దద్దరిల్లిన ఢిల్లీ

బిజెపి, బిఆర్ఎస్‌లో వణుకు మొదలైంది: భట్టి విక్రమార్క

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** భట్టి విక్రమార్క హాత్ సే జోడో పాదయాత్ర 31వ ర ఓజుకు చేరిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 30 రోజుల పాదయాత్రలో ప్రజలు ఆయనను ఏ విధంగా స్వాగతించారో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతమైన పిప్రిలో మొదలైన పాదయాత్ర నాలుగైదు రోజులే ముగుస్తుందని ఎద్దేవా చేశారు. కానీ గిరిజన బిడ్డలు నన్ను అరచేతుల్లో పెట్టుకుని చూశారు. గూడాల్లో, తండాల్లో ఎలాంటి వసతులు లేనటువంటి ప్రదేశాల్లో నిరాటకంగా పాదయాత్ర కొనసాగించడానికి సహకరించారు. వారి సహాయ సహకారాల వల్లే 30 రోజుల పాదయాత్ర దిగ్విజయంగా ముగిసి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ప్రేమ్‌సాగర్ రావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. ఈ పాదయాత్రలో ఎన్నో సమస్యలు నా ముందు ఉంచారు వాటనింటిని పరిష్కరించానికి అధిష్టానం కూడా పూర్తి హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా పోడు భూముల సమస్య, నీళ్ల, నియమాకాల సమస్య, నదీ జలాల సమస్య, సింగరేణిలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వనరులు మరెక్కడా లేవని ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో వాటిని వినియోగించుకుని ఉంటే ఆదిలాబాద్ ముఖచిత్రం మారిపోయేదని కానీ సంపదను దోచుకోవడం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన, మిషన్ భగీరథపైన సమగ్ర వచారణకు ఆదేశిస్తామని, సింగరేణిలో జరిగిన అవకతవకలపైన కూడా విచారణకు ఆదేశిస్తామన్నారు. ధరణిలో ఉన్న లోపాలను సవరించి రైతులందరికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. మేము పెట్టిన పథకాలనుంటిని నాశనం చేశారని వాటి పేర్లను మార్చి కాంట్రాక్టర్ల జేబులు నింపారని, అందిన కాడికి దండుకున్నారని తెలిపారు. కేసిఆర్ పెట్టిన స్కీంలేవి సక్సెస్ అవ్వలేదని, రాష్ట్రము ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌లో ఉంటే, ఐదు లక్షల కోట్లు అప్పులు ఎందుకు అయ్యాయని ఆయన ప్రశ్నించారు. కేసిఆర్‌కు శిక్షాసమయం ఆరంభమైందని హెచ్చరించారు.



## అంబేద్కర్ విగ్రహానికి.. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** హైదరాబాద్ నగరం నడిబొడ్డున అత్యంత ఎత్తైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తూ... దేశ వ్యాప్తంగా ప్రశంసల పరంపర కొనసాగుతుంది. బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగి ఒక్కరోజైనా కాలేదు. ఇంతలో అవార్డును సొంతం చేసుకుంది. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నమోదు అయింది. ఇందుకు సంబంధించిన సర్టిఫికేట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేరు మీద రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సమర్పించారు. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం స్థానం పొందటం అభినందనీయమని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.
దేశ,విదేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులు ప్రసార మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు చెబుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ప్రపంచ టూరిజం స్పాట్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞశర్మ,జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్, హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ డైరెక్టర్స్ శ్రీకాంత్, సుమన్ పల్లె తదితరులు పాల్గొన్నారు.

**బండి సంజయ్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం**

బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. దేశంలోనే అత్యంత ఎత్తులో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకున్న సందర్భంగా బండి చేసిన విమర్శలు అర్థరహితమన్నారు. తనకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక... పిచ్చి పిచ్చి విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు.
టెన్త్ పేపర్ లీకేజీ ఘటనలో పట్టపగలు పట్టుబడిన దొంగ బండి సంజయ్ అని,దళితుల జనోద్ధారణ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విమర్శించే నైతిక అర్హత ఆయనకు లేదన్నారు. తెలంగాణ సచివాలయ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు విమర్శలు చేస్తున్నారా లేక... నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నందుకు విమర్శిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా కెసిఆర్‌పైన... తెలంగాణ సర్కార్‌పైన చేసిన విమర్శలకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని... లేకపోతే ప్రజలే సమాధానం చెబుతారని మంత్రి కొప్పుల వ్యాఖ్యానించారు.

## తొలిసారి రూ.వెయ్యి కోట్ల రుణానికి సర్కార్ ఇండెంట్

**మొదటి త్రైమాసికంలో రూ.12,500 కోట్లకు నిర్ణయం**

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా 1,000 కోట్ల రూపాయల మేర అప్పు చేసేందుకు తెలంగాణ సర్కార్ ఇండెంట్ పెట్టింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇండెంట్‌ను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టి ఈ అప్పును తీసుకోనుంది. ఈ నెల 18వ తేదీన రిజర్వ్‌నబ్యాంక్ నిర్వహించే ఈ వేలం పాటలో 1,000 కోట్ల రూపాయలను సేకరించుకోనుంది. ఇందుకు 21 సంవత్సరాల కాలపరిమితితో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో 12,500 కోట్ల రూపాయల మేర రుణం సేకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించి ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ మూడు నెలల ఇండికేటివ్ క్యాలెండర్‌లో పేర్కొంది. ఈ రుణాన్ని ఏప్రిల్, మే, జూన్ నెలల్లో సేకరించనుంది.
రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను తనఖా పెట్టి ఈ వేలం ద్వారా ఈ మొత్తాన్ని తీసుకోనుంది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో 40,615.68 కోట్ల రూపాయల మేర రుణంగా సేకరించాలని తెలంగాణ సర్కార్ 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో వెల్లడించింది. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో 53,970 కోట్ల రూపాయల చొప్పున రుణం సేకరించాలని నిర్ణయించినా, కేంద్ర ఆర్థిక నియంత్రణ కింద విధించిన ఆంక్షల కారణంగా 44,970 కోట్ల రూపాలకే పరిమితం అయింది.
ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు కుదించి 40,615.68 కోట్ల రూపాయలకే పరిమితం అవుతోంది.

## సిఎం చెప్పిన దళిత అభ్యున్నతి పైన పటారం, లోన లొటారం

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పిన దళిత అభ్యున్నతి పైన పటారం, లోన లొటారంలా ఉందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. దళితుల అభివృద్ధికి రూ.1.13లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఆ నిధులు అన్ని ఎక్కడికి పోయాయయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష కోట్లు బొక్కినట్లు, దళితుల పేరు చెప్పి మరో లక్ష కోట్లు మింగినవా? అంటూ సిఎం కెసిఆర్‌ను ప్రశ్నించారు. నిజంగా లక్ష కోట్లు ఖర్చుచేస్తే దళితులకు మూడు ఎకరాల భూమి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 19లక్షల దళిత కుటుంబాలకు 32వేల కుటుంబాలకే దళిత బంధు ఇచ్చి ఎందుకు చేతులు దులుపుకున్నారన్నారు. కార్పోరేషన్ ద్వారా లోన్లు ఎందుకు ఇవ్వలేని, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఎందుకు కట్టలేదన్నారు. నీ మాటలు నమ్మే రోజులు పోయాయి దొర అంటూ ప్రశ్నించారు. ముమ్మాటికి సిఎం కెసిఆర్ దళిత ద్రోహి అన్నారు. దళితులకు నయవంచనకు గురి చేసిన మోసగాడు అన్నారు. రాష్ట్రంలో పట్టుమని లక్ష మందికి కూడా దళిత బంధు ఇవ్వలేదని, కానీ దేశంలో యేటా 25లక్షల మందికి ఇస్తాడట, అమ్మకు అన్నం పెట్టలేనోడు, పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడటం ఇది కెసిఆర్ తీరు అన్నారు.

## నేటితో ముగియనున్న బిసి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల ప్రవేశ దరఖాస్తు గడువు

ఇప్పటివరకు 49వేల దరఖాస్తులు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలోన ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి నేడు(ఆదివారం) తుది గడువు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 261 బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 49వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. పరీక్షను ముందుగా ప్రకటించినట్టుగా ఈ నెల 29న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అదే రోజు నవోదయ పరీక్ష ఉండటంతో బీసీ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు 29న నిర్వహించాల్సిన పరీక్షను వాయిదా వేసి ఈ నెల 30న నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. 261 బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలను చేపట్టనున్నారు.

## నిషేధిత డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

12 గ్రాముల ఎండిఎంఎ, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనం

**హైదరాబాద్ (జీడిమెట్ల), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** జల్సాలకు అలవాటుపడి డ్రగ్స్‌ను రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను నర్సాపూర్ చౌరస్తాలో బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో నిందితుల వివరాలు వెల్లడించారు.
నిషేధిత డ్రగ్స్‌ను రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో బాలానగర్ ఎస్ఓటీ పోలీసు లు నర్సాపూర్ చౌరస్తా, బాలానగర్ రహదారిలో తనఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో యూసుఫ్‌గూడ ప్రాంతానికి చెందిన వల్లపోగు క్రాంతి కుమార్(24), వెలుపూరి దుర్గాప్రసాద్ అనే వ్యక్తులు 12గ్రాముల ఎండీఎంఏ అనే నిషేధిత డ్రగ్స్‌ను రవాణా చేస్తూ పట్టుబడ్డారు. నిందితుల విచారణలో కర్ణాటక, బెంగుళూరు ప్రాంతాల నుంచి ఖరీదు చేసి నగరంలోని వివిధ ప్రాంతాలలో అవసరమైన వారికి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని డ్రగ్స్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

# కంటి వెలుగులో కోటి 8 లక్షల మందికి పరీక్షలు

**17.20 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ**

**7,599 గ్రామ పంచాయతీలు, వార్డుల్లో పరీక్షలు పూర్తి**



**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,08,99,470 మందికి కంటి పరీక్షలు చేశారు. దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి 17,20,200 మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్స్ అందజేశారు. ప్రభుత్వ వైద్యంతో పేద మధ్యతరగతి కుటుంబాలకు వేలాది రూపాయలు ఆదా అవుతున్నాయని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కంటిపరీక్షలు పూర్తి చేసుకున్న వారిలో పురుషులు 51,16,106 మంది ఉన్నారు. స్త్రీలు 57,72,850 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 4075 మంది ఉన్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో 17,20,200 మంది రీడింగ్ గ్లాసులను పంపిణీ చేయగా.. 13,11,858 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ కోసం గుర్తించడం జరిగింది. 78,67,170 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని నిర్ధారణ అయింది. సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు.
ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో నిరంతర పర్యవేక్షణ రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లను సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం లక్ష్యంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించింది. ప్రతి మంగళవారం ఈ కేంద్రాల్లో మహిళలకు పరీక్షలను నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 8 విభాగాల్లో పరీక్షలను చేస్తున్నారు. ప్రాథమిక డయాగ్నస్టిక్,క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, పీఐడీ, పీసీఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మోనోపాజ్ మేనేజ్‌మెంట్, లైగింక వ్యాధులు, శరీర బరువు అంశాలు పరీక్షించనున్నారు. మహిళల్లో ఉన్న పోషకాహార లోపం నివారణకు క్లినిక్‌లో అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తున్నారు. మహిళా క్లినిక్‌ల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, అనుమానితులకు లక్షణాలు ఉన్న వారికి ప్రాథమిక పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ జరిగిన పక్షంలో రిఫర్ చేసి చికిత్స అందించడం కూడా జరుగుతుంది. మహిళా క్లినిక్‌కు వచ్చే పేషంట్ల వివరాలు ప్రత్యేక యాప్‌లో పకడ్బందీగా నమోదు చేస్తున్నారు. ఆరోగ్య మహిళల నుంచి వచ్చే కేసుల కోసం రిఫరల్ ఆసుపత్రులలో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు.

## పశువులకు సమగ్ర బీమా

ఎస్సీ, ఎస్టీలకు ఉచిత ప్రీమియం

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** పశువులకు సమగ్ర బీమా పథకాన్ని అమలు చేయాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసింది. దేశంలోని పశువుల జనాభాలో 1 శాతం కంటే తక్కువ వాటికి బీమా ఉందని, 2022-23లో అది కూడా లేదని తెలిపింది. ఈ కాలంలో ఒక్క పశువుకు కూడా బీమా చేయలేదని, 2021-22లో కేవలం 1,74,061 జంతువులకు బీమా చేసినట్లు కమిటీ తన నివేదికలో పేర్కొంది. పశువుల యజమానులు వాటికి బీమా చేయించుకోవడంలో ఎదుర్కొనే కష్టాలను వెల్లడిస్తూ, బీమా ప్రక్రియను సులభతరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి కమిటీ పలు సూచనలు చేసింది. అంతేకాకుండా పశువుల యజమానుల కోసం యాప్ ఆధారిత లైవ్ స్టాక్ ఇన్సూరెన్స్ సదుపాయాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కూడా అన్వేషించాలని స్పష్టం చేసింది.
పశువులకు సగటు వార్షిక బీమా ప్రీమియం 4.5 శాతం చొప్పున రైతులు భరించ లేనిదిగా ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో కమిటీ సిఫారసుల మేరకు సమగ్ర పశువుల బీమా పథకాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు కేంద్ర పశు సంవర్థక మంత్రిత్వ శాఖకు చెందిన అధికారి ఒకరు వెల్లడించారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పశువుల పెంపకందారులకు ప్రీమియం మినహాయించేందుకు ప్రతిపాదనలు కేంద్రం వద్ద ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న పశువుల బీమా పథకం స్థానంలో సమగ్ర పశువుల బీమా అందుబాటులోకి తీసుకురానుంది.



# కాపడంలో జాగ్రత్తలు అవసరం

**దెబ్బ తగిలినా, తలనొప్పిగా ఉన్నా ఎక్కువగా మన నోటి నుంచి వచ్చే మాట 'కాపడం పెట్టారా' అనే! సందర్భాలను బట్టి, వేడి, చల్లవి ఎంచుకుంటుం టాం. ఆ విషయంలో పొరపాటు చేయ ట్టేదు కదా? నిపుణులేం అంటున్నారో చదివేయండి.**

**పెద్ద గాయాలు..** నొప్పి లాగేస్తుందని వేడి కాపడం పెడుతుంటారు. కానీ.. ఇన్ఫ్లమేషన్‌కు దారితేసే అవకాశాలే ఎక్కువ. ఇలాంటప్పుడు చల్లటి కాపడం మేలు. ఇది వాపుని తగ్గించడమే కాదు ఇన్ఫ్లమేషన్‌నీ దరి చేరనీయదు. గాయం మాని, ఎముకల్లో నొప్పిలా అనిపిస్తే అప్పుడు వేడి కాపడాన్ని ఆశ్రయించొచ్చు.

**ఆర్థరైటిస్..** జాయింట్ల వద్ద నొప్పి, పట్టేసినట్లు అనిపించడం సాధారణమే. దీనికి టబ్‌లో గోరువెచ్చని నీటిని నింపి దానిలో కొద్దిసేపు ఉండటమో.. కాస్త ఎక్కువసేపు స్నానం చేస్తే ఉపశమనం దొరుకుతుంది. మరీ వేడి నీటితో కాపడం, స్నానం రెండూ మంచిది కాదు.

**తలనొప్పి..** ఎంత ఆలస్యంగా పడుకున్నా ఉదయాన్నే నిద్రలేవడం, విరామం లేకుండా పని చేయడం మనలో చాలావరకూ తలనొప్పికి కారణాలు. చల్లని నీటిలో ముంచిన వస్త్రాన్ని తలకు చుట్టండి. నుదురు, కళ్లను కప్పేలా ఉంచి చూడండి. పోటు వస్తున్నట్లుగా ఉండే తలనొప్పికి ఇది చక్కని పరిష్కారం. తలలో నరాలు లాగినట్లుగా, మెడ కూడా నొప్పి అనిపిస్తోంటే వేడి కాపడం ప్రయత్నించొచ్చు.

**బెణికిందా..** పనిహడావుడిలో, నిద్రలో కండరాలు పట్టేయడం, బెణకడం లాంటివి జరగడం మనకు పరిచయమే. అలాంటప్పుడు వాపు కనిపిస్తే మొదట ఐస్‌తో కాపడం పెట్టండి. తగ్గింది అనిపించాక తిరిగి వేడి కాపడం పెడితే కండరాలకు విశ్రాంతి లభిస్తుంది. అయితే మరీ శరీరం మీద భరించలేనంత వేడిని మాత్రం ఉపయోగించొద్దు. నొప్పి భరించలేనట్లుగా ఉంటే ఈ ఇంటి చిట్కా పక్కన పెట్టి వైద్యులను సంప్రదించడం మేలు. ❑

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ..

**'మంచి ఉద్యోగం సాధిస్తే నా ఒక్కదానికే లాభం.. సేవా మార్గంలోకి వెళితే పదిమందికీ సాయపడొచ్చు'.. అని నమ్మింది ఊహా మహంతి. దానికోసం తన భవిష్యత్ పక్కన పెట్టి, తాత, నాన్నలకు సేవా వారసురాలైంది. గిరిజనులు, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఈ పాతికేళ్ల అమ్మాయిని గూర్చి తెలుసుకుందాం..**

తాతగారు మహంతి గణపతిరావు సర్పంచిగా చేశారు. రాజకీయాలు మాని నేరుగా ప్రజలకి సాయపడొచ్చని 1991లో 'రూరల్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ' ప్రారంభించారు. దాని ద్వారా అప్పట్లోనే మా ఊరితోపాటు చుట్టుపక్కల గ్రామాలన్నింటిలో మద్య నిషేధాన్ని సాధించారు. ఆదివాసీల అభివృద్ధికీ కృషి చేశారు. ఆయన తదనంతరం బాధ్యతలను నాన్న సురేష్ మహంతి తీసుకున్నారు., మాది విజయనగరం జిల్లా గరుగుబిల్లి. అమ్మ సుధ, నాకో తుమ్ముడు. లా పూర్తిచేశా. చిన్నప్పట్నుంచీ నాన్న, తాతలను చూసి నేనూ వాళ్ల బాటలోనే నడవాలనుకున్నా. అయిదేళ్లగా మా సంస్థ ద్వారానే సేవలందిస్తున్నా.

గిరిజన గ్రామాల్లో కనీస వసతులూ కరవే ! అక్కడ పర్యటిస్తున్నప్పుడు చిన్నపిల్లలు, ఆడవాళ్ల కోసం ప్రత్యేక కార్యక్రమాలు అవసరం అనిపించింది. బ్యాగు, పుస్తకాలు కొనుక్కొనే స్థోమత లేక పిల్లలు చదువు మానేసేవారు. వారికోసం పుస్తకాలు, కలర్ పెన్సిళ్లే కాదు లంచ్‌బాక్స్, నీళ్ల సీసా వంటి 13 అత్యవసర వస్తువులతో ఏటా 1500 వరకు స్కూల్ బ్యాగులు అందిస్తున్నాం. గ్రామాల్లో సర్వే చేసి, ఆ వస్తువులను నిర్ణయించాం. నెలసరి శుభ్రతపై అవగాహన లేకపోవడం, ఆ సమయంలో ఎంతోమంది అమ్మాయిలు స్కూలు మానేయడం గమనించా. దీంతో అనారోగ్య సమస్యలే కాదు.. చదువులోనూ వెనకబడేవారు. వీటిపై అవగాహనతోపాటు శానిటరీ న్యాప్కిన్లనీ అందిస్తున్నాం. దీంతో విద్యార్థుల హాజరే కాదు. ఉత్తీర్ణులవుతున్న వారి శాతమూ పెరిగింది. కరోనా ఉద్ధృతంగా ఉన్న సమయం లోనూ నిత్యావసర సరకులు, మందులు వంటివి అందించాం. వలసదారులకు వాహనాలూ, బస ఏర్పాటు చేశాం.

**నేర్పించడమే కాదు...** చిన్న సమస్యలకీ ఎవరిని సంప్రదించాలో తెలియదిక్కడి గిరిజనులకు. వాళ్ల అమాయకత్వాన్ని అసరాగా తీసుకొని అక్రమ రవాణా, ఆడపిల్లలను వ్యభిచార గృహాలకు అమ్మేయడం లాంటివీ ఎక్కువే వీటిపైనా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. ఉపాధి లేకపోవడమే అసలు సమస్య కాబట్టి, టైలరింగ్, బ్యూటీ, ఎలక్ట్రీషియన్, సెల్‌ఫోన్ రిపేరింగ్‌ల్లో శిక్షణిప్పిస్తున్నాం. ఉద్యోగ అవకాశాల్నీ చూపిస్తున్నాం. గ్రామాల్లో తిరిగి వారికి అవసరమైన వస్తువులు, మందులు వంటివీ పంపిణీ చేస్తుంటాం. వీటన్నింటికీ విదేశాల నుంచి వచ్చే నిధులే ఆసరా. బాల్య వివాహాలు ఇక్కడ సర్వసాధారణం. అధికారుల సాయంతో ఎన్నింటిని ఆపి ఉంటానో. కానీ.. చెప్పినంత సులువు కాదది. అవతలి వాళ్ల కోపాన్ని తట్టుకుంటూనే నచ్చజెప్పాలి. మొదట్లో భయమేసినా.. ఒకమ్మాయి భవిష్యత్తు ముందు భయం చిన్నదనిపించేది. వాళ్లలో ఒకరిలా కలిసిపోయి చిన్నవయసులో పెళ్లి, గర్భం కారణంగా వచ్చే అనారోగ్యాలను వివరిస్తుంటా. దీంతో వాళ్లూ అర్థం చేసుకుంటారు.





**అలా అన్నవారే......** మొదట్నుంచీ టాపర్‌నే. చదువయ్యాక సేవ చేస్తానంటే 'ప్రాక్టీస్ పెట్టుకోక ఎందుకివన్నీ? ఇంత చదువూ చదివి ఊళ్లు పట్టుకొని తిరుగుతావా' అంటూ చాలామంది ప్రశ్నించారు. కానీ ఇంతమందికి సాయపడుతున్నానన్న ఊహే నాకు సంతృప్తినిస్తుంది. మొదటిసారి గిరిజన పిల్లలకు బ్యాగులిచ్చినప్పుడు పరిగెత్తుకుంటూఏ వచ్చి నన్ను హత్తుకున్నారు. బాల్య వివాహాన్ని తప్పించుకున్న అమ్మాయిలు చూపే కృతజ్ఞత, వాళ్ల అమ్మానాన్నలు 'మీ వల్లే మా అమ్మాయి బాగా చదువుకుంటోంది. ఉద్యోగం చేసుకుంటోంది' అంటోంటే ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఒకప్పుడు నన్ను వారించిన వారే ఇప్పుడు మెచ్చుకుంటున్నారు. కలిసి పని చేస్తున్నారు కూడా. అదీ విజయమేగా! సివిల్స్ సాధింఇ.. సేవలను విస్తృతం చేయాలనుంది. గిరిజన ప్రాంతాలవాళ్లు.. ముఖ్యంగా అమ్మాయిలు వాళ్లకాళ్ల మీద వాళ్లు నిలబడేలా చేయాలన్నది నా కోరిక. ❑

# వ్యాయామనికి కొంత సమయం..

**మనకుండే పనుల్లో సమయం దొరక్క వ్యాయామం** చేసేందుకు జిమ్‌కి వెళ్లడానికి సంకోచిస్తాం. ప్రస్తుతం తీసుకుంటున్న రిఫైన్డ్ ఆహార పదార్థాలు కావచ్చు. వాతావరణం ప్రభావం కావచ్చు చిన్నవయసులోనే ఎన్నో అనారోగ్యా లకు గురవుతున్నాం. ఇంటిల్లిపాది బాధ్యతలు చూసుకునే మనం వీటన్నింటినీ అధిగమించాలంటే ఇంట్లో అయినా సరే కొంత సమయం కేటాయించి వ్యాయామం తప్పనిసరిగా చేయాల్సిందే నంటున్నారు నిపుణులు.



- శరీరం పూర్తిగా సహకరిస్తేనే వ్యాయామం చేయాలని గుర్తుంచుకోండి. ధ్యానంతో మొదలుపెట్టి యోగా, బరువులు ఎత్తడం వంటివి చేయొచ్చు. ప్రారంభంలో మరీ ఎక్కువ సమయం కేటాయించి శరీరం అలిసిపోయేలా మాత్రం వ్యాయామం చేయకూడదు. రోజూ కొంత సమయ పెంచుకుంటూ పోవాలి.
- ప్లాంక్‌లు, పుషప్‌లు శరీరాన్ని ధృఢంగా ఉంచేందుకు బాగా తోడ్పడతాయి. క్రమంగా థైరాయిడ్ సమస్య అదుపులోకి వస్తుంది.
- యోగా, ధ్యానం చేయడం వల్ల శరీరాకృతి చక్కగా ఉంటుంది. రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు తగ్గడమే కాక, నెలసరి సమస్యలు కూడా అదుపులోకి వస్తాయి.
- వ్యాయామాలు చేయటం వల్ల బరువు కూడా తగ్గొచ్చు. రోజూకొంత సమ యం తేలికపాటి బరువులు ఎత్తడం వల్ల కండరాలు దృఢంగా మారతాయి. వీలైతే వాకింగ్‌నూ ఎంచు కోండి. శరీరానికి అలసట కలిగించి హాయిగా నిద్ర పట్టేలా చేస్తుంది. ఒత్తిడి కూడా దరిచేరదు. ❑

## చెలీ చిట్కా

వేపాకులు ఎండబెట్టి కాల్చండి. ఆ బూడిదను మొక్కలపై చల్లండి. ఇలా వారానికోసారి చేస్తే మొక్కలకు కీటకాల బెడద ఉండదు.



# పసిపిల్లలతో ప్రయాణాలలో జాగ్రత్త

**ఒక్క రోజు ఊరెళ్లాలన్నా మోయలేనంత లగేజీ తయారవుతుంది. అలాంటిది పసి పిల్లల్ని వెంటపెట్టుకెళ్లాలంటే బ్యాగుల కొద్దీ లగేజీ సర్దుకోవాల్సిందే! ఈ క్రమంలో వారికి అవసరం ఉన్నవే కాదు. అవసరం లేనివీ ముందు జాగ్రత్తగా బ్యాగులో పెట్టుకోవాల్సి వస్తుంది. ఇక పసిపిల్లతో ప్రయాణాలంటే చాలామంది తల్లులు అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రమంలో అత్యవసరం కాకపోతే ప్రయాణాలు మానుకునే వారూ లేకపోలేదు. అయితే కొన్ని సింపుల్ చిట్కాలు పాటించడం వల్ల పసి పిల్లలతో ప్రయాణాల్ని సౌకర్య వంతంగా ఆస్వాదించచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..**



- పసి పిల్లల్ని వెంట తీసుకెళ్తున్నప్పుడు ఒకటి లేదా రెండు జతల దుస్తులు అదనంగా బ్యాగులో పెట్టుకోవడం మంచిది అలాగే అన్నీ లగేజీ బ్యాగులో పర్దేయ కుండా.. ఒక జత మీకు అందుబాటులో ఉండేలా హ్యాండ్‌బ్యాగ్‌లో ఉంచుకుంటే వెంటనే మార్చడానిక వీలుగా ఉంటుంది.
- దుస్తులతో పాటు డైపర్లు, వైప్స్, చర్మ సంరక్షణ ఉత్పత్తులు.. తీసుకెళ్లడమూ మర్చిఓవద్దు. దూర ప్రయాణాలైతే క్లాత్ డైపర్లు వాడడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. ఎందు కంటే ఇవి ఎక్కువ తేమను పీల్చుకొని ఎక్కువ సమయం పాటు పొడిదనాన్ని అందిస్తాయి. అలాగే సౌకర్యవంతంగానూ ఉంటాయి.
- కొంతమంది అవసరం ఉన్నా లేకపోయినా.. పిల్లల ఆట వస్తువులన్నీ బ్యాగులో సర్దుతుంటారు. దానివల్ల లగేజీ బరువు తడిసి మోపెడవుతుంది. కాబట్టి ఈ బరువు తగ్గించుకోవాలంటే పిల్లలు ఎక్కువగా ఆడుకునే రెండు మూడు ఆట వస్తువుల్ని తీసుకెళ్లడం మంచిది.
- లాంగ్ డ్రైవ్స్‌కి వెళ్లే వారు. మధ్యమధ్యలో వాహనాన్ని ఆపి.. బేబీకి ఆహారం తినిపించడం, నిర్ణీత వ్యవధుల్లో డైపర్లు మార్చడం వంటివి చేయాలి. అలాగే పచ్చటి ప్రదేశాలున్న చోట కాసేపు సమయం గడిపితే మనసుకు ఆహ్లాదంగానూ ఉంటుంది.
- కొంతమంది తల్లులు బహిరంగ ప్రదేశాలో పాలివ్వడానికి వెనకాడుతుంటారు. ఇలాంటివారు నర్సింగ్ ప్యాడ్స్, నర్సింగ్ కవర్స్-అప్స్ వెంట తీసుకెళ్తే సౌకర్యంగా ఉంటుంది. అలాగే బాటిల్ ఫీడింగ్ తీసుకునే పిల్లల కోసం అదనంగా పాల బాటిళ్లు, వేడి నీళ్లు, ఫార్ములా.. వంటివి తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి. ఘనాహారం తినే పిల్లల కోసం తినడానికి సిద్ధంగా ఉన్న పదార్థాల్ని/మిక్స్‌లను తీసుకెళ్లడం మంచిది.
- వాతావరణ మార్పులు పిల్లలపై త్వరగా ప్రభావం చూపుతాయి. కొంతమంది చిన్నారులకు నీళ్ల మార్పిడి వల్ల జలుబు, దగ్గు.. వంటివి తలెత్తచ్చు. కాబట్టి పిల్లలకు సంబంధించిన మందులు టానిక్స్, వెంటే ఉంచుకోవాలి. తద్వారా వెళ్లిన చోట ఇబ్బంది పడాల్సి అవసరం రాదు.
- కొంతమంది బేబీ స్ట్రోలర్, బేబీ క్యారియర్.. వంటివి తీసుకెళ్లడం అనవసరం అనుకుంటారు. కానీ ప్రయాణాల్లో రవాణా కోసం వేచి చూడాల్సి వస్తే.. పాపాయిని ఎత్తుకోవడానికి ఇవి సౌకర్యవంతంగా ఉంటాయి. కాబట్టి బరువు అనుకోకుండా వీటిని వెంట పెట్టుకెళ్లడమే మంచిది.
- చిన్నపిల్లలతో హాడావిడి ప్రయాణాలు వద్దు. అది విమానమైనా, రైలైనా, బస్సైనా సరే. నిర్ణీత సమయానికంటే ముందే ఎయిర్‌పోర్ట్/ రైల్వే స్టేషన్, బస్టాండ్‌కు చేరుకోవడం మంచిది. అలాగే దిగేటప్పుడు కూడా అలర్ట్ ఉండాలి.
- పిల్లలతో ప్రయాణించినప్పుడు ముందు సీట్లను, అది కూడా కిటికీ ఉన్న సీట్లను ఎంచుకోవడం మంచిది. తద్వారా అక్కడ కాస్త ఖాళీ ప్రదేశం ఎక్కువగా ఉంటుంది. వెంట తీసుకెళ్లిన బేబీ సీట్స్/ స్ట్రోలర్‌ని అక్కడ ఫిక్స్ చేస్తే.. ఇటు మీకు, అటు వారికి సౌకర్యవంతంగా ఉంటుంది.
- ప్రయాణాల్లో పిల్లల్ని తోటి ప్రయాణికులకు అప్పగించడం, ఒంటరిగా వదిలిపెట్టి వాష్‌రూమ్‌కి వెళ్లడం సరికాదు. కాబట్టి చిన్నపిల్లల్ని వెంటపెట్టుకొని ఊర్లకు వెళ్లేవారు.. ఒంటరిగా కాకుండా, భాగస్వామిని లేదంటే ఇతర కుటుంబ సభ్యుల్ని వెంట తీసుకెళ్లడం మంచిది.
- పసి పిల్లలతో కలిసి వెకేషన్లకు వెళ్లాలనుకునే వారు. చిన్నారులకు సౌకర్యవంతంగా ఉండే ప్రదేశాల్ని ఎంచుకోవడం మంచిది. ఈ క్రమంలో బాగా వేడిగా లేదంటే బాగా చల్లగా ఉంటే లొకేషన్స్ కాకుండా సాధారణ ఉష్ణోగ్రతలుండే ప్రదేశాల్ని ఎంఉకోవాలి. అలాగే కొంతమంది పిల్లలకు బీచ్ వాతావరణం కూడా పడకపోవచ్చు. ❑

# వారి గురించి ప్రార్థించు చాలు..

## అంతర్వాణి

'నా నీతికి ఆధారమగు దేవా, నేను మొఱ్ఱపెట్టునప్పుడు నాకుత్తరమిమ్ము, ఇరుకులో నాకు విశాలత కలుగజేసినవాడవు నీవే నన్ను కరుణించి నా ప్రార్థన నంగీకరింపుము' (కీర్తన 4:1). దావీదు రాజుకు తనకు ఎదురవుతున్న సమస్యల్లో తన బలాన్ని, సైనికుల బలాన్ని ఆశ్రయించకుండా దేవుడి శక్తిని ఆశ్రయిస్తున్నాడు. దేవుడికే తన బాధను వ్యక్తం చేసుకున్నాడు. అవును దావీదుకు దేవుడిపై అపారమైన నమ్మకం, విశ్వాసం ఉంది కాబట్టే తన ప్రతికూల పరిస్థితుల్లో దేవుడి బలాన్నే నమ్ముకున్నాడు. ఆయనపై విశ్వాసంతో తన శత్రువులతో పోరాడకుండా, వారినుంచి తప్పించుకుని పారిపోయేందుకు ప్రయత్నించేవాడు. వారి కీడుకు ప్రతికీడు తలపెట్టకుండా దేవుడే వారిని శిక్షించాలని ప్రభువును వేడుకున్నాడు. తనపై వస్తున్న నిందల్లోను, తన అనారోగ్య పరిస్థితుల్లోనూ ప్రభువు కృప, దయను ఆధారం చేసుకుని, ప్రార్థించాడు. ఇదే విధంగా మన ఆధ్యాత్మిక జీవితం కూడా ఉండాలి. మనపై ఎవరైనా దాడికి దిగినా, లేక మనపై నిందల్ని వేసినా, హింసించినా, అవమానించినా చాలా త్వరగా రియాక్ట్ అవుతాం. వారిపై ప్రతీకారాన్ని తీర్చు కునేందుకు ప్రయత్నిస్తాం. కానీ పరిశుద్ధాత్మ దేవుడు మాత్రం వారిని క్షమించమని, దాని గురించి ఆలోచించ వద్దని, వారి సంగతి నేను చూసుకుంటాను, అది నాపని నువ్వు, విశ్వాసంతో నన్ను వెంబడించు' అని ప్రేరేపిస్తుంటాడు. యోబు కూడా తనను అవమానించిన తన స్నేహితుల గురించి దేవుడి సన్నిధిలో ప్రార్థించాడు. తద్వారా రెండింతల మేలును పొందాడు. కాబట్టి మనల్ని అవమానించేవారు లేదా ఇబ్బంది పెట్టేవారు ఎవరైనా వారిని క్షమించమని వేడుకుంటూ, వారి రక్షణ గురించి ఓపిగ్గా ప్రార్థించడమే అసలైన భక్తిజీవితం. దేవుడు మనకు అట్టి కృపను అనుగ్రహించుగాక.



**-పి.వాణిపుష్ప**

# పొట్టుతో వంట రుచులు

**పీలర్‌తో చకచకా తొక్క తీసేసి చెత్తబుట్టలో వేసేయకండి. మాలోనూ ఎంతో టాలెంట్ ఉంది' అంటున్నారు కూరగాయలు, పండ్ల తొక్కలు. అవును నిజమే మనం పారేసే తొక్కల్లో విటమిన్లు, మినరళ్లు ఉంటాయి. వీటితో టీ, సాస్, చిప్స్, చట్నీ.. మరెన్నో రుచికరమైన వంటకాలు చేసుకోవచ్చు.**

## బీరకాయ పొట్టు చట్నీ

**కావాల్సినవి :** బీరకాయ పొట్టు-పెద్ద కప్పు, నువ్వులు, చింతపండు గుజ్జు, నూనె-రెండు చెంచాల చొప్పున, పచ్చిమిరపకాయలు-నాలుగైదు, వెల్లుల్లి రెబ్బలు-ఏడెనిమిది, తాలింపు దినుసులు- అర చెంచా, ఎండుమిర్చి-రెండు, ఉప్పు-సరిపడా.

**తయారీ :** పొయ్యిమీద బాండీ పెట్టి నువ్వులను చిన్న మంటపై వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో నూనెవేసి వేడయ్యాక శుభ్రం చేసిన బీరకాయ పొట్టును వేసి రెండు, మూడు నిమిషాలు వేయించాలి. మొదట నువ్వులను పొడి చేసుకోవాలి. ఆపై చల్లారిన బీరకాయ పొట్టు, పచ్చిమిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు, చింతపండు గుజ్జు, తగినంత ఉప్పు జత చేసి మెత్తగా చేసుకోవాలి. పొయ్యి మీద కడాయి పెట్టి నూనె వేసి తాలింపు గింజలు, ఎండు మిరపకాయలు వేసి వేయించాలి. ఈ పోపును చట్నీలో కలిపిగతే సరి. అంతే కారంకారంగా, రుచికరమైన బీరకాయ పొట్టు చట్నీ సిద్ధం. దీన్ని దోశలు, చపాతీలతోపాటు అన న్నంలో కూడా కలిపి తినొచ్చు. సొరకాయ, క్యారెట్, కీరా తొక్కలతో కూడా ఇలా చేసుకోవచ్చు.



## సొరకాయ పొట్టు వేపుడు

**కావాల్సినవి :** సొరకాయ పొట్టు-కప్పు, ఉల్లిపాయలు-రెండు (చిన్న ముక్కలుగా), పచ్చిమిరప కాయల తరుగు-రెండు పెద్ద చెం చాలు, ఉప్పు-తగినంత, కరివేపాకు రెబ్బలు-రెండు, జీలకర్ర, ఆవాలు-అరచెంచా, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-చిటికెడు, వేయిం చిన పల్లీలు-పావు కప్పు, నూనె-రెండు పెద్ద చెంచాలు.

**తయారీ :** పొయ్యి వెలిగించి పాన్ పెట్టాలి. నూనె వేసి వేడయ్యాక జీలకర్ర, ఆవాలు వేసి, వేగాక పచ్చిమిర్చి తరుగు వేసి వేయించాలి. ఇప్పుడు ఉల్లిపాయ ముక్కలను వేయాలి. ఇవి లేత గోధుమ రంగులోకి మారిన తర్వాత అల్లం వెల్లుల్లి ముద్ద వేసి మరోసారి కలపాలి. ఇప్పుడు సొరకాయ పొట్టు, పసుపు, కరివేపాకును వేసి వేయించాలి. ఈ కూరను కలుపుతూనే ఉండాలి. పొట్టు మొత్తం పూర్తిగా వేగిన తర్వాత పల్లీలు వేసుకోవాలి. చివరగా ఉప్పు వేసి రుచి చూడాలి. బీరకాయ పొట్టుతో కూడా ఇలా చేసుకోవచ్చు.





## క్యారెట్ పీల్ సాస్

**కావాల్సినవి :** క్యారెట్ తొక్కలు-రెండు కప్పులు, వేయించిన వాల్‌నట్స్, చీజ్-పావు కప్పు చొప్పున, వెల్లుల్లి రెబ్బలు-రెండు, ఉప్పు, మిరియాల పొడి-చిటికెడు చొప్పున, ఆలివ్ నూనె-పావుకప్పు. **తయారీ :** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ బ్లెండర్‌లో వేసి కాస్త బరకగా బ్లెండ్ చేసుకోవాలి. ఆలివ్‌నూనె పోసి మరోసారి బ్లెండ్ చేసి మెత్తగా చేసుకోవాలి. ఈ సాస్‌ను శాండ్‌విచ్‌లపై రాసుకోవచ్చు. పాస్తా తయారీలోనూ వాడుకోవచ్చు.



## వాటర్‌మెలన్ రిండ్ దోశ

**కావసినవి :** పుచ్చకాయ తొక్కల తరుగు-అరకప్పు, బియ్యప్పిండి, రవ్వ-పావు చొప్పున, శనగపిండి-చెంచా, నీళ్లు-అరకప్పు, ఉప్పు, నూనె-తగినంత. తయారీ : నూనె తప్ప పై పదార్థాలన్నింటినీ మిక్సీ జార్‌లో వేసి మెత్తగా అయ్యేలా చేయాలి. కావాలనుకుంటే మరిన్ని నీళ్లు పోసుకోవచ్చు. ఇప్పుడిది దోశ పిండిలా తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని ఓ ఇరవై నిమిషాలు పక్కన పెట్టాలి. పొయ్యి మీద పెనం పెట్టి వేడయ్యాక నూనె రాసి ఈ పిండతో దోశలను వేసి రెండు వైపులా చక్కగా కాల్చుకోవాలి. కొబ్బరి చట్నీతో తింటే బాగుంటాయి.



## యాపిల్ పీల్ చిప్స్

**కావాల్సినవి :** యాపిల్ తొక్కలు - కప్పు, చక్కెర-మూడు చెంచాలు, దాల్చిన చెక్క పొడి-చెంచా.

**తయారీ :** బేకింగ్ ట్రేలో పర్చ్‌మెంట్ కాగితం వేసి దానిపై యాపిల్ తొక్కలను పరవాలి. దీనిపై చక్కెర, దాల్చిన చెక్క పొడి మిశ్రమం వేసి తొక్కలన్నింటికీ బాగా పట్టేలా కలపాలి. అవెన్‌ను 150 డిగ్రీల సెల్సియస్‌లో ప్రీహీట్ చేసుకోవాలి. ఆ తర్వాత తొక్కలను ట్రే మొత్తం పరిచి అవెన్‌ఓ అదే ఉష్ణోగ్రత వద్ద అరగంట బేక్ చేయాలి. అంతే యమ్మీ యమ్మీ యాపిల్ పీల్ చిప్స్ రెడీ. క్యారెట్, చిలగడ దుంప, ఆలూ, కమలాపండు తొక్కలతోనూ చిప్స్ చేసుకోవచ్చు. అయితే తయారీ విధానం దీంతో పోలిస్తే కాస్త భిన న్నంగా ఉంటుంది.

**లాభాలు...** కొన్ని కూరగాయలు, పండ్ల తొక్కల్లో పోషకాలు అధిక మోతాదులో ఉంటాయి. ఇన్ని పోషక విలువ లున్న ఈ తొక్కలను వృథాగా పారేయకుండా వాటితో సూపులు, రైతా, పచ్చళ్లు, కూరలు, టీలు తయారుచేసు కోవచ్చు. ఈ తొక్కలను శుభ్రం చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచి అవసరమైనప్పుడు వాడుకోవచ్చు. 1. క్యారెట్ పొట్టు, ఆలూ తొక్క, కొత్తిమీర, తోటకూర కాడలను బ్రోత్, స్టాక్‌లలో ఉపయోగించొచ్చు. 2. యాపిల్, పొటాటో తొక్కతో చిప్స్ చేసుకోవచ్చు. 3.యాపిల్ తొక్కతో జామ్‌లు, క్యాండీలు, టీలు,చిప్స్ తయారుచేయొచ్చు. ❑

# గ్యాంగ్‌స్టర్ అతీక్‌అహ్మద్ హత్య

## ఆస్పత్రికి తీసుకెళ్తుండగా ఆగంతకుల కాల్పులు

## అతడి సోదరుడు అష్రఫ్ కూడా హతం

## ముగ్గురు షూటర్ల అరెస్ట్



**లక్నో, ఏప్రిల్ 15:** ఉత్తర్‌ప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఉమేశ్‌పాల్ హత్య కేసులో నిందితుడు గ్యాంగ్‌స్టర్ అతీక్‌అహ్మద్ హత్యకు గురయ్యాడు. అతీక్‌తోపాటు అతని సోదరుడు అష్రఫ్‌ను కూడా ఆగంతకులు కాల్చి చంపారు. జైలు నుంచి మెడికల్ చెకప్ కోసం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా..గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం ఈ సంఘటన జరిగింది. కాల్పులు జరిపిన ముగ్గురు షూటర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో మాన్‌సింగ్ అనే పోలీస్ కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అతీక్ కుమారుడు అసద్‌ను గురువారం పోలీసులు ఎన్‌కౌంటర్‌లో హతమార్చిన విషయం తెలిసిందే. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో అతీక్ అహ్మద్ కుమారుడు అసద్‌తోపాటు అతీక్ అనుచరుడు గుల్హామ్ కూడా హతమయ్యాడు. ఝాన్సీలో రాష్ట్ర స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టిఎఫ్) పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో వారిద్దరూ హతమయ్యారు. ఆ సమయంలో అతీక్ అహ్మద్‌ను ప్రయాగ్‌రాజ్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు.

# మోడీకి వెయ్యి కోట్లు ఇచ్చానంటే ఆయన్ను అరెస్టు చేస్తారా?

## ● ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ సమన్లు జారీ చేయడంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. అవకతవకలకు పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లేకపోయినా దర్యాప్తు సంస్థలు కోర్టుల్లో అబద్దాలు చెప్తున్నా యని, అరెస్టు చేసినవారిని హింసిస్తున్నాయని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాని మోడీ, బిజెపిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ రాజకీయ ప్రత్యర్థుల గొంతు నొక్కేందుకు దర్యాప్తు సంస్థలను అసాధారణ స్థాయిలో వినియోగిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కోర్టుకు సమర్పించే ప్రమాణ పత్రాల్లో దర్యాప్తు సంస్థలు అబద్దాలు వినిపిస్తున్నాయి. 14 ఫోన్లను ధ్వంసం చేశామని చెప్పాయి. చేయని నేరాన్ని అంగీకరించేలా అనుమానితులపై తీవ్ర బెదిరింపులకు దిగుతున్నాయి. రేపు నీ కుమార్తె కళాశాలకు ఎలా వస్తుందో చూస్తా అంటూ బెదిరిస్తున్నాయి. వారు చెపుతున్న మద్యం పాలసీ నుంచి మనీష్ సిసోడియా లబ్ధి పొందారంటున్నారు. నెలల తరబడి విచారణ జరుపుతున్నా ఇంతవరకు ఎలాంటి అవకతవకలను గుర్తించలేదు. వారు సోదాల్లో ఎలాంటి సొమ్మును గుర్తించనప్పుడు గోవా ఎన్నికల ప్రచారంలో దానిని వియోగించారని ఎలా చెప్పారు? దానికి ఆధారం ఏమిటి? మేం ప్రతి చెల్లింపుకు చెక్ రూపంలో చేశాం. ఎలాంటి ఆధారం లేకుండా సెప్టెంబర్ 17న రాత్రి ప్రధాని మోడీకి నేను రూ.వెయ్యి కోట్లు ఇచ్చా అని చెప్తా. అప్పుడు మీరు ప్రధానిని అరెస్టు చేస్తారా? అని కేజ్రీవాల్ ఘాటుగా ప్రశ్నించారు. ఈ మద్యం పాలసీనే పంజాబ్‌లో అమలు చేస్తున్నాం. దానివల్ల ఆదాయంలో 50 శాతం పెరుగుదల కనిపించింది. ఇది ఒక పారదర్శక, గేమ్ ఛేంజింగ్ పాలసీ అని కేజ్రీవాల్ అన్నారు. అలాగే తాను రేపు విచారణకు హాజరవుతానని చెప్పారు. వారు నన్ను పిలిచారు. నేను తప్పక వెళతాను. కేజ్రీవాల్ అవినీతిపరుడైతే ఈ ప్రపంచంలో నిజాయతీపరుడెవరూ ఉండరు. నన్ను అరెస్టు చేయాలని సిబిఐకి బిజెపి ఆదేశాలు ఇస్తే సిబిఐ వాటిని తప్పకుండా పాటిస్తుంది అని వ్యాఖ్యానించారు. కోర్టుల్లో తప్పుడు ఆధారాలు సమర్పిస్తున్నందుకు సిబిఐ, ఇడిపై తగిన కేసులు పెడతామని ట్వీట్ చేశారు. మద్యం విధాన కుంభకోణంలో ప్రధాన సూత్రధారి కేజ్రీవాలేనని తాము మొదటి నుంచి చెప్తున్నామంటూ సమన్ల అనంతరం బిజెపి స్పందించింది. ఇప్పటికే ఆప్ అగ్రనేతలు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ జైల్లో ఉండటాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో కేజ్రీవాల్ జైల్లో వారితో చేరతారంటూ వ్యాఖ్యలు చేసింది. మేము మిమ్మల్ని అయిదు ప్రశ్నలు అడిగాం. వాటికి మీరు ఎందుకు సమాధానం ఇవ్వలేదు. ఒక కల్పిత మద్యం విధానం కింద కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడానికి బిజెపి కుట్ర పన్నుతోందని ఆప్ మండిపడింది. కమలం పార్టీ ఎన్నిక పన్నాగాలు పన్నినా అవినీతికి వ్యతిరేకంగా తమ పోరాటం ఆగదని స్పష్టం చేసింది.

# మే 16న అగ్రికల్చర్ ఆఫీసర్ పరీక్ష

## జూన్ 28న ఎఎంవిఐ పరీక్ష

## 5 పరీక్షల తేదీలను రీషెడ్యూల్ చేసిన టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షల పేపర్ లేకేజీతో కొన్ని పరీక్షలను రద్దు చేయగా.. మరికొన్ని పరీక్షలను వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితేత వాయిదా వేసిన పరీక్షలకు సంబంధించి గతంలో ప్రకటించిన తేదిలు కాకుండా పరీక్షల తేదిలను రీషెడ్యూల్ చేసి ఇందుకు సంబంధించిన తేదిలను శనివారం ప్రకటించింది. అందులో భాగంగా నోటిఫికేషన్ నంబర్ 27-2022 అగ్రికల్చర్ ఆఫీసర్ పరీక్షను ఏప్రిల్ 25న నిర్వహించాల్సి ఉండగా.. కొత్తగా మే 16న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటించింది. దాంతోపాటు మరో 4 పరీక్షలకు సంబంధించిన తేదిలను ప్రకటించింది. నోటిపికేషన్ నంబర్ 31-2022 అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ పరీక్షను గతంలో ఏప్రిల్ 23న నిర్వహిస్తామని ప్రకటించగా.. ఇప్పుడు జూన్ 28న నిర్వహించనున్నారు. గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లోని గెజిటెడ్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ నంబర్ 17-2022ను గతంలో ఏప్రిల్ 26, 27 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహించాలని ప్రకటించగా.. కొత్తగా జులై 18, 19 తేదిల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఇదే శాఖలోని నాన్ గెజిటెడ్ పోస్టుల కోసం నోటిఫికేషన్ నంబర్ 18-2022ను జారీ చేయగా.. ఈ పరీక్షను గతంలో మే 15, 16 తేదిల్లో నిర్వహించాలని ప్రకటించగా.. కొత్తగా జులై 20, 21 తేదిల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లోని డ్రగ్ ఇన్స్‌పెక్టర్ పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 21-2022ను గతంలో మే 7న నిర్వహించాలని ప్రకటించగా.. ఇప్పుడు మే 19న రెండు సెషన్‌లలో గతంలో ప్రకటించినట్టుగా ఓఎంఆర్ పద్ధతిలో కాకుండా సీబీఆర్‌టీ పద్ధతిలో పరీక్షను నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది.

# వివేకానందరెడ్డి హత్య కేసులో

# ఆధారాలు చెరిపేసేందుకు యత్నించిన ఉదయ్‌కుమార్‌రెడ్డి

## ● రిమాండు రిపోర్టులో సిబిఐ వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అరెస్టు చేసిన కడప ఎంపి అ వినాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు గజ్జల ఉదయ్‌కుమార్ రెడ్డి రిమాండు రిపోర్టులో కీలక విషయాలు వెలుగు చూశాయి. వివేకా హత్య కేసులో ఉదయ్‌కుమార్ రెడ్డి ఆధా రాలను చెరిపేసేందుకు యత్నించాడని సిబిఐ తన రిమాండు రిపోర్టులో పేర్కొంది. ఉదయ్‌కుమార్ రెడ్డిని శుక్రవారం నాడు సిబిఐ అధికారులు పులివెందులలో అరెస్టు చేసి వెంటనే భద్రత మధ్య హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి సిబిఐ కోర్టులో హాజరు పరచడం తెలిసిందే. అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఉదయ్‌కుమార్ రెడ్డి ని రెండు వారాల రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించడం విదితమే. కాగా ఉదయ్‌కుమార్ రెడ్డి రిమాండు రిపోర్టును సిబిఐ అధికారులు శనివారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు సమర్పించారు. వివేకానంద రెడ్డి హత్య జరిగిన రోజున తెల్లలవారుజామున నాలుగు గంటలకు ఉదయ్‌కుమార్ రెడ్డి తన ఇంట్లో నుంచి బ యటకు వెళ్లాడని, ఆ రోజంతా అతను ఎంపి అవినాష్ రెడ్డి ఇంట్లోనే వున్నాడని సిబిఐ రిమాండు రిమాండు రిపోర్టులో తెలిపింది. ఉదయ్‌కుమార్ రెడ్డితో పాటు శివశ ంకర్ రెడ్డి కూడా ఎంపి ఇంట్లోనే వున్నాడని, వివేకా హత్య జరిగిన విషయం తెలిసిన వెంటనే ఉదయ్‌కుమార్ రెడ్డితో పాటు శివశంకర్ రెడ్డిలు ఘటనా స్థలంలో ఆధా రాలను చెరిపేసేందుకు యత్నించారని ఆ రిమాండు రిపోర్టులో వుంది. వివేకా హత్యపై శివప్రకాష్ అనే వ్యక్తి ఫోన్ చేసి సమాచారం అందించాడని సిబిఐ తన రిమాం డు రిపోర్టులో తెలిపింది. వివేకా హత్య తరువాత ఉదయ్‌కుమార్ రెడ్డితో పాటు శివశంకర్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డిలు కలిసి ఘటనా స్థలంలో సా క్ష్యాలు చెరిపేశారనడానికి ఆధారాలు వున్నాయని సిబిఐ వెల్లడించింది. వివేకా హత్య జరిగిన రోజున ఎంపి అవినాష్ రెడ్డి ఇంట్లోనే ఉదయ్ కుమార్ రెడ్డితో పాటు శివశంకర్ రెడ్డిలు వున్నట్లు గూగుల్ టేక్ అవుట్ ద్వారా గుర్తించామని, అనంతరం అందరు కలిసి వివేకా ఇంటికి వెళ్లినట్లు ఆధారాలు వున్నాయని సిబిఐ తన రిమాండు రిపోర్టులో తెలిపింది. కాగా విచారణలో ఉదయ్‌కుమార్ రెడ్డి సహకరించలేదని, పారిపోయే ఉద్దేశం వుండడం వల్లే ముందస్తుగా అతన్ని అరెస్టు చేశామని, ఈ కేసు విచారణ ఇంకా సాగుతోందని సిబిఐ వెల్లడించింది.

# ముఖ్యమంత్రి కెసిఆర్‌కు

# తమిళనాడు సిఎం స్టాలిన్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి రోజున 125 అడుగుల ఎత్తులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన కెసిఆర్‌ను స్టాలిన్ అభినందనలు తెలిపారు. అంబేడ్కర్ విగ్రహాన్ని అటు బుద్ధ విగ్రహానికి,ఇటు తెలంగాణ నూతన సచివాలాయానికి మధ్య ఏర్పాటు చేయడం అద్భుతమని స్టాలిన్ ప్రశంసించారు. హుస్సేన్ సాగర్ తీరాన 125 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన బిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రకాశ్ అంబేడ్కర్‌తో కలిసి సిఎం కెసిఆర్ శుక్రవారం ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ నలు మూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన దళిత నాయకులు,ప్రజలు హాజరయ్యారు.

# పరువునష్టం కేసులో రాహుల్‌కు ఉపశమనం!



**ముంబయి, ఏప్రిల్ 15:** మహారాష్ట్రలో నమోదైన ఓ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. విచారణ క్రమంలో ప్రత్యక్ష హాజరు నుంచి కోర్టు ఆయనకు శాశ్వత మినహాయింపు ఇచ్చింది. తన న్యాయవాది ద్వారా రాహుల్ ఈ మేరకు దాఖలు చేసిన దరఖాస్తును పరిశీలించిన భివండీ ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ లక్ష్మీకాంత్ సి వాడికర్ శాశ్వత మినహాయింపుకు రాహుల్ అర్హుడని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జూన్ 3న ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను నమోదు చేస్తామని తెలిపారు. మహాత్మా గాంధీ హత్యకు ఆర్‌ఎస్‌ఎస్‌కు ముడిపెడుతూ రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు చేశారని, ఇది ఆర్‌ఎస్‌ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉందని పేర్కొంటూ 2014 ఓ సంఘ్ కార్యకర్త భివండీ మెజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ క్రమంలో 2018 జూన్‌లో రాహుల్ గాంధీ కోర్టుకు సైతం హాజరయ్యారు. అయితే తాను ఢిల్లీవాసినని, పార్టీ కార్యక్రమాలకు తోడు ఎంపిగా తన నియోజకవర్గంలో పర్యటనలు చేయాల్సి ఉంటుందని చెబుతూ కోర్టులో హాజరు నుంచి రాహుల్ గతేడాది మినహాయింపు కోరారు. బదులుగా తన న్యాయవాదిని అనుమతించాలని అభ్యర్థించారు. ఈ క్రమంలోనే కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు నిందితుడికి కోర్టులో హాజరు నుంచి మిన హాయింపు ఉం టుంది అని ఉత్తర్వుల్లో పేర్కొం ది. విచారణ తేదీల్లో రాహుల్ న్యాయవాది క్రమం తప్పకుండా, సరైన సమయానికి కోర్టు ముందు హాజరు కావాలని, న్యాయస్థానం ఆదేశించినప్పుడు నిందితుడు రావాలని షరతులు విధించింది. ఇదిలా ఉండగా వేరే ఓ పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు రాహుల్‌కు ఇటీవల రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన ఎంపిగా అనర్హత వేటుకు గురయ్యారు.

# ఉపాధి హామీ పథకాన్ని

# నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

## దాన్ని వ్యవసాయానికి అనుసంధానించాలి


## కేంద్రానికి పోస్టుకార్డు రాసిన మంత్రి హరీశ్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. అందువల్లనే బడ్జెట్‌లో రూ.30వేల కోట్లు కోత విధించారని విమర్శించారు. ఈ మేరకు ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి మంత్రి పోస్ట్ కార్డు ద్వారా విజ్ఞప్తి చేశారు. అందులో ఉపాధి హామీ కూలీల సమస్యలను వివరించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేపట్టిన పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో ఉపాధిహామీపై కేంద్రానికి మంత్రి పోస్టుకార్డు రాశారు. కూలీలకు పనిదినాలు తగ్గడంతో పాటు రోజుకు 257 రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ చట్టంలో ఉన్నప్పటికీ... వంద రూపాయలు కూడా వేతనం రావడం లేదని అన్నారు. పని ప్రదేశాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించడం లేదన్న హరీశ్‌రావు కనీస వేతన చట్ట ప్రకారం ఎనిమిది గంటలు పని చేసిన కూలీకి 480 రూపాయలు ఇవ్వాలని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలతో కూలీలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి ఆక్షేపించారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించాలని సిఎం కెసిఆర్ గతంలోనే అసెంబ్లీలో తీర్మానం చేశారని గుర్తు చేశారు. వ్యవసాయాన్ని అనుసంధానిస్తే రైతులకు కూలీ గిట్టుబాటు అవుతుందన్న మంత్రి... ప్రతి ఎకరాకు నిర్ణీత టోకెన్లు,కనీసం వంద రోజులు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మొదలు ఏపీఓల వరకు ఉపాధిహామీ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని హరీశ్‌రావు పోస్టుకార్డులో రాశారు.

# 53,270కి పెరిగిన కరోనా క్రియాశీల కేసులు

## ఒక్క రోజులో 10,753 కొత్త కేసులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** భారత్‌లో కొత్తకరోనాకేసులు పదివేలకుపైబడి ప్రతిరోజు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గడచిన 24 గంటల్లో 10,753 కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. దీనితో క్రియాశీలకేసులు అరలక్ష దాటేసాయి. 53,720కి చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. కాగా 21 మంది చనిపోయారు. దీనితో మొత్తం మృతుల సంఖ్య 5,31,091కి పెరిగింది. ఒక్కఢిల్లీలోనే ఆరుగురు మృతిచెందారు. గత 24 గంటల్లో 6628 మంది రికవరీకాగా మొత్తంకోలుకున్నవారిసంఖ్య 4.42 కోట్లకుపెరిగింది. కొవిడ్ రికవరీరేటు 98.69 శాతంగా ఉంది. మరణాల రేటు 1.19శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 6.78శాతంగా ఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 4.49శాతంగా ఉంది. గత 24 గంటల్లో 397 వ్యాక్సిన్‌డోసులు వేసామని ప్రకటించిన కేంద్రం ఇప్పటివరకూ 220.66 కోట్ల టీకాడోసులు వేసినట్లు వెల్లడించింది. ఇప్పటివరకూ 92.38 కోట్ల పరీక్షలునిర్వహించారు. గత 24 గంటల్లో 1,58,625 పరీక్షలునిర్వహిస్తే 10,720 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వెల్లడించింది.

# యువ వ్యాపారవేత్తలు ఒరిజనల్‌గా ఉండండి

## తెలంగాణలోని ఎకోసిస్టమ్‌ను వినియోగించుకోండి

## హెల్త్‌కేర్ రంగాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకురండి

## ఇంక్యుబేటర్ స్టార్టప్ ఛాలెంజ్ గ్రాండ్ ఫినాలేలో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** ఓటమిని చూసి డీలా పడకూడదని, మార్కెట్‌లోకి విజయవంతమైన వ్యవస్థాపకులుగా రావాలంటే ఒరిజనల్‌గా ఉండాలని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు యువ వ్యాపారవేత్తలకు సూచించారు. శనివారం సాయంత్రం ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్క్యుబేటర్ స్టార్టప్ ఛాలెంజ్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఐ కేర్ రంగంలో కొత్త సాంకేతికతలను రూపొందించే ఉద్దేశంతో నిర్వహించిన ఇన్క్యుబేటర్ కార్యక్రమంలో 42 అంకురాలు పాల్గొనగా... 12 అంకురాలు గ్రాండ్ ఫినాలే వరకు చేరుకున్నాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన అంకురాలను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా సత్కరించారు. మొదటి స్థానంలో నిలిచిన అంకుర వ్యవస్థాపకులకు 5లక్షల రూపాయల నగదు బహుమానం అందించారు. ఈ మేరకు యువ వ్యాపారవేత్తలను ఉద్దేశించి కెటిఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎకోసిస్టమ్‌ను యువ వ్యాపారవేత్తలందరూ వినియోగించుకోవాలని కోరారు. దేశంలో ఇంకా ఎంతో మంది ప్రజలు హెల్త్‌కేర్ రంగంలో ఉన్న వసతులను అందుకోలేకపోతున్నారని అన్నారు. హెల్త్‌కేర్ రంగంలో రోజురోజుకు ఖర్చు పెరిగిపోతుందని... పేదలకు కూడా అందుబాటులోకి తీసుకుని వచ్చేలా హెల్త్‌కేర్ రంగంలో వసతులను తక్కువ ఖర్చు అయ్యేలా రూపొందించాలని కెటిఆర్ సూచించారు.కొత్త సాంకేతికత గురించి చెప్పినప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ మాకు ఎప్పుడూ ఒకటి గుర్తు చేసేవారని, సాంకేతికత సమాజంపై ఎంత ప్రభావం చూపిస్తుందని అడుగుతారని, సమాజంపై సానుకూల ప్రభావం చూపిస్తుందా? అని ప్రశ్నిస్తారు. కొత్త వ్యవస్థాపకులకు తాను రెండు విషయాలు చెబుతానని, ఒరిజనల్‌గా ఉండండి, కాపీ చేయొద్దు, అమెజాన్‌ను చూసి ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ వంటివి సృష్టించవచ్చు, ఇది చాలా సులభం, పాశ్చాత్య దేశాల్లో ఇప్పటికే సృష్టించినవి కావని తెలిపారు. ప్రపంచ స్థాయికి చేరేలా కొత్త ఆవిష్కరణలు చేయండి, ఇప్పటికిప్పుడే వ్యవస్థాపకులుగా మారకపోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం మూలధనం సమస్య కాదని, గతంలో మూలధనం సంపాదించాలంటే సవాల్‌గా ఉండేదన్నారు. డబ్బును సమకూర్చుకుని ఆ తర్వాత అలోచనను అమలు చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆలోచనే ముఖ్యమని,ఆ తర్వాతే మూలధనమని పేర్కొన్నారు. ఎంత తొందరగా మార్కెట్‌లోకి వస్తామనేదే ముఖ్యం, ఒరిజనల్‌గా ఉండండి, ఓటమి ఎదురైతే పండుగ చేసుకోండి' అని యువ వ్యాపారవేత్తలకు సూచించారు.



# యుపిలో నదిలో పడ్డ ట్రాక్టర్

## 20 మంది మృత్యువాత, మరో 20 మందికి గాయాలు

**లక్నో, ఏప్రిల్ 15:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. దాదాపు 40మందితో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ అదుపు తప్పి వంతెన మీది నుంచి గర్రా నదిలోకి పడిపోయింది. ఈ ఘటన తీహార్‌లోని బిర్సింగ్‌పూర్ గ్రామం వద్ద జరిగింది. ఈ ఘటనలో 20మంది చనిపోగా, మరో 20మంది గాయపడ్డారు.

మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. బాధితులంతా అజ్మత్‌పూర్ ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. గాయపడినవారిని సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.



లలితా జ్యుయెలరీలో

# బ్రహ్మాండమైన వజ్రాభరణాల ఎగ్జిబిషన్

## హైదరాబాద్, సోమాజిగూడలో తయారీ ధరకే

## క్యారెట్‌కు రూ.4వేలు తగ్గింపు

**విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** హైదరాబాద్ కనీవిని ఎరుగని స్థాయిలో అతిపెద్ద వజ్రాభరణాల ప్రదర్శన ఇది బ్రేస్‌లెట్ జుమ్కీలు, ఉంగరాలు, వివాహసెట్ నగలు కొలువు తీరాయి. కస్టమర్లు నాణ్యమైన వజ్రాభరణాలను తక్కువ ధరకు కొనుగోలు చేసేవిధంగా లలితా జ్యుయెలరీ ఈ వెసులుబాటును కల్పిస్తోంది. అరుదైన కలెక్షన్లు కలిగిన ఈ ఎగ్జిబిషన్ మిమ్మల్ని అమితంగా ఆకర్శిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్రదర్శన ప్రత్యేక ఏంటంటే వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ. 4వేల తక్కువ అంతేకాకుండా ఇప్పటికే ఉన్న అతి తక్కువ వీఏ ఛార్జీలను ఇంకా తగ్గించాం వీఏ రూ. 999 మాత్రమే చిన్న ఉంగరాలు నుంచి పెద్ద నెక్లస్ వరకు అలాగే చెవిపోగుల నుంచి బ్రేస్‌లెట్ గాజుల వరకు ప్రతి ఆభరణం ఎంతో ప్రత్యేకంగా తయారు చేసినవే హైదరాబాద్‌కే మణిమాణిక్యంగా నిలిచే ప్రదర్శన ఇది. అన్ని నగలు వీవీఎస్ 1 క్వాలిటీ, వీవీఎస్ క్వాలిటీతో ఉన్నవే ఈ-ఎఫ్ కలర్‌గ్రేడ్ కలిగినవి జి-హెచ్ వంటి తక్కువ గ్రేడ్ వజ్రాభరణాలను విక్రయించడం లేదు. లలితా జ్యుయెలరీ కస్టమర్ల కోసం స్నేహపూర వ్యకంగా బైబ్యాక్ పాలసీని అందిస్తోంది. వజ్రాభరణాలను 100 శాతం మార్చు కొవచ్చు. నగలుగా అయితే 90 శాతం నగదుగా 85 శాతం బైబ్యాగ్ వసతి కలదు.

# లక్నో సూపర్‌జెయింట్స్‌కు పంజాబ్ కింగ్స్ ఝలక్!

## రెండు వికెట్ల తేడాతో లక్నోజట్టు ఓటమి



**లక్నో, ఏప్రిల్ 15 :** ఐపిఎల్ కొత్తసీజన్‌లో 21వ మ్యాచ్‌గా జరిగిన లక్నో సూపర్‌జెయింట్స్, పంజాబ్‌కింగ్స్ జట్లమధ్య ఉత్కంఠభరిత పోరులో పంజాబ్‌కింగ్స్ రెండు వికెట్ల తేడాతో గెలిచింది. నిర్ణీత 20 ఓవర్లలో మరో మూడు బంతులు మిగిలి ఉండగానే లక్నో జట్టు విధించిన లక్ష్యం 159 పరుగులను ఛేదించింది. ఎనిమిది వికెట్ల నష్టానికి 161 పరుగులుచేసి విజేతగా నిలిచింది. టాస్ గెలిచిన పంజాబ్‌కింగ్స్ తాత్కాలిక కెప్టెన్ శామ్‌కరన్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో లక్నో ఇన్నింగ్స్‌ని స్టార్ట్‌చేసిన ఓపెనర్లు కైల్‌మేయర్స్ 29 పరుగులుచేసాడు. కెఎల్‌రాహుల్ తొలి వికెట్‌కి 7.4 ఓవర్లలో 53 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అయితే మేయర్స్‌ని హార్‌పపీత్ ఔట్‌చేయగా తర్వాత వచ్చిన దీపక్ హుడా రెండుపరుగులు, కృనాల్‌పాండ్య 18, మార్కస్ స్టొయినిస్ 15, ఆయుష్ బదోని ఐదు, ఇంపాక్ట్‌ప్లేయర్‌కృష్ణప్పగౌతమ్ ఒక్క పరుగుతోను, పూరన్ అయితే పరుగులే లేకుండా పెవిలియన్‌కు చేరారు. కెఎల్ రాహుల్ 19వ ఓవర్‌వరకూ క్రీజులో నిలిచినా లక్నోకి మెరుగైన స్కోరును అందించలేకపోయాడు. పిచ్ స్లోగా ఉండటంతో పరుగులుచేసేందుకు ఇబ్బందిపడ్డాడు. మొదట 100 స్ట్రైకరేట్‌తో ఆడిన ఆతడు చివరిలోస్ట్రైకరేట్‌ను 132 వరకూ పెంచుకు న్నాడు. ఈ క్రమంలోనే ఐపిఎల్‌లో నాలుగువేల పరుగుల రికార్డు పూర్తిచేసాడు. అయితే ఫినిషింగ్ మాత్రం చేయలేకపోయాడు. చివరిలో అర్ష్‌దీప్‌సింగ్; శామ్‌కరణ్‌లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేయడంతో లక్నో 159 స్కోరుకే పరిమితం అయింది. బ్యాటింగ్ చేపట్టిన పంజాబ్‌కింగ్స్‌లో సికిందర్‌రజా 57 పరుగులతో అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. షార్ట్ 34, బాటియా 22పరుగులుచేసారు. చివరిలో షారూక్‌ఖాన్ 19 మెరుపులు మెరిపించాడు. లక్నో బౌలర్లలో యుధ్‌వీర్, బిష్ణోయ్, మార్క్‌వుడ్ రెండు వికెట్లుతీస్తే గౌతమ్, కృణాల్ తలో వికెట్‌తీసారు.

# భక్తులకు మెరుగైన సేవల దిశగా కృషి

## టిటిడి బోర్డుఎక్స్‌అఫిషియోసభ్యుడు సత్యనారాయణ

**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు మరింత మెరుగైన సేవలందించే దిశగా కృషి చేస్తానని రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్, టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడు సత్యనారాయణ తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో బోర్డులో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా పనిచేసే భాగ్యం కలిగిందన్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సత్యనారాయణ కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోపలకు విచ్చేశారు. ఈయనకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు.

# ఢిల్లీకేపిటల్స్‌కు వరుసగా ఐదో ఓటమి




## 23పరుగుల తేడాతో ఆర్సీబీ గెలుపు

**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ వరుసగా ఐదో మ్యాచ్‌లోనూ పరాజయం చవిచూసింది బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలోశనివారం జరిగిన మ్యాచ్‌లో23 పరుగుల తేడాతో ఆర్సీబీ జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 174 పరుగులుచేయగా ఛేదనలో ఢిల్లీ కేపిటల్స్ 151/9కే పరిమితం అయింది. సీజన్‌లోబోణీ కొట్టని ఢిల్లీటీమ్ పాయింట్లపట్టికలో చివరకే పరిమితం అయింది. నాలుగోమ్యాచ్‌ఆడిన ఆర్సీబీ వరుసగా రెండు ఓటముల తర్వాత మళ్లీ గెలుపు దిశగా వచ్చింది.

ఢిల్లీ కేపిటల్స్‌కు మొదటినుంచి వరుస షాకులు వచ్చాయి. ఓపెనర్ పృథ్వీషా తర్వాత వచ్చిన మిచెల్‌మార్ష్ యశ్‌ధూల్; అభిషేక్‌పోరెల్‌లు పూర్తిగా నిరాశపరిచారు. కెప్టెన్ డేవిడ్ వార్నర్ 19 పరుగులుచేసాడు. మనీష్‌పాండే 50 పరుగులు చేసి మిడిల్ ఓవర్లలో నిలకడగా ఆడాడు. కానీ బంతులు, పరుగులమధ్య అంతరంపెరిగిపోవడంతో ఆతడు ఒత్తిడికి గురయి టీమ్‌స్కోరు 98 పరుగులవద్ద ఏడో వికెట్‌గా క్రీజును వీడాడు. అలాగే అక్షర్‌పటేల్ 21, లలిత్‌యాదవ్‌నాలుగు, అమాన్‌ఖాన్ 18కూడా ఒత్తిడిని అధిగమించలేకపోయారు. చివరిలో అన్రిచ్‌నోకియా 23 నాటౌట్‌గా 4 బౌండరీలు కొట్టి ఢిల్లీటీమ్ ఓటమి అంతరాన్ని తగ్గించాడు. ఆర్సీబీ బౌలర్లలో విజయ్‌కుమార్‌మూడు మహ్మద్‌సిరాజ్‌రెండు పార్నెల్ హాషరంగా హర్షల్‌పటేల్ ఒక్కోవికెట్‌తీసారు. తొలుతటాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన రాయల్‌ఛాలెంజర్స్‌జట్టు ఆరువికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ 50 పరుగులుచేసాడు. కెప్టెన్ డుప్లెసిస్ 22 పరుగులు చేసాడు. గ్లెన్ మాక్స్‌వెల్ 24 పరుగులుచేయగా మహిపాల్ లూమర్ 26పరుగులుచేసాడు.క్రీజులోఉన్నంతసేపు దూకుడుగా ఆడారు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ బౌలర్లలో కుల్దీప్ మార్ష్ రెండేసి వికెట్లు, అక్షర్ లలిత్‌యాదవ్‌చెరొక వికెట్‌తీసారు.



## డీకే.. కామెంట్రీ చెప్పుకోపో!

### డకౌట్‌పై దినేశ్ కార్తీక్ ఫ్యాన్స్ ఫైర్

**బెంగళూరు:** ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ గత ఏడాది ఐపిఎల్‌లో చెలరేగిపోయాడు. ఆర్సీబీని అనేకసార్లు విజయ తీరాలకు చేర్చిన క్రికెటర్‌గాను బెస్ట్ ఫినిషర్‌గాను పేరు తెచ్చుకున్నాడు. ఐపిఎల్ గతసీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 330 పరుగులుసాధించిన డీకే జాతీయ జట్టులోకి వచ్చాడు. ప్రపంచ కప్‌వంటి ఐసిసి టోర్నీల్లో ఆడే ఛాన్స్ రాబట్టాడు. ఇదేక్రమంలో ఐపిఎల్ 2023లో గత ఎడిషన్ మాదిరిగానే మెరుస్తాడని అందరూ ఊహించారు. అయితే అందుకు విరుద్ధంగా పూర్తిగా నిరాశపరిచాడు. దినేశ్‌కార్తీక్ ఇప్పటివరకూ ఈసీజన్‌లో ఆర్సీబీ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడిన డీకే మొత్తంచేసిన పరుగులు పదిమాత్రమే. ఢిల్లీకేపిటల్స్‌తో మ్యాచ్‌లో మరోసారి డకౌట్ అయ్యాడు. దీనితో ఫ్యాన్స్ డీకేపై ఫైర్ అయ్యారు. అంచనాలు అందుకోలేక పోతున్నావు.

ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఎక్కువ సార్లు డకౌట్ అయింది నువ్వే. వెళ్లి కామెంట్రీ చెప్పుకో పో అయినా చాలా మంది డీకేను ధోనీతో పోల్చారు కదా దయచేసి ఇప్పటికైనా అలాచేయడం మానేయండి లేదంటే అలాంటి వాళ్లను జైల్లో పడేయాలి. ధోనీ వరస్ట్ సిట్యుయేషన్‌కూడా డీకే బెస్ట్‌కంటే మెరుగ్గానే ఉంటుందని గుర్తుపెట్టుకోండి అని ఫ్యాన్స్‌ట్రోలింగ్ డీకేకు చికాకు పుట్టిస్తోంది.

ఈ డకౌట్‌తో డీకె చెత్తరికార్డు సాధించాడు. ఐపిఎల్‌లో 15సార్లు ఔట్‌అయిన బ్యాటర్‌గా మన్‌దీప్‌సింగ్‌తోకలిసి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 23 పరుగులతేడాతో గెలిచింది.

## అరంగేట్రంలోనే విజయ్‌కుమార్ అదుర్స్

**బెంగళూరు:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఆర్సీబీ రెండు వరుస విజయాల తర్వాత రెండో విజయం నమోదుచేసింది. శనివారం ఢిల్లీకేపిటల్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 23 పరుగుల తేడాతో విజయం అందుకున్నది. ఆర్సీబీ తరపున తొలి ఐపిఎల్ మ్యాచ్ ఆడిన బౌలర్ విజయకుమార్ వైశాక్ అందరినీ ఆకర్షించాడు. తొలిమ్యాచ్‌లోనే మూడు కీలక వికెట్లుతీసి ఢిల్లీపతనం శాసించాడు. ఫామ్‌లో ఉన్న డేవిడ్ వార్నర్ వికెట్‌ను తీసుకున్న విజయ్‌కుమార్ తొలి ఐపిఎల్ వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. తర్వాత ఆల్‌రౌండర్లు అక్షర్‌పటేల్, లలిత్‌యాదవ్‌ల వికెట్లుతీసి మొత్తం 4 ఓవర్లలో 20 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. ఆర్సీబీ తరపున డెబ్యూ ఐపిఎల్‌మ్యాచ్ ఆడుతూ బౌలింగ్‌లో బెస్ట్‌బౌలింగ్‌ఫిగర్స్ నమోదుచేసాడు. కర్ణాటకకు చెందిన విజయ్‌కుమార్‌క్ష 2020:21 సీజన్లఓ విజయహజారే ట్రోఫీలో కర్నాటక తరపున దేశవాళీ క్రికెట్‌లో అరంగేట్రంచేసి లిస్ట్‌ఎ మ్యాచ్ ఆడాడు. సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫీద్వారా టి20 క్రికెట్‌లోకి వచ్చాడు. కర్ణాటక తరపున రంజీట్రోఫీసీజన్‌బరిలోకి ప్రవేశించాడు. ఇప్పటివరకూ పది ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లో 38 వికెట్లు 14 టి20ల్లో 22 వికెట్లు, ఏడు లిస్ట్‌ఎ మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసాడు. యార్కర్లు,నకల్‌బాల్స్‌వేయడంలో విజయ్ స్పెషలిస్టు. ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌తో ఆడిన తొలిమ్యాచ్‌లోనే తన బౌలింగ్‌తో బ్యాటర్లను ముప్పుతిప్పలుపెట్టాడు. సిఎస్కే,ముంబయి ఇండియన్స్, ఎల్లెస్జీలకు నెట్‌బౌలర్‌గా వెళ్లాలనిచూసినా ఫ్రాంచైజీలు ఆసక్తిచూపలేదు. కెకెఆర్ నెట్‌బౌలర్‌గా ఛాన్స్‌వచ్చింది. ఇక ఆర్సీబీ ఆటగాడు రజత్‌పాటీదార్ గాయపడటంతోఆతనిస్థానంలో విజయ్‌కుమార్‌ను రీప్లేస్‌చేసుకుంది.





## వన్డే కప్‌కు బుమ్రా అయ్యర్ రెడీ!

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా మిడిలార్డర్ బ్యాటర్‌శ్రేయస్ అయ్యర్‌ల ఫిట్‌నెస్‌పై బిసిసిఐ కీలక అప్‌డేట్ ఇచ్చింది. బుమ్రాకు సర్జరీ విజయవంతం అయిందని తెలిపిన బిసిసిఐ ప్రస్తుతం ఈ స్పీడ్‌స్టర్ వెన్నునొప్పినుంచి పూర్తిగా కోలుకున్నట్లు తెలిపింది. ఇకశ్రేయస్ అయ్యర్‌కు వచ్చేవారం సర్జరీ జరగనుందని పేర్కొంది. వెన్నునొప్పితో బాధపడుతున్న అయ్యర్ రెండువారాలపాటు వైద్యులపర్యవేక్షణలోనే ఉంటాడని, తర్వాతనే ఎన్‌సిఎకు వస్తాడని బిసిసిఐ వెల్లడించింది. వెన్ను దిగువభాగంలో తీవ్ర నొప్పితో అల్లాడుతున్న జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్‌లో సర్జరీ జరిగింది. ఆతడు ఇపుడు పూర్తిగా కోలుకున్నాడు. స్పెషలిస్టులసూచనమేరకు ఈఫాస్ట్‌బౌలర్ ఆరువారాలపాటు రీహ్యాబిలిటేషన్ సెంటర్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో ఆతడు ఎన్‌సిలో శిక్షణకు వస్తున్నట్లు బిసిసిఐ తెలిపింది. అయ్యర్‌కూడా వచ్చే వారం సర్జరీకి వెళుతున్నాడని, సర్జరీ పూర్తి అయ్యాక ఎన్‌సిఎకు వస్తాడని బిసిసిఐ స్పష్టంచేసింది. కాగా బుమ్రా మాదిరిగానే అయ్యర్‌కూడా పూర్తిగా కోలుకుంటే టీమిండియా మరింత పటిష్టం అవుతుంది. వన్డే వరల్డ్‌కప్‌నాటికి బుమ్రా జట్టులోకి వస్తాడని తెలుస్తోంది. మరోవైపు అయ్యర్‌సైతం ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు దూరం అయినా ప్రపంచకప్ టోర్నీకి అందుబాటులోకి వచ్చే ఛాన్స ఉంది.

## తుస్సుమనిపించిన కొత్తపెళ్లికొడుకు మార్ష్



**బెంగళూరు:** పెళ్లిచేసుకున్న వెంటనే నాలుగురోజులకే జట్టులోకి వచ్చిన కొత్తపెళ్లికొడుకు మిచెల్‌మార్ష్ బెంగళూరుజట్టుతో జరిగిన మ్యాచ్‌లో తుస్సుమనిపించాడు. మరోసారి మ్యాచ్‌లో డకౌట్ అయి ఫ్యాన్స్‌కు తీరని నిరాశ మిగిల్చాడు.అసలు ఢిల్లీ కేపిటల్స్‌కు కాలం కలిసిరాలేదు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌ల్లోను ఓటమి చవిచూసింది. ఎంతో ఇరగదీసేస్తాడని అంచనాలువేసిన మిచెల్‌మార్ష్‌కూడా డకౌట్‌తో పూర్తిగా నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్‌గాపేరున్న మార్షల్ డకౌట్ కావడంతో ఆజట్టు స్థైర్యాన్ని దెబ్బతీసింది. నాలుగు బతులు ఆడిన మార్ష్ ఖాతా తెరవకుండానే పార్నెల్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీ క్యాచ్‌కు వెనుదిరిగాడు.ఐపిఎల్‌లో తొలిరెండుమ్యాచ్‌లు ఆడిన మిచెల్‌మార్ష్ వరుసగా నాలుగుపరుగులేచేసాడు. అనంతరం పెళ్లికోసం ఆసీస్‌కువెళ్లాడు.వారంరోజులు అక్కడే ఉన్నమార్ష్ తన ప్రేయసినే వివాహంచేసుకుని కొత్తపెళ్లికొడుకు ట్యాగ్‌తో ఇండియాకువచ్చాడు. లేడీలక్‌తో అయినా మార్ష్ ఐపిఎల్‌లో చెలరేగుతాడని అందరూ నమ్మితే బోల్తా కొట్టించాడు. కామెంటేటర్లుసైతం కొత్తపెళ్లికొడుకు రష్ అంటూ వ్యాఖ్యానించారు. బౌలింగ్‌లో రెండు వికెట్లతో మెరిసినా బ్యాటింగ్‌లోమాత్రం పూర్తిగా నిరాశపరిచాడు. ఐపిఎల్‌లో 32 మ్యాచ్‌లు ఆడిన మార్ష్ కేవలం 546 పరుగులుమాత్రమేచేసాడు. 27 వికెట్లుతీసాడు. మార్ష్‌ను ఢిల్లీకేపిటల్స్ 6.5 కోట్లకు సొంతంచేసుకుంది. ఐపిఎల్‌కుముందు భారత్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో మార్ష్ చెలరేగాడు. రెండు అర్ధసెంచరీలతో సిరీస్‌ను ఆస్ట్రేలియా గెలిచేందుకు ముఖ్య కారణం అయ్యాడు. అయితే ఐపిఎల్‌లో మాత్రం ఫామ్‌మెరుగుపరుచుకోలేకపోతున్నాడు.

## ఫ్రాంచైజీలు వెళ్లొచ్చు.. ఆటగాళ్లకు నో!

### సౌదీ లీగ్‌పై బిసిసిఐ కసరత్తులు

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్లు మరేదేశంలోనూ క్రికెట్ లీగ్‌ల్లో ఆడేదిలేదని ఇప్పటికే బిసిసిఐ స్పష్టంచేసినా ఐపిఎల్‌కు మించిన లీగ్‌ను రూపొందిస్తున్నసౌదీ అరేబియా ఫ్రాంచైజీ యజమానులకు సౌదీ కూడా భారీ ఆఫర్ ఇవ్వడంతో ఇపుడు వీరిపరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆ ఆఫర్‌పై బిసిసిఐ స్పందించినట్లు తెలుస్తోంది. తమ టాప్ ఆటగాళ్లు ఆడకపోయినా విదేశీలీగుల్లో భాగస్వామ్యం కాకుండా ఫ్రాంచైజీలను మాత్రం అడ్డుకోబోమని తెలిపింది. ప్రస్తుతం భారత క్రికెట్‌కు ఆడుతున్న టాప్ ప్లేయర్ అయినా సరే విదేశీ లీగుల్లో పాల్గొనేందుకు అనుమతించబోమని, ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అక్కడికి వెళితే ఆపలేమని అది వారి వ్యక్తిగత నిర్ణయం అని చెపుతోంది. ఇప్పటికే ఐపిఎల్‌ఫ్రాంచూఐజీలు దక్షిణాఫ్రికా,దుబాయ్ లీగ్‌ల్లో జట్లను సొంతంచేసుకున్నాయి. ప్రపంచంలో ఏ లీగులో అయినా తమ జట్టు ఉండాలనికోరుకోవడంలో ఆయా ఫ్రాంచేజీల తప్పులేదని బిసిసిఐ వర్గాలు తెలిపాయి. అయితే ఇపుడు సౌదీప్రారంభించే లీగ్‌లో అక్కడి దేశానికి విదేశీ ఆటగాళ్లు అంటే టీమిండియా ఆటగాళ్లు ఆడాలంటే ఇపుడు బిసిసిఐ అనుమతులు తప్పనిసరి అవుతున్నాయనే చెప్పాలి.

## చోక్సీకే కోర్టు తీర్పు అనుకూలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** రూ.13వేల కోట్ల మోసం కేసులో భారత్‌లో వాంటెడ్‌గా ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ న్యాయ పోరాటంలో విజేతగా నిలిచినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆంటిగ్వా, బార్బుడా హైకోర్టు చోక్సీకి న్యాయ పోరాటంలో విజేతగా నిలిచినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆంటిగ్వా, బార్బుడా హైకోర్టు చోక్సీకి అనుకూలంగా తీర్పునిచ్చింది. అతను అక్కడ ఉండడానికి అనుమతినిచ్చింది. అప్పీల్‌లతో సహా అందుబాటులో ఉన్న అన్ని చట్టపరమైన పరిష్కారాలను చోక్సీ పూర్తి చేయడానికి ఇది లోబడి ఉంటుందని కూడా పేర్కొంది. గత నెలలో, లియోన్-ప్రధాన కార్యాలయ ఏజెన్సీకి అతను చేసిన విజ్ఞప్తి ఆధారంగా రెడ్ నోటీసుల ఇంటర్‌పోల్ డేటాబేస్ నుంచి అతని పేరు తొలగించారు. భారత దేశంనుంచీ పారిపోయిన చోక్సీ ఆంటిగ్వా, బార్బుడాలో ఆశ్రయం పొందాడు. దాదాపు 10 నెలల తర్వాత 2018లో ఇంటర్‌పోల్ చోక్సీపై రెడ్ నోటీసు జారీచేసింది. తనపై రెడ్ నోటీసు జారీ చేయాలని కోరుతూ సిబిఐ దరఖాస్తును చోక్సీ సవాలు చేశారని, ఈ కేసు రాజకీయ కుట్ర ఫలితంగా జరిగిందని ఆరోపించారు. భారత దేశంలోని జైలు పరిస్థితులు, అతని వ్యక్తిగత భద్రత, ఆరోగ్యం వంటి అంశాలపై కూడా అతను ప్రశ్నలు లేవనెత్తాడు. 7,080.86 కోట్ల రూపాయలను చోక్సీ మోసగించాడని, దేశంలోని రూ.13వేల కోట్లకు పైగా బ్యాంకింగ్ స్కామ్‌లో ఇది ఒకటిగా నిలిచిందని సిబిఐ తన ఛార్జ్ షీట్లలో పేర్కొంది.



నీరవ్ మోడీ రూ.6వేల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. చోక్సీ కంపెనీలకు రూ.5వేల కోట్లకుపైగా రుణ ఎగవేతపై కూడా సిబిఐ విచారణ చేస్తోంది. 2021 మేలో ఆంటిగ్వా మరియు బార్బుడాలోని తన అభయారణ్యం నుంచి చోక్సీ అదృశ్య మయ్యాడు. పొరుగున ఉన్న డొమినికాలో కనిపించాడు. అక్కడ అతను అక్రమంగా ప్రవేశించడంతో నిర్బంధించారు. దీనిపై ఆయన కోర్టుకు వెళ్లడంతో ఉపశమనం లభించింది.

## విమానాల సంఖ్య కుదిస్తున్న ఎయిరిండియా!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** టాటాల కిందకు వచ్చిన తర్వాత ఎయిరిండియా ఫేట్ మారిపోయింది. ఈ క్రమంలో తాజాగా కంపెనీకి ఉన్న రద్దీ కారణంగా కొన్ని రూట్లలో విమానాల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించింది. సిబ్బంది, విమానాల కొరతతో ఎయిరిండియా తాత్కాలికంగా ఒమన్, దుబాయ్, అబుదాబి, ఖతార్‌లకు విమానాల ఫ్రీక్వెన్సీని తగ్గించాలని నిర్ణయించింది. ఏప్రిల్ చివరి వారం నుంచి మే చివరి వరకు ఢిల్లీ-మస్కట్, ఢిల్లీ-దుబాయ్, ఢిల్లీ-అబుదాబిల మధ్య ఎయిరిండియా రెండు వైపులా ఒక వారపు విమానాన్ని రద్దు చేసిందని తెలిసింది. నెట్‌వర్క్ అలైన్మెంట్ కారణంగా ఎయిరిండియా విమానాల రద్దు జరిగినట్లు ఒక అధికారి తెలిపారు. ఏప్రిల్ 29 నుంచి మే 27 వరకు శనివారాల్లో తన వారపు ఢిల్లీ-మస్కట్ విమానాలను, ఏప్రిల్ 30 నుంచి మే 28 వరకు ఆదివారం వరకు ఢిల్లీ-దోహా విమానాలను నిర్వహించదు. అలాగే ఢిల్లీ-దుబాయ్ విమానాలను మే 2 నుంచి మే 30 వరకు మంగళవారం, మే 3 నుంచి మే 31 వరకు ఢిల్లీ-అబుదాబి విమానాలను బుధవారాల్లో నడపదు. ఎయిరిండియా ఈద్-ఉల్-ఫితర్ తర్వాత మధ్యప్రాచ్యానికి విమానాలను తగ్గిస్తుంది.



ఎందుకంటే ఆ దేశాల్లో ఈదా సెలవుల తర్వాత ట్రాఫిక్ బాగా పడిపోతుంది. ఇదేసమయంలోఇండియాలో స్కూళ్లకు వేసవి సెలవులు ఉంటున్నందున దేశీయ ట్రాఫిక్ పెరుగుతుందని ఎయిరిండియా అధికారి వెల్లడించారు. అంతర్జాతీయ కార్యకలాపాలను వేగంగా విస్తరించాలని చూస్తున్న ఎయిరిండియా టాటా గత ఆరు నెలలుగా సిబ్బందితో పాటు విమానాల కొరతతో పోరాడుతోంది. ఎయిరిండియా బోయింగ్777 విమానాలకు పైలట్‌ల కొరత కూడా ఉన్నందున డిమాండ్‌ను తీర్చడానికి తాత్కాలిక ప్రాతిపదికన విదేశీపైలట్‌లను నియమించుకోవాలని కంపెనీ చూస్తోంది.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఏప్రిల్ 15:** బులియన్ మార్కెట్లో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ తరుణంలో శనివారం దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.550, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.600 మేర పెరిగింది. కాగా కిలో వెండి ధర రూ.1600 మేర పెరిగింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.61,950గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,650, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,800 లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.57,300, 24 క్యారెట్లు రూ.62,500, కోల్‌కతాలో 22 క్యారెట్లు 56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,700లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,800లుగా ఉంది. విశాఖపట్నంలో 22క్యారెట్లు రూ.56,650, 24 క్యారెట్లు రూ.61,800లుగా నమోదైంది. ఇక వెండి విషయానికి వస్తే ఢిల్లీలో కిలో వెండి ధర రూ.79,600లు, ముంబైలో కిలో వెండి రూ.79,600, చెన్నైలో కిలో వెండి ధర రూ.83 వేలు, బెంగళూరులో కిలో వెండి ధర రూ.79,600, కేరళలో కిలో వెండి రూ.83వేలు, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ.79,600లుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.83 వేలు, విజయవాడలో కిలో వెండి ధర 83వేల రూపాయలుగా, విశాఖపట్నంలో కిలో వెండి ధర 83వేల రూపాయలుగా నమోదయ్యాయి.



## వాణిజ్యం

**ముంబై, ఏప్రిల్ 15:** ప్రస్తుతం దేశీయ మార్కెట్లో పెట్రోల్, డీజిల్ కార్లకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ అండ్ సిఎన్‌జికార్లు విడుదలవుతున్నాయి. భారతీయ విఫణిలో సిఎన్‌జి కార్లకు డిమాండ్ భారీగానే ఉంది. ఈ తరుణంలో తక్కువ ధరలో

## టాప్ 5 సిఎన్‌జి కార్లు ఇవే..

సిఎన్‌జి కొనాలనుకునే వారు ఈ బెస్ట్ కార్లను ఎంపిక చేసుకోవచ్చు. మారుతిసుజుకి కంపెనీకి చెందిన ఆల్టో800 మన జాబితాలో చెప్పుకోదగ్గ బెస్ట్ సిఎన్‌జి కారు. మార్కెట్లో తక్కువ ధర వద్ద లభించే వాహనాల్లో మారుతీ సుజుకి 800 సిఎన్‌జి ఉత్తమ మైలేజ్ అందిస్తుందని రుజువైంది. ఎస్-ప్రెస్సో సిఎన్‌జి కూడా మారుతి సుజుకి కంపెనీకి చెందిన బెస్ట్ సిఎన్‌జి కారు. ఇది కేజీకి 32 కిలోమీటర్ల మైలేజ్ అందిస్తుంది. ఎల్‌ఎక్స్‌ఐ వేరియంట్‌లో మాత్రమే సిఎన్‌జి ఆప్షన్‌లభిస్తుంది.ఇందులో ఒకలీటరు పెట్రోల్‌ఇంజిన్ 56బిహెచ్‌పి పవర్ 82 ఎన్‌ఎమ్ టార్క్ అందిస్తుంది. మారుతి సుజుకి ఆల్టో కే10 కేజీకి 34 కిలోమీటర్ల మైలేజీ అందిస్తూ ఉత్తమ సిఎన్‌జి కారుగా నిలిచింది. ఇందులోని 1.0 లీటర్ కే10 సిరీస్ ఇంజిన్ 56 బిహెచ్‌పి పవర్ 82ఎన్‌ఎమ్ టార్క్ అందిస్తుంది. వ్యాగన్ ఆర్ సిఎన్‌జి ఉత్తమ మైలేజ్ అందించే మారుతి సుజుకి బ్రాండ్. ఒకకేజీ సిఎన్‌జితో 34.05 కిలో మీటర్ల మైలేజ్ అందిస్తుంది.

## జియో సినిమాకు ఇక డబ్బులు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** జియో సినిమా ఒటిటి ప్లాట్‌ఫారమ్ వినియోగదారులకు షాక్ ఇవ్వనుంది. ప్రస్తుతం ఫ్రీగా సర్వీస్ అందిస్తున్న జియో సినిమా త్వరలో ఛార్జీలు వసూలు చేయనుంది. ఇండియన్‌ప్రీమియర్ లీగ్‌ను జియో సినిమా కోట్లు పెట్టి దక్కించుకుంది. ప్రస్తుతం జియో సినిమాలో ఐపిఎల్ మ్యాచ్‌లో ఫ్రీగా అందిస్తోంది. దీంతో జియో సినిమా ఒటిటి సబ్‌స్క్రిప్షన్ భారీగా పెరిగిపోయింది. వ్యూస్ కూడా భారీగా వస్తున్నాయి. అయితే ఐపిఎల్ ముగిసే నాటికి జియో సినిమా ఒటిటికి డబ్బులు వసూల్ చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా జియో సినిమా ప్లాట్‌ఫారమ్‌లో 100 కంటే ఎక్కువ సినిమాలు, టివి సీరియల్‌లను జోడించాలని కూడా ప్లాన్ చేస్తున్నారు. తద్వారా వాల్ట్ డిస్నీ, నెట్ ఫ్లిక్స్ వంటి దిగ్గజాలకు పోటీ ఇవ్వాలని జియో ప్లాన్ చేస్తోంది. “రిలయన్స్ మీడియా, కంటెంట్ బిజినెస్ ప్రెసిడెంట్ జ్యోతి దేశ్‌పాండే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విస్తరణ తర్వాత జియో ఛార్జింగ్ ప్రారంభిస్తుందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. ధరకు సంబంధించి ఇంకా వ్యూహం ఖరారు కానప్పటికీ, త్వరలోనే ఖరారు కానుంది. వచ్చే నెలలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ముగిసేలోపు కొత్త టైటిల్స్ ప్రవేశపెడతామని, అప్పటి వరకు వీక్షకులు మ్యాచ్‌లను ఉచితంగా వీక్షించవచ్చని” చెప్పారు. ఐపిఎల్ తర్వాత జియో సినిమాలో సబ్‌స్క్రిప్షన్ చార్జీని ప్రవేశపెట్టవచ్చు. అటువంటి పరిస్థితిలో, మీరు సినిమా లేదా టివి సీరియల్ చూడడానికి రుసుము చెల్లించవలసి ఉంటుంది. ఎంత రుసుము వసూలు చేస్తారనేది జియో సినిమా త్వరలో తెలియచేస్తోంది. ముఖేష్ అంబానీ గ్లోబల్ మీడియా, ఆన్‌లైన్ స్ట్రీమింగ్ దిగ్గజంగా మారడానికి ఈ వేదికను సిద్ధం చేస్తున్నారు.

## చాట్‌జిపిటికి పోటీగా కృత్రిమ మేధ : ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** కనీసం ఆరు నెలల పాటు కృత్రిమ మేధ (ఏఐ) వ్యవస్థలను నిలిపివేయాలని పిలుపునిస్తూ బహిరంగ లేఖపై సంతకం చేసిన టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ ఇప్పుడు సొంతంగా కొత్త కృత్రిమ మేధస్సు సంస్థను ఏర్పాటు చేయనున్నారు.



మస్క్ తన ఏఐ సంస్థను ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారని కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ అనే కొత్త కృత్రిమ మేధస్సు కంపెనీని స్థాపించనున్నారని తెలిపాయి. నెవాడాలో కేంద్రంగా పనిచేయనున్న ఈ కొత్త కంపెనీలో మస్క్ ఏకైక డైరెక్టర్ ఉన్నారు. ఆయన కుటుంబ కార్యాలయాల డైరెక్టర్ జారెడ్ బిర్చాల్‌ను కార్యదర్శిగా పేర్కొంటూ రిజిస్టర్ అయింది. కాగా కృత్రిమ మేధస్సు అభివృద్ధి గురించి గతంలో ఆందోళన వ్యక్తం చేసిన మస్క్ తన కొత్త ప్రాజెక్టుకు నాయకత్వం వహించడానికి శాస్త్రవేత్త ఇగోర్ బాబూస్కిన్‌తో సహా ఇద్దరు మాజీ పరిశోధకులను నియమించినట్లు తెలిసింది. ప్రస్తుతానికి ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ గురించి పూర్తి వివరాలు రహస్యంగా ఉంచినప్పటికీ మస్క్ సత్యాన్ని అన్వేషించే ఏఐ మోడళ్లను రూపొందించడంపై దృష్టిసారించారని తెలుస్తోంది. ప్రముఖ ఏఐ లాంగ్వేజ్ మోడల్ చాట్‌జిపిటికి పోటీగా దీటైన ఏఐ వ్యవస్థను అభివృద్ధి చేయాలని చూస్తున్నట్లు సమాచారం. మస్క్ గతంలో చాట్‌జిపిటిని విమర్శించారు. దీన్ని రాజకీయ పక్షపాతం కోసం, కొందరు వ్యక్తుల నియంత్రణ కోసం అభివృద్ధి చేశారని ఆరోపించారు. అణుబాంబుల కంటే ఏఐ ఎక్కువ ప్రమాదకరం అని, దీనిబదులు అణ్వాయుధాలను తయారీకి అనుమతించడం ఉత్తమం అని వాదించాడు.

## ఐసిఐసిఐ వడ్డీరేట్లు పెంపు

**ముంబై, ఏప్రిల్ 15:** ఐసిఐసిఐ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లు పెంచింది. రూ.2కోట్ల నుంచి రూ.5కోట్ల మధ్య ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. 7 రోజుల నుంచి 10సంవత్సరాల వరకు మెచూరిటీ ఉన్న డిపాజిట్లపై 4.75శాతం నుంచి 6.75శాతంమధ్య వడ్డీరేట్లు పొందవచ్చు. ఐసిఐసిఐ బ్యాంకు ఇప్పుడు ఒక సంవత్సరం నుంచి 15 నెలల కాలవ్యవధితో డిపాజిట్లపై గరిష్టంగా 7.25శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 7 రోజుల నుంచి 29 రోజులలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.75 శాతం వడ్డీరేటును ఇస్తుంది. 30 రోజుల నుంచి 45 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై ఐసిఐసిఐబ్యాంకు 5.50శాతం వడ్డీరేటును అందచేస్తోంది. ఐసిఐసిఐ బ్యాంకు ప్రకారం 46 రోజుల నుంచి 60 రోజుల వరకు డిపాజిట్‌అవధి 5.75శాతం చొప్పున వడ్డీని పొందనున్నాయి. అయితే 61 రోజుల నుంచి 90 రోజులలో ఒకదానికి 6శాతం చొప్పున వడ్డీ లభించనుంది. 91 నుంచి 184 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లు ఇప్పుడు 6.50శాతం వడ్డీని పొందుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.